
Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 115 Issue No : 115 | ఆదివారం Sunday | మార్చి 8, 2026 8 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఇరాన్‌లో 4.1 తీవ్రతో భూకంపం

ఇరాన్ : ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌కు పశ్చిమాన శనివారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 4.1 తీవ్రత నమోదైంది. బందర్ అబ్బాస్‌కు 74 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ నెల 3న కూడా గెరాష్ నగర సమీపంలో రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రతతో భూకంపం సంభవించిన తెలిసిందే. మరోవైపు ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా మిస్సైళ్లతో విరుచుకుపడుతున్నాయి.

## ఓ కళామాతల్లి నీకెంత కష్టం మొచ్చెనే..!

- సంగీతం పేరుతో సంచులు నింపుకుంటున్నా...
- సందు గొందుల్లో చెండాలపు పనులు చేస్తున్నా...
- శృతి లయ లంటే సంతలో సరుకులయ్యే...
- గానానికి మానం తీస్తున్నా..
- ఓ మహానటి ఏమిటే వీరి మహానటన..
- పేరులో ఉన్న ప్రసన్నం ఆచరణ,పాటలో లేక పోయే...
- హైదరాబాద్ గణేష్ కాంప్లెక్స్ తో మొదలు పెట్టి...
- బెజవాడ గాంధీనగర్ చేరి...
- ఎందరి జీవితాలనో ఎండమావులు చేసి..చేస్తూ..
- పైసా కోసం పచ్చని జీవితాల్లో చిచ్చు పెట్టి...
- పాటల పేరుతో బ్రతుకుతూ..
- ఆ పాటనే అవమానించేలా చేస్తూ...
- హే ప్రభు నీకు అంతా జయమే అంటూ...
- అందరి జాతకాలు చెబుతూ తమ జాతకం ఏమిటో తెలియక...
- అందరికి ఉక్కు మహిళాగా చెలామణీ అవుతూ...
- తనకి రాని,తనకు చేతగాని తాళం పల్లవిని తుక్కు తుక్కు చేస్తుంటే ...
- చచ్చి పోదా ఈ సంగీత ప్రపంచం...
- పాటమ్మా... పాటమ్మా... ఏమిటే పోయే కాలం...
- ఏమిటా పాట...ఎక్కడా పాట...ఎందుకీ తంటా...





(రామమోహన్ రెడ్డి)

"నీలిమేఘాలలో గాలి కెరటాలలో నీవు పాడే పాట వినిపించునేవేళా ఏ పూర్వపుణ్యమో నీ పొందుగా మారీ ఏ పూర్వపుణ్యమో నీ పొందుగా మారీ అపురూపమై నిలిచే నా అంతరంగానా నీలిమేఘాలలో గాలి కెరటాలలో నీవు పాడే పాట వినిపించునేవేళా నీ చెలిమిలోనున్న నెత్తావి మాధురులు నీ చెలిమిలోనున్న నెత్తావి మాధురులు నా హృదయ భారమునే మరపింప చేయు అందుకోజాలనీ ఆనందమే నీవు అందుకోజాలనీ ఆనందమే నీవు ఎందుకో చేరువై దూరమౌతావు నీలిమేఘాలలో గాలి కెరటాలలో నీవు పాడే పాట వినిపించునేవేళా నీలిమేఘాలలో"

అని ఓ కవి ఎంత చక్కగా సంగీతం గురించి వివరిస్తే ఆ కావ్యాన్ని ఇంకొక మహనీయుడు ఎంతో హాయిగా అలపిస్తే అంత అందమైన అర్థం పరమార్థన్ని ఇచ్చేలా స్వర కల్పన చేశారు సంగీత దర్శకులు.అంతటి మాధుర్యం ఉన్న సంగీతం నేడు స్వరాలు రాని తెలియని వారు అరుపదులు దాటినా కూడా అణువంత ఆలోచన కూడా లేకుండా పాటను పాడి అవమానిస్తుంటే ఆ పాట పాడిన వారు పై లోకం లో కూడా లేకుండా పారిపోయే పరిస్థితి దాపురించిందని చెప్పాల్సి వస్తోంది.

2 లో

## సామాన్యుడిపై 'బండ' బాదుడు

**పెరిగిన గృహ సిలిండర్ ధరలు..**



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :

గ్యాస్ వినియోగదారులకు షాక్ ఇస్తూ చమురు సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి.ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పెంచిన ధరలు శనివారం, మార్చి 7వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశాయి.ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఉద్రిక్తతలు, తద్వారా ఉత్పన్నమైన అంతర్జాతీయ మార్కెట్ అనిశ్చితి, ఇంధన సరఫరా గొలుసులో మార్పులు వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలుస్తోంది. కాగా సుమారు ఏడాది కాలంగా స్థిరంగా ఉన్న ధరలు ఒక్కసారిగా పెరగడం గృహిణులతో పాటు చిన్న తరహా వ్యాపారులపై అదనపు భారాన్ని మోపనుంది.

- మిగతా 2లో..

## అవకాశాల గనిగా భారత్

- త్వరలోనే రివర్స్ మైగ్రేషన్
- డేంజర్ బెల్స్‌ను ఊహించే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ
- ప్రతిష్టాత్మక రైసినా డైలాగ్ 2026 సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- తొలిసారి రైసినా డైలాగ్ సదస్సుకు ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించిన నిర్వాహకులు



2 లో

ఢిల్లీ: అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీ, టెలి కమ్యూనికేషన్స్ లాంటి సంస్కరణల్ని మొదటగా అందిపు చ్చుకోవటం వల్లే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని సీఎం వివరించారు. ఢిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ-అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైసినా డైలాగ్ సదస్సులో సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు అనే అంశంపై చంద్రబాబు మాట్లాడారు.

సహకార సమాఖ్య దేశంగా కేంద్రంతో, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని సీఎం వివరించారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందేనని .. డిప్లొమసి, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో వారికి మంచి పేరు ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో సిలికాన్ వ్యాలీ లాంటి చోటుకు భారత్ నుంచి మేధో వలస జరిగిందని, త్వరలో రివర్స్ మైగ్రేషన్ మొదలవుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. నైపుణ్యం, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని తెలిపారు.

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

### మంత్రి నారా లోకేశ్

- ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు.

- మిగతా 2లో..

## తెలంగాణ గడ్డపై హింసకు తావు లేదు

» సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ : తెలంగాణ గడ్డపై హింసకు తావులేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొత్తం 130 మంది మావోయిస్టులు సిఎం సమక్షంలో ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి విదితమే. ఈ సందర్భంగా శనివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ మీడియాతో మాట్లాడుతూ ....

- మిగతా 2లో..





## దుబాయ్‌లో చవకగా బంగారం..

- దుబాయ్‌లో ఔన్సు బంగారంపై 30 డాలర్ల తగ్గింపు
- యుద్ధం కారణంగా నిలిచిపోతున్న విమాన సర్వీసులు
- భారీగా పెరిగిన రవాణా మరియు బీమా ఖర్చులు
- భారత్‌లో సరిపడా నిల్వలు ఉన్నాయని నిపుణుల వెల్లడి

- మిగతా 2లో..



దుబాయ్ : సాధారణంగా పండుగలు లేదా ప్రత్యేక సందర్భాల్లో ఎలక్ట్రానిక్స్, వస్త్రాలపై ఆఫర్లు ఉండటం సహజం. కానీ, ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ యుద్ధ వాతావరణం కారణంగా దుబాయ్‌లో బంగారంపై అనూహ్యమైన డిస్కౌంట్లు లభిస్తున్నాయి.

## తిరుమల లడ్డూపై పదేపదే అవాస్తవాలు

- చంద్రబాబు కుట్ర రాజకీయాలు
- జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే విమర్శలు
- వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారని చంద్రబాబు పదేపదే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, కెమికల్ కలిపారని దుష్ప్రచారం చేశారు.

# ఓ కళామాతల్లి నీకెంత కష్ట మొచ్చెనే...!

సంగీతం అంటే శబ్దాన్ని కాలంతో మేళవించి, వినసొంపుగా, లయబద్ధంగా మార్చి భావోద్వేగాలను పలికించే ఒక అద్భుతమైన కళారూపం.

ఇది శృతి, రాగం, తాళం, మరియు సాహిత్యంతో కూడిన మానవ సృజనాత్మకత. గ్రీకు భాషలోని 'మౌసికే' నుండి ఉద్భవించిన ఈ పదం, ఆత్మానందాన్ని, మానసిక ప్రశాంతతను అందించే అత్యున్నత ప్రక్రియ.సంగీతం ప్రకృతిలో ఒక భాగం. భారతీయ సంప్రదాయంలో దీనిని "ఓంకారం" (నాదబ్రహ్మ) నుండి పుట్టినట్లుగా భావిస్తారు.కానీ నేడు ఆ సంగీతాన్ని సందు గొందుల్లో సంచి నింపు కోవడానికి సన్నాసి పనులు కూడా చేయడానికి వెనుకాడని వారు వెర్రి కూతలు కూసిన చందాన కూస్తుంటే కలామా తల్లి కృంగిపోతుందేమో అన్న ధర్మ సందేహం కలుగుతోంది

సంగీతమంటే శబ్దాన్ని కాలంతో మేళవించి వినసొంపుగా మార్చే విలక్షణమైన ప్రక్రియ. సంగీతం విశ్వమంతా వ్యాపించి ఉంది. ప్రకృతిలో సంగీతం మిళితమై జీవన గమనంలో భాగమై పోయింది. ఇదొక సుప్రసిద్ధమైన చతుష్షష్టి కళలలో ఒకటి. వాయిద్యాలు మోగిస్తూ పాటలు పాడుతున్న భారతీయ మహిళలు

సంగీతం ప్రాథమిక లక్షణాలు శృతి, రాగం, తాళం, పల్లవి మొదలైన శబ్ద లక్షణాలు. మ్యూజిక్ అనే పదం గ్రీకు భాష నుండి వచ్చింది. సంగీతం నిర్వచనం, లక్షణాలు, ప్రాముఖ్యత మొదలైనవి ఆ దేశ సంస్కృతి, సాంఘిక నిర్మాణాన్ని బట్టి మారుతుంది. శాస్త్రీయ సంగీతం ఒక నిర్దిష్టమైన సాహిత్యపరంగా రచించబడిన రాగాలకు నిబద్ధితమై ఉంటుంది. ఈ రాగాలు అనంతమైనవి. కొన్నింటిని పాడేవారిని బట్టి మారతాయి. సంగీతం సాహిత్యంతో మేళవించి నాట్యం , నాటకం , లలిత కళలు, సినిమా మొదలైన దృశ్య కావ్యాలుగా మలచబడ్డాయి. ఇంతటి ప్రాశస్త్యం ఉన్నా సంగీత స్వరాలు రాగం,తాళం,పల్లవి ,శృతి లయ ల అర్థాలు కూడా తెలియని వారు నిస్సిగ్గుగా నిండు సభలో పాడుతుంటే ఆ పాటకు ఓ నకిలీ డాక్టరేట్ పొందిన వెకిలి వ్యాఖ్యాత చిడతలు వాయిస్తుంటే పుండు పుట్టిన వాడు పరవశించి పోతుంటే హే ప్రభు ఏమైనది ఈ పాడు లోకానికని పాటల ప్రేమికులు ఫక్కున నవ్వలేక ముక్కున వేలేసుకుంటున్నారు.

పాట పాడటం అంటే పర్సులు నింపుకున్నంత సులువని భావించి సమాజం ఏమనుకున్నా పర్వాలేదని తమ సునకానందం కోసం పాట్లు పడుతుంటే కలామతల్లి కంట రక్త కన్నీరు కారుతోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అలనాటి మహనటీనే మించిన నటన చేస్తూ ఎందరి జీవితాలలో నిప్పులు పోసి తన నేర చరిత్ర ను దాచి ఉక్కుమహిళ బిరుదును స్వయప్రకటితం చేసుకుని ఈ సమ సమాజ ఉద్ధరనకు పాటుపడుతున్నట్లు పాటల ప్రపంచాన్ని చెండాలం చేస్తుంటే సిగ్గులేని ఛాలెంజ్ సింగర్,ఆకారపుష్టి అధికార నైవేస్టీ లాగా మేడిపండు జీవితం గడిపే గొప్ప గొప్ప వారు అక్కడ చేరి అనేక మంది జీవితాలతో ఆటలాడుతూ ఆనంద పడుతున్న ఈ పగటి వేష గాళ్లను చూస్తుంటే ఆ ప్రపంచం ఎంత ప్రమాదంలో ఉందో ఇట్లే అర్ధమవుతుంది.

వీరు పాడుతున్న చూసి నీలి మేఘాలు కూడా ఎర్రటి రక్తపు మేఘాలు మారిపోయి ఎక్కడ రక్తాన్ని చిందిస్తాయో అన్న భయం కలుగుతుంది. ఇలాటి దౌర్భాగ్యపు రోజుల నుండి కలామ తల్లికి ఎప్పుడు మోక్షం లభిస్తుందో మరి వేచి చూడక తప్పదు.

## సంపాదకీయం

### మహిళలకు వందనాలు !



భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్దరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# అవకాశాల గనిగా భారత్

ప్రపంచ వ్యాప్తంగా 60 శాతం మేర జీసీసీలు భారత్ కు వచ్చాయన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోందని తెలిపారు. భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ను భారత్ ఎగుమతి చేస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**అప్పుడు కుటుంబ నియంత్రణ-ఇప్పుడు జనాభా నిర్వహణ**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోందని.. ఆ ప్రమాదాన్ని గుర్తించి ముందుగానే జాగ్రత్త పడుతున్నామని సీఎం వివరించారు. భారత్ లోని దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న 1.5 ఫెర్టిలిటీ రేటును 2.1 గా తీసుకెళ్లేందుకు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చామని సీఎం తెలియచేశారు. ప్రజాప్రతినిధిగా 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేసి ఇప్పుడు పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి చర్చిస్తున్నామని తెలిపారు. ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం, నెల వారీగా రూ. వెయ్యి అందించాలని నిర్ణయించామని చెప్పారు. చైల్డ్ కేర్ లీవ్‌లాంటి ప్రోత్సాహకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించే సామర్థ్యం భారత్ కు మాత్రమే ఉందని అన్నారు. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న తరుణంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ అత్యంత కీలకమని సీఎం స్పష్టం చేశారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఇప్పుడు జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గతంలో ఉన్న పెద్ద కుటుంబాలు దేశానికి పెద్ద ఆస్తి అని.. ప్రస్తుతం అవి మైక్రో ఫ్యామిలీలు గా మారాయన్నారు.

ఈ విషయంలో ప్రజల దృష్టి కోణం మార్చాలన్న ప్రయత్నంలో ఉన్నామని ముఖ్యమంత్రి వివరించారు.

**అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్**

విభిన్నంగా ఆలోచన చేసే వారి కోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నామని.. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీలను కూడా నిర్మిస్తున్నామని అన్నారు. సమీప భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో పెనుమార్పులు రానున్నాయని.. గతంలో ఊహగానే ఉన్న డ్రోన్ అంబులెన్సులు కూడా రియాలిటీలోకి వచ్చేశాయన్నారు. ఏఐ డేటా సెంటర్లతో ఏపీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్

గా ఏపీ తయారవుతుందని అన్నారు. మెరుగైన సదుపాయాలతో వ్యాపార అనుకూల ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దామని.. పెట్టుబడులతో వస్తే జాప్యం లేకుండా అనుమతులు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ సహా 110 దేశాల నుంచి 2700 మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, నిపుణులు, వ్యూహకర్తలు హాజరయ్యారు. 2016 నుంచి జరుగుతున్న ప్రతిష్ఠాత్మక రైసినా డైలాగ్ సదస్సుకు తొలిసారిగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి నిర్వాహకులు ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఈ రైసినా డైలాగ్ కు హాజరై తన అభిప్రాయాలను వివరించారు.

### జగన్ మద్య నిషేధం హామీ వెనుక
# కథ వేరే ఉంది

ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు.మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండిపోతారా? అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

# తిరుమల లడ్డూపై పదేపదే అవాస్తవాలు



వైఎస్సార్సీపీని రాజకీయంగా దెబ్బతీయాలని చంద్రబాబు ఎ÷-లాన్. వైఎస్సార్‌సీపీ హయాంలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను తీసుకొచ్చాం. మార్కెట్లో ఫిబ్రవరి 24న కేజీ హెరిటేజ్ నెయ్యి రూ.541 ఉంది. అదే రోజు మార్కెట్‌లో ఇందాపూర్ నెయ్యి రూ.578గా ఉంది. కేజీ అమూల్ నెయ్యిని రూ.525కే ఇస్తున్నారు' అని సజ్జల తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు. వారి తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో కూటమి నేతలు లేనిపోనివన్నీ మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కూటమి నేతలు భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కులాల ప్రస్తావన తీసుకురాకూడదు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కూటమిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాజకీయాల్లో ఉన్నారు.. ప్రజలకు మంచి చేయండి.. అని అన్నారు.

### దుబాయ్‌లో చవకగా బంగారం..
# ముఖ్య కారణం ఇదే!



ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల కారణంగా రవాణా వ్యవస్థ స్తంభించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర 5,147 డాలర్ల వద్ద ఉండగా, దుబాయ్‌లో మాత్రం దీనికంటే దాదాపు 30 డాలర్లు (సుమారు రూ.2,700కు పైగా) తక్కువకే విక్రయిస్తున్నారు. ప్రధానంగా బులియన్ వ్యాపారులు, సంస్థలకు ఈ తగ్గింపు వర్తిస్తోంది.

**రాయితీ వెనుక ఉన్న అసలు కారణాలు**

ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో విమాన సర్వీసులు అరకొరగా నడుస్తున్నాయి. సాధారణంగా ప్రయాణికుల విమానాల్లోని కార్గో విభాగంలో బంగారాన్ని సురక్షితంగా తరలిస్తుంటారు. అయితే, యుద్ధం కారణంగా యూఏఈ గగనతలం మీదుగా వెళ్లే విమానాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. సౌదీ అరేబియా, ఒమన్ మార్గాల ద్వారా వెళ్లాల్సి వస్తున్నా, వ్యాపారులు ఆ మార్గాలపై ఆసక్తి చూపడం లేదు. మరోవైపు, సరుకు రవాణాలో అనిశ్చితి నెలకొనడం, డెలివరీ ఖర్చులు మరియు బీమా ప్రీమియంలు విపరీతంగా పెరిగిపోవడంతో కొనుగోలుదారులు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో స్టాక్ తమ వద్దే ఉండిపోతే నష్టాలు వస్తాయన్న భయంతో, దుబాయ్ వ్యాపారులు అంతర్జాతీయ రేటు కంటే తక్కువకే బంగారాన్ని వదిలించుకోవడానికి మొగ్గుచూపుతున్నారు. శుక్రవారం నాటికి కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలు దుబాయ్‌లోనే ఉండిపోయినట్లు సమాచారం.

**భారత్‌పై ప్రభావం అంతంతమాత్రమే**

దుబాయ్ నుంచి వచ్చే డెలివరీలు ఆలస్యం కావడం వల్ల భారత్‌కు స్వల్పకాలికంగా బంగారం సరఫరా తగ్గవచ్చు. అయితే, దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం పసిడికి గిరాకీ పెద్దగా లేకపోవడం, జనవరి నెలలోనే భారీగా బంగారం దిగుమతి జరగడం వల్ల మన దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయి. కాబట్టి ఆర్డర్లు పెట్టిన వ్యాపారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. భారత్‌లోని అతిపెద్ద రిఫైనరీ అయిన ఎంఎంటీసీ-పాంప్ కు పశ్చిమాసియా గనుల నుంచి 10 శాతం బంగారం దిగుమతి అవుతుంది. అయితే, యుద్ధం మొదలైన తర్వాత ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకునేందుకు రవాణా ఖర్చులు 60-70 శాతం వరకు పెరిగినట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచానికి మేలిమి బంగారం ఎగుమతి కేంద్రంగా ఉన్న యూఏఈ, ప్రస్తుత క్షిపణి దాడుల భయంతో గగనతల ఆంక్షలు ఎదుర్కొంటోంది. దీనివల్ల స్విట్జర్లాండ్, యూకే వంటి దేశాలకు వెళ్లే సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది.

# తెలంగాణ గడ్డపై హింసకు తావు లేదు

హింసాత్మక చర్యల ద్వారా ఏమీ సాధించలేరని చెప్పారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయేలా పోలీసులు కృషి చేశారని, మావోయిస్టుల్లో ఒక నమ్మకాన్ని కలిగించారని కితాబిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులు మంచి జీవితం గడిపేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అహింసా పద్ధతిలోనే బ్రిటీషర్లపై పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్న చరిత్ర మనది అని గుర్తు చేసుకున్నారు. హింస, ఆయుధాలతో పోరాటం ఒక్కటే సమస్యలకు పరిష్కారం కాదని గాంధీ చాటి చెప్పారని తెలిపారు. అణ్వాయుధాలు ఉన్న దేశాలు కూడా నేడు చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకుంటున్నాయన్నారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసురావాలని కోరారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేసిందని తెలిపారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని వాళ్లు చెప్పారని, రాష్ట్ర స్థాయిలో తాము చేయగలిగింది చేస్తామని చెప్పానన్నారు. మావోయిస్టు నేతల డిమాండ్లను కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చర్చించానన్నారు. లొంగిపోయిన వారి మెరుగైన జీవితానికి హామీ ఇవ్వాలని అమిత్ షా సూచించారు. ఆయనతో చర్చల తర్వాత మావోయిస్టు నేతలతో మళ్లీ చర్చించానన్నారు. తమ చర్చల అనంతరం ఒకేసారి 130 మంది మావోయిస్టులు లొంగిపోయారని, ఒకేసారి ఇంతమంది మావోయిస్టులు ఏ రాష్ట్రంలోనూ లొంగిపోలేదు అని చెప్పారు. మావోయిస్టు పార్టీ సుప్రీం ముప్పాళ్ల లక్ష్మణరావు ఎలియాస్ గణపతి కూడా వీలైనంత త్వరగా లొంగిపోవాలని కోరారు. ఆయనకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని సిఎం రేవంత్ భరోసానిచ్చారు. స్వగ్రామాల్లో ఇల్లు కట్టుకునేవారికి సాయం చేస్తామన్నారు. మెరుగైన పరిహారం, ఆరోగ్యం, ఇంటి నిర్మాణానికి సాయం చేస్తామన్నారు. ఇప్పటివరకు 721 మంది మావోయిస్టులు లొంగిపోయి 250 ఆయుధాలను సరెండర్ చేశారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తామన్నారు. నగదు బహుమతిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ వర్గాల నిఘా ఉంటుంది .. కాబట్టి అందరూ లొంగిపోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సామాన్యుడిపై 'బండ' బాదుడు

**ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు- వివిధ నగరాల్లో ఇలా..**

- తాజా పెంపుతో 14.2 కిలోల గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్‌పై రూ. 60 పెరిగింది.
- ప్రధాన నగరాల్లో కొత్త ధరలు (14.2 కేజీల సిలిండర్):

**ఢిల్లీ:** రూ. 853 నుంచి రూ. 913 కి చేరింది.
**ముంబై:** రూ. 852.50 నుంచి రూ. 912.50 కి పెరిగింది.
**కోల్‌కతా :** రూ. 879 నుంచి రూ. 939 కి చేరింది.
**చెన్నై:** రూ. 868.50 నుంచి రూ. 928.50 కి పెరిగింది.
**హైదరాబాద్ :** రూ. 905 నుంచి రూ. 965 కి పెరిగింది.

**కమర్షియల్ సిలిండర్ ధరలు (19 కేజీలు):**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌తో పాటు 19 కిలోల వాణిజ్య (కమర్షియల్) సిలిండర్ ధర సైతం ఏకంగా రూ. 115 మేర పెరిగింది.

హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రభావం చూపే కమర్షియల్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ. 1883, ముంబైలో రూ. 1835, కోల్‌కతాలో రూ. 1990, చెన్నైలో రూ. 2043.50 కి చేరుకుంది. హైదరాబాద్?లో వాణిజ్య సిలిండర్? ధర రూ. 2,076.5గా ఉంది.

**2025 ఏప్రిల్ తర్వాత ధరల్లో మార్పు రావడం ఇదే తొలిసారి.**

గత నెల వరకు కేవలం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు మాత్రమే పెరుగుతూ వచ్చాయి. ఇది సామాన్యుడిపై పరోక్షంగా ప్రభావితం చేసేది. కానీ ఇప్పుడు డొమెస్టిక్ సిలిండర్ ధరలు కూడా పెరగడం షాక్‌కి గురి చేసే విషయం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఎప్పుడు తగ్గుతాయో తెలియని నేపథ్యంలో ముందు ముందు ఇంకెంత 'బండ' బాదుడు ఎదుర్కోవాలో అని



సామాన్యుడు ఆందోళన చెందాల్సిన పరిస్థితి తలెత్తింది.

కాగా ఉజ్వల్ పథకం ద్వారా అందిచే సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని తెలుస్తోంది.

**ఇంధన కొరత లేదు: కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ**

కాగా దేశంలో ఇంధన సరఫరాపై వస్తున్న వార్తలపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పందించారు. దేశంలో ఎనర్జీ కొరత లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. "మా ప్రాధాన్యత ఎప్పుడూ పౌరులకు సరసమైన, స్థిరమైన ఇంధనాన్ని అందించడమే. ప్రస్తుతం దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్?' వేదికగా స్పష్టం చేశారు.

అదేవిధంగా, పెట్రోల్- డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కొట్టిపారేసింది. సరఫరా, పంపిణీ నెట్‌వర్క్ సాధారణంగానే ఉందని, ప్రజలు భయాందోళనతో పెట్రోల్ బంకుల వద్ద గుమిగూడవద్దని విజ్ఞప్తి చేసింది.

**వ్యూహాత్మక నిల్వలు, దిగుమతులు..**

హార్ముజ్ జలసంధి వద్ద అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత్ ఇంధన భద్రత విషయంలో ధీమాగా ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్ తన ముడి చమురు దిగుమతులను గత కొన్నేళ్లుగా వైవిధ్యీకరణ చేస్తూ వస్తోందని వివరించాయి.

రష్యా నుంచి దిగుమతులు: 2022లో రష్యా నుంచి కేవలం 0.2% మాత్రమే ముడి చమురు దిగుమతి చేసుకునే భారత్, ఇప్పుడు ఆ వాటాను గణనీయంగా పెంచింది. ఫిబ్రవరి నాటికి భారత్ తన మొత్తం అవసరాలలో 20% (రోజుకు 1.04 మిలియన్ బ్యారెళ్లు) రష్యా నుంచే దిగుమతి చేసుకుంటోంది.

అమెరికా ఎల్‌పీజీ: జనవరి నుంచి అమెరికా నుంచి కూడా ఎల్‌పీజీ దిగుమతులు ప్రారంభమయ్యాయి. 2026 కాంట్రాక్ట్ ఏడాది కోసం ఏటా 2.2 మిలియన్ టన్నుల ఎల్‌పీజీ దిగుమతి చేసుకునేలా ప్రభుత్వ రంగ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రస్తుతానికి దేశీయ రిఫైనరీలన్నింటినీ ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం ఆదేశించింది. దేశంలో గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎక్కడా సరఫరాకు ఆటంకం కలగదని అధికారులు భరోసా ఇస్తున్నారు.

## టౌన్ హాల్ ను ఫంక్షన్ హాల్ గా అభివృద్ధి చెయ్యాలి: మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
మచిలీపట్నం పట్టణంలోని 18వ డివిజన్ సచివాలయం వద్ద ఉన్న టౌన్ హాల్‌ను ఆధునీకరించి, మధ్య తరగతి ప్రజలు కూడా అందుబాటులో వాడుకునే విధంగా ఆధునిక ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. శనివారం ఉదయం టౌన్ హాల్ అభివృద్ధికి సంబంధించి రూపొందించిన నమూనా చిత్రాలను మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎండోమెంట్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ పి. రాధిక , ఈఓ సమ్మెట స్వామి తో మంత్రి చర్చించారు. టౌన్ హాల్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొం దించి, పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పట్టణంలో మధ్య తరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో వేడుకలు నిర్వహించుకునే సదుపాయం కల్పించాలన్న



ఉద్దేశంతో ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.



## దివ్యాంగులకు సేవలందించడంలో ఎంతో ఆనందం :- హసీంబేగ్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
దివ్యాంగులకు సేవలందించడంలో ఎంతో ఆనందం ఉంటుందని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. హసీంబేగ్ అన్నారు. ఇంగ్లీషు పాలెంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా హసీంబేగ్ మాట్లాడుతూ మచిలీపట్నంలో పేద విద్యార్థులకు సాయం అందిస్తున్నామన్నారు. మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను ఆదుకునేందుకు రూ 50 లక్షల విద్యానిధిని ఏర్పరిచామన్నారు. ఇందులో భాగంగా విద్యా నిధి జిల్లా కన్వీనర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో మచిలీపట్నం శాఖ నుంచి నాలుగు లక్షల అందజేశామన్నారు. సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా 140 శాఖల ఆధ్వర్యంలో 60 వేల మందికి విజయీభవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ ముదిగొండ శాస్త్రి, జకావుల్లా తదితరులు పాల్గొన్నారు.

## తోట పని పరికరాలు బహుజరణ

### - వర్సిటీ కి అందించిన జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
గుంటూరు కు చెందిన జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ వారు తోట పని పరికరాల ను కృష్ణా విశ్వవిద్యాలయం కు బహుకరించారు. శనివారం విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ ప్రతినిధి ఎంవి. చారి లక్ష రూపాయలు విలువ గల పలు రకాల తోట పని పరికరాలు అందచేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ సిఎస్ఆర్ కార్యక్రమం లో భాగంగా సమకూర్చిన పరికరాలు విశ్వవిద్యాలయ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దటానికి ఉపయుక్తంగా ఉంటాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ ప్రతినిధి చారి నీ సత్కరించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, పరీక్షల నియంత్రణ అధికారి డా. వీరబ్రంహాచారి, ఇంజనీర్ బసవేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.




### మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా పోలీస్ పెరేడ్

## మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

### – విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మచిలీపట్నం పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారికి పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆయుధాలు, వాటి పనితీరు గురించి అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే పోలీస్ శాఖలో ఉన్న వివిధ విభాగాలు, వాటి విధులు, చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర వంటి అంశాలపై కూడా విద్యార్థులకు తెలియజేశారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడటానికి, సంఘవిద్రోశక్తులను నిరోధించడానికి వినియోగించే అత్యాదునిక ఆయుధాలు, AK-47, మెషిన్ గన్లు, రివాల్వర్లు పిస్టల్ లు, గ్రేనేడ్లు, టియర్ గ్యాస్ షెల్, వైర్ లెస్ సెట్, డిహెచ్ఎండి, హెచ్ హెచ్ఎండి, బాంబు డిస్పోజల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, డాగ్ స్క్వాడ్ వారు వినియోగించే పరికరాలు, పోలీసు జాగిలాల గురించి వివరించారు.ఎస్పీనే స్వయంగా వివిధ రకాల ఆయుధాల పనితీరు ఏ విధంగా ఉండేది, వాటిని ఎలా హ్యాండిల్ చేయాలి మొదలైన విషయాలను విద్యార్థులకు వివరించారు. కొన్ని ఆయుధాలను ఎస్పీ స్వయంగా టార్గెట్ పై ఉపయోగించి అవి ఎలా పని చేస్తాయి, వాటితో జనసమూహం అధికంగా గుమిగూడినప్పుడు ఏ విధంగా చెదరగొట్టవచ్చు అనే విషయాలు విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శించారు. విద్యార్థులు ఆద్యంతం ఆసక్తితో మరిన్ని ప్రశ్నలు అడిగి వాటి గురించి అదనపు సమాచారం తెలుసుకున్నారు.విద్యార్థిని లు వాటి పని తీరు తెలుసుకొని, ఆనందం వ్యక్తం చేసారు. పోలీస్ జాగిలాలు యొక్క ప్రదర్శన ఆద్యంతం విద్యార్థులను ఆకట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ సత్యనారాయణ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వై సత్య కిషోర్ , ఇన్స్పెక్టర్లు అబ్దుల్ నబీ , వాసా వెంకటేశ్వరరావు , రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య , ఎస్సైలు , ఆర్ఎస్ఐలు లు సిబ్బంది పాల్గొన్నారు.






## రెవెన్యూ సేవల్లో ప్రజల సంతృప్తే గీటురాయి

- పరిష్కార నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదు - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- సహజ వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- జల వనరులు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి
- రెవెన్యూ అధికారుల సదస్సులో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అందే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని.. ప్రజల సంతృప్తి స్థాయే అధికారుల పనితీరుకు గీటురాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో అన్ని మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు తదితరుల సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మండలాల వారీగా రెవెన్యూ సేవల పంపిణీ, సమస్యల పరిష్కారంలో పురోగతి తదితరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రజలతో నేరుగా ముడిపడి ఉన్న ముఖ్యమైన శాఖ అని.. ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి తమ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అందే ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. అసైన్‌మెంట్స్, 22(ఏ) నుంచి తొలగింపు, రీసర్వే గ్రీవెన్సులు వంటివాటిపై వచ్చే దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కేవలం సమస్యను ముగించడం కోసం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని, సర్వేలు సమయానికి పూర్తిచేసి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. ఆర్‌డీవోల స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్ల సేవలపై నిరంతర పర్యవేక్షణ ముఖ్యమని పేర్కొన్నారు. సేవలు అందించడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సహజ వనరుల పరిరక్షణపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు. చెరువులు, కాలువలు, వాగులు, కుంటలు వంటి జల వనరులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని ఆదేశించారు. జల వనరులు ప్రజలకు అత్యంత విలువైన సంపద అని, భవిష్యత్ తరాలకు వాటిని పరిరక్షించడం మన బాధ్యత అని, భూగర్భ జలాల పరిరక్షణకు సమష్టి కృషి అవసరమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ కె.పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
మచిలీపట్నం పోతేపల్లి రైల్వే గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం రాత్రి ట్రైన్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి వివరాలు జిఆర్పి (గవర్నమెంట్ రైల్వే పోలీస్ )పోలీసులకు తెలియలేదు. మృతుని వివరాలు సేకరించేందుకు జి ఆర్ పి పోలీసులు విచారణ చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు పంచనా మా నిర్వహించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గుడివాడ జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుని వివరాలు తెలిసిన యెడల జి అర్ పి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అధికారుల నిర్లక్ష్యం పై అసంతృప్తి

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
మచిలీపట్నం నగరపాలక సంస్థ సాధారణ సమావేశం శనివారం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలపై కార్పొరేటర్లు అధికారుల తీరుపై మండిప డ్డారు. నగరంలోని తాగునీరు సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పారిశుధ్యం, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కార్పొరేటర్లు సూచించారు. నగర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధికారులను ఆదేశించారు.



## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ లీలా కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :



విజయవాడ క్యాంపు కార్యాలయంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. లీలా కృష్ణ ప్రసాద్ శనివారం మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని వైద్య సదుపాయాలు అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యంలో పూర్తిస్థాయిలో రోగులకు అందించాలని కోరారు.



## ముందస్తుగా 'మహిళా దినోత్సవ' సంబరాలు

### రెవెన్యూ కార్యాలయాల్లో కోలాహలం..
### ముఖ్య అతిథిగా పాల్గొన్న నార్త్ తాసిల్దార్

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:
ఆదివారం సెలవు దినం కావడంతో, కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ తహశీల్దార్, మరియు సౌత్ తాసిల్దార్ కార్యాలయాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారమే అత్యంత ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది అందరూ కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.మహిళా శక్తికి నిదర్శనం: నార్త్ డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరూ కలిసి ఇంత గొప్పగా వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని కొనియాడారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఇలాంటి ఉల్లాసభరితమైన కార్యక్రమాలు మహిళల్లో మరింత ఉత్తేజాన్ని నింపుతాయని ఆమె పేర్కొన్నారు.

**మహిళా హక్కులు - ప్రభుత్వ ప్రోత్సాహం:** సౌత్ డిప్యూటీ తహశీ ల్దార్ కల్పన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఉండటం మనందరికీ గర్వకారణం. అలాగే మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక జీవోలు జారీ చేస్తూ, అదనపు క్యాజువల్ లీవ్స్ చైర్ కేర్ లీవ్స్ సౌకర్యాలను కల్పించడం హర్షణీయం. భవిష్యత్తులో మహిళలకు మరిన్ని అవకా శాలు, రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది" అని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ వేడుకల్లో మచిలీప ట్నం తహశీల్దార్లు, మహిళా వి.ఆర్.ఏలు (VRA), రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా ఉద్యోగుల సేవలను గుర్తించి, వారిని గౌరవించుకోవడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని తాసిల్దార్ భూషణం అందరిని శాలువాలతో సత్కరించారు.

### తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:



కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో గల పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలను మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, కృష్ణా జిల్లా మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత ఘనంగా సన్మానించారు తొలుత మహిళలకు టిడిపి తరఫున పసు పు కుంకాలు, తాంబూలం గాజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆనందోత్సవాలతో పాల్గొన్నారు మహిళా మణులు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాం క్షించారు మహిళా సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఆది నుండి కట్టుబడి ఉందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. మహిళలు మరింత చైతన్యవంతులు కావాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మంత్రి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కు ను కల్పించి మహిళలకు అండగా నిలిచింది అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. రాజకీయంలోకి కూడా రావాలని ఆయన ఆకాంక్షిం చారు. మహిళలే మహారాణులని ఆయనే సందర్భంగా కీర్తించారు.కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో వివిధ రంగాలలో ప్రతిభ చాటిన మహిళా మణులకు శనివారం సత్కారం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మహిళను గౌరవించడం మన సంప్రదాయమని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత అన్న నందమూరి తారక రామారావు మహిళలకు స్థానిక సంస్థలలో 8 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. అదేవిధంగా మహి ళలకు ఆస్తిలో హక్కు, పద్మావతి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలను విద్య పరంగా డ్వాక్రా పథకం ప్రవేశపెట్టి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లారని, ఈ విధంగా మహిళా సాధికారతకు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అలాగే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మహిళలకు కూటమి ప్రభుత్వం పై ఉన్న నిబద్ధతను తెలియజేసిందన్నారు. అదేవిధంగా మహిళలు రానున్న రోజుల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా డాక్టర్స్ విభాగం నుండి సాయి లలిత, సేవారంగం నుండి మరీదు మాధవి లత మరియు కరెడ్ల సుశీల,విద్యా రంగం నుండి లింగమనేని స్రవంతి, కూచిపూడి నృత్యం నుండి కంచిపట్ల వెంకట జ్యోతి, పారిశ్రామిక రంగం నుండి జంపాన నాగ దుర్గ, నాటక రంగం నుండి నత్త కమల కుమారి, స్పోర్ట్స్ రంగం నుండి నగిడి గాయత్రి, విజయ కుమారి, కోలాటం నుండి పలపర్తి పద్మజ, అంగన్వాడీ టీచర్ గా రత్న శ్రీ, ఉత్తమ ఆయాగా నాగేంద్రమ్మ, ఆశ వర్కర్ గా కోటేశ్వరమ్మ, ఏఎన్ఎం గా సుంకర మంగమ్మ, డ్వాక్రా సంఘం నుండి సత్య శ్రీ,ఆర్టీసీ రంగం నుండి బోలెం విజయలక్ష్మి, ప్రకృతి వ్యవసాయం నుండి కొనగల ఉమాలక్ష్మి, మున్సిపాలిటీ నుండి కడవకొల్లు అరుణశ్రీ, పోలీస్ రంగం నుండి కేసన బేబీ , అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో విశిష్ట సేవలు చేసిన ఏడు నియోజకవర్గాల నుండి లంకిశెట్టి నీరజ, వాలిశెట్టి హేమావతి, నూతి సుభాషిని, గుండేటి సుమతీరాణి, బత్తుల అని మేరీ లాజరస్, గుత్తికొండ పద్మావతి, మండవ బాల త్రిపుర సుందరి, విశ్వనాథపల్లి పాప, కోటేశ్వరమ్మ, దండమూడి లక్ష్మి, పంద్రాజు సుధారాణి, యార్లగడ్డ సుధారాణి, వేమూరి సుజాత, తుమ్మ కామేశ్వరి, రేవు నాగలక్ష్మి, తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వహ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు( బుల్లయ్య ), జిల్లా ఉపాధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్,రాష్ట్ర తెలుగు మహిళ నాయకులు ముల్పూరి సాయి కళ్యాణి, జిల్లా నాయకులు యార్లగడ్డ సుచిత్ర, మైనేని ఇందిరా, పొదిలి లలిత, కొల్లి రమ్య, సాయి సుధా, సుంకర లక్ష్మి, కడవకల్లు కుమారి, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మంత్రిని మర్యాదపూర్వక కలిసిన బ్రాహ్మణ డైరెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం ప్రతినిధి:
ఈడబ్ల్యూస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారంవిజయవాడలో నిర్వహించిన ప్రకృతి వ్యవసా యంపై అవగాహన సదస్సు కార్య క్రమంలో బీసీ వెల్ఫేర్ మంత్రి, ఎస్ సవిత పాల్గొనగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మంత్రి ఎస్ సవితను మర్యాదపూర్వకంగా కలు సు కుని బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోపరే టివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అమలు చేస్తున్న పథ కా లు, బ్రాహ్మణుల సమస్యలను మంత్రి ఎస్ సవిత దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బ్రాహ్మ ణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ నిరుపేద బ్రాహ్మణులకు త్వరలో సబ్సిడీ లోన్లు ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి ఎస్ సవితను కోరాము అన్నారు. అలాగే నిరుపేద బ్రాహ్మణు లకు గతంలో మట్టి ఖర్చులు ఇచ్చేవారమని, గతంలో మాదిరిగా ఆ మట్టి ఖర్చులను ఇప్పించవలసిందిగా కూడా కోరాము అని తెలిపారు. మంత్రి ఎస్ సవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగా హన సదస్సులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నా రు. ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరిలో నూ అవగాహన పెంచుతూ ఆరోగ్యకరమైన జీవన విధానానికి బాటలు వేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు అన్నారు. అలాగే బ్రాహ్మణ కార్పొరే ష న్ కు పథకాలు పునరుద్ధరించడంలో తమ వంతు కృషి చేస్తామని మంత్రి ఎస్ సవిత హామీ ఇచ్చారు అన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 8, మార్చి 2026


### సభ్యత్వ నమోదుపై సాధక్‌లతో

## జూమ్ మీటింగ్ లో పాల్గొన్న వెంకటలక్ష్మి

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు.



దెందులూరు. నియోజకవర్గంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదు చేస్తున్న దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ సాధక్ లతో దెందులూరు నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కోటప్రోలు ఫణి ఏర్పాటు చేసిన "జూమ్ మీటింగ్ " లో పాల్గొని ఉద్యమి సభ్యత్వ నమోదుపై సాధక్ లతో మాట్లాడి వారి నుంచి వచ్చిన కొన్ని సమస్యలను విని వాటిపై తగు సూచనలు చేసి, సలహాలు ఇచ్చి సభ్యత్వ నమోదు ఇంకా వేగవంత చేసి దెందులూరు నియోజకవర్గంలో అత్యధి కంగా సభ్యత్వాలు నమోదు అయ్యే విధంగా కృషి చేయాలని సాధక్ లని కోరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డీలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్పర్సన్,దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా.ఘంటసాల వెంకటలక్ష్మి కోరారు

### చెరువులో మునిగి గేదెల కాపరి మృతి

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామంలో గేదెలు కాసేందుకు వెళ్లిన వ్యక్తి చెరువులో మునిగి మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఈదులగూడెం గ్రామానికి చెందిన కొలకలూరి రోశయ్య (45) అదే గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద గేదెలను కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం గేదెలను తోలుకొని వెళ్లగా అవి సమీపంలోని చెరువులోకి దిగాయి. వాటిని బయటకు తోలేందుకు రోశయ్య చెరువులోకి దిగగా, అక్కడ ఉన్న గుంతలో ఇరుక్కుపోయి మునిగిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు.సాయంత్రానికి రోశయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై గ్రామస్తుల సహాయంతో సమీపంలోని పొలాలు, తోటలు, చెరువుల వద్ద గాలింపు చేపట్టారు. శనివారం ఉదయం పోలీసుల సహకారంతో గ్రామస్తులు కొత్త చెరువులో గాలింపు చేపట్టగా రోశయ్య మృతదేహం లభించింది. అనంతరం పంచనామా నిర్వహించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

### 29 వ డివిజన్ తాపీ మేస్త్రీ కాలనీ, లంకపేట,

## కుమ్మరి రేవులో క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం

- కార్యకర్తల సంక్షేమానికి జనసేన పార్టీ ప్రాధాన్యత.
- రెడ్డి అప్పల నాయుడు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జనసేన పార్టీ 5వ విడత ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏలూరులో విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ తో కలిసి జనసేన నాయకులు, సాధక్ లు, 29 వ డివిజన్ తాపీ మేస్త్రీ కాలనీ, లంకపేట, కుమ్మరి రేవులో



నిర్వహించిన సభ్యత్వం నమోదు శిబిరాన్ని శుక్రవారం పరిశీలించారు. సభ్యత్వ నమోదులో ఎదురయ్యే సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే జనసేన నాయకులకు ఉద్యమి సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలు, నమోదు విధానం, భవిష్యత్తులో పార్టీ పరంగా అందించే భద్రతా అంశాలను వివరించారు. కార్యకర్తల క్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పవన్ కళ్యాణ్ ప్రారంభించిన ఈ ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. 29 వ డివిజన్ పరిధిలోని తాపీ మేస్త్రీ కాలనీ, లంకపేట, కుమ్మరి రేవులో అధిక సంఖ్యలో ఉద్యమి సభ్యత్వాలు నమోదు అయ్యేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంచార్జీ రామిశెట్టి కళ్యాణ్, అధ్యక్షులు మంగరాజు ఉద్యమి సాధక్‌లు, ఉద్యమి సభ్యులు, వీర మహిళలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మండల మహిళా అధికారులను సత్కరించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తాళ్లపూడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు అప్పన రాజా, అధ్యక్షులు డా జె వి ప్రమో ద్ కుమార్‌లు మహిళలకు శుభాకాంక్షలు తెలియచేసారు. స్త్రీ శక్తి స్వరూపిణి అని, మానవ మనుగడకు స్త్రీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ లక్ష్మీ లావణ్యను, వ్యవసాయాధికారి రుచిత, ఏ పి ఓ రమా దేవిలను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సత్యనారాయణ, గుప్తా, బ్రహ్మానందం, శ్రీను, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే ఏలూరు అసెంబ్లీ నియోజకర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రాధాన్యతా క్రమంలో జరుగుతోన్న ఈ పనులను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తూ, వాటిని పరుగులు పెట్టిస్తున్నారు. ఇదేక్రమంలో తాజాగా స్థానిక 49వ డివిజన్ యాదవ్ నగర్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు 60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మూడు సిసి రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బడేటి చంటి శనివారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన సూచించారు.ఇదేసమయంలో స్థానికులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే బడేటి చంటి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వారు కొన్ని సమస్యలను తెలుపగా, రానున్న రోజుల్లో అన్నింటినీ పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారు. ఈక్రమంలోనే ఒక రోడ్డు నిర్మాణానికి సంబంధించి స్థానికులతోనే కొబ్బరికాయలు కొట్టించి శంకుస్థాపన చేయించారాయన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. శిలాఫలకాల ఆవిష్కరణలకు అంతగా ప్రాధాన్యమివ్వడం లేదన్న ఆయన,,, తాము చేసిన అభివృద్ధే ప్రజలతో మాట్లాడిస్తుందంటూ వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో డ్రైన్లు నిర్మించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి 15కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయన్న ఆయన,,, వాటన్నింటినీ వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని హామీఇచ్చారు. కూటమి చేస్తోన్న మంచి ప్రజల్లోకి వెళ్ళకుండా వారిని మభ్యపెట్టేందుకు వైసిపి నాయకులు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తిన ఆయన,,, ప్రభుత్వం



చేస్తోన్న అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. అలాగే నగరవాసులు కార్పొరేషన్‌కు తాము చెల్లించాల్సిన పన్నుల బకాయిలను త్వరితగతిన చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసి విజయవాడ జోన్ - 2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎం సి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు, కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్,కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, పెదబాబు, బిఎస్ఎ న్ఎల్ అడ్వైజరీ బోర్డు కమిటీ మెంబర్ లంకపల్లి మాణిక్యాలరావు, డివిజన్ కో క్లస్టర్ ఇం చార్జ్ ఆర్నేపల్లి తిరుపతి,డివిజన్ ఇంచార్జ్ నేరు సుగంగరాజు, డివిజన్ కో ఇన్చార్జ్ అన్నవరపు సతీష్, డివిజన్ ప్రెసిడెంట్ వేముల రంగమ్మ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు యలమల వెంకటేశ్వరరావు, నల్లగొండ మంగమ్మ వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవకాలంలో త్రాగునీటి ఇబ్బంది కలగకుండ నీటిని సరఫరా చేయాలి

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నగర ప్రజలకు ఈ వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది కలగకుండా సరఫరా చేయాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెద బాబు పాలకవర్గం చేస్తున్న కృషికి అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి.గోదావరి కాలువలో నీటిమట్టం రెండున్నర మీటర్లకు తగ్గిపోవడంతో 150 హెచ్పి మోటర్లు పనిచేయక ప్రత్యామ్నాయంగా 15 హెచ్పి మోటర్లు ఏర్పాటు చేసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపాలని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. ఈ తరుణంలో శుక్రవారం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో 315 కెవిఏ ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ అకస్మాత్తుగా మరమ్మత్తు వచ్చింది. మున్సిపల్ ఎలక్ట్రికల్ అధికారులు హుటాహుటిన రంగంలోకి దిగి అక్కడే ఉన్న మరో 650 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా ఇచ్చి మోటార్లను రన్ చేశారు.ఎమ్మెల్యే చంటి,మేయర్ నూర్జహాన్ ఆదేశాలతో నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు శనివారం మరమ్మతు వచ్చిన ట్రాన్స్ఫార్మర్ పరిశీలించి మరమ్మతు వచ్చిన 315 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ వెంటనే రిపేరుకు పంపి ఆ స్థానంలో స్టాండ్ బై గా ఉన్న 230 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ అమర్చి



మోటార్లను రన్ చేయమని ఆధి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఏది ఏమైనప్పటికీ ఏలూరు నగర ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా అందించాలని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ నూర్జహాన్ పెదబాబు నగర పాలక సంస్థ పాలకవర్గం ఎంతో శ్రమిస్తున్నారు.ఒక ప్రక్క ఎస్ఎస్ ట్యాంక్ బండ్ శాశ్వత లీకేజీ పనులు జరుగుతుండగా.మరోపక్క కొన్ని రోజులు పూర్తిగా కాలువ ఆగిపోవడం,ఆ తర్వాత గోదావరి కాలవలో నీటిమట్టం తగ్గిపోవడంతో నీటిని తోడే పెద్ద మోటర్లు పనిచేయక పోవడం. ఆ స్థానంలో చిన్న మోటర్లు ఏర్పాటు చేసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోకి గోదావరి జలాలను తోడే ప్రయత్నం చేస్తుండగా ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు రావడంతో ఏలూరు నగర ప్రజలకు ఈ సంవత్సరం వేసవికాలంలో త్రాగునీటిన అందించడం నగరపాలక సంస్థ పాలకవర్గానికి సవాల్ గా మారినప్పటికీ ఎంత కష్టాన్నైనా భరించి ఈ సంవత్సరం వేసవికాలంలో నగర ప్రజలకు రెండు పూటలు త్రాగునీటి అందిస్తామని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు.

### విజ్ఞాన వారోత్సవాల్లో శోభనాపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా కొవ్వలిలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాలు కార్యక్ర మంలో ఆగిరిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శోభనాపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ఎస్. హెబెల్ మరియు కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చూపడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకంతో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.పోస్టర్స్ ప్రెజెంటేషన్ విభాగంలో 8వ తరగతి విద్యార్థిని సీహెచ్. జనన్య ద్వితీయ స్థానం సాధించగా, సెమినార్ విభాగంలో ఎన్. హేమశ్రీ తృతీయ స్థానం పొందింది. ఈ విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై వైద్య సిబ్బందికి శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న (హెచ్ పి వి) వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ బాలికల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వ్యాక్సిన్ ప్రాముఖ్యత, అందించే విధానం, గ్రామ స్థాయిలో అమలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి వివరించారు.అలాగే ప్రజల్లో వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హెచ్‌వీ రమణతో పాటు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆగిరిపల్లి మండలంలోని సగ్గూరు, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ద

## పారిజాత గిరి ప్రదక్షణ చేసిన పోలవరం శాసనసభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డి గూడెం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో వేకువ జామన నాలుగు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన బాల భోగ నివేదన తీర్థ ప్రసాద గోష్టి అనంతరం భక్తులకి విశేషమైన అలంకరణలో శ్రీ స్వామివారు దర్శనం కల్పించారు. ఈరోజు ఉదయం నుంచి భక్తులు వివిధ విద్యార్థినీ విద్యార్థులు యొక్క హాల్ టికెట్లు పరీక్షా కాలం అనుకూలత పూజ కార్య



క్రమంలో పాల్గొని శ్రీ స్వామివారిని మొక్కుకున్నారు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఈరోజు గోకుల తిరుమల పారిజాత గిరి ప్రదక్షిణ చేసి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అల్లూరి రామకృష్ణ, అన్నప్రగడ వీర రాఘవరావు కొప్పుల నాగ సురేంద్ర ఆరేపల్లి నాని ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్ ఆలయం మర్యాదలతో స్వామివారి అష్టోత్తర పూజలు శ్రీ స్వామి వారి వేద ఆశీస్సులు శ్రీ స్వామివారి శేష వస్త్రాల ప్రసాదాలతో సన్మానించారని తెలియజేశారు. ఈరోజు వేలాదిగా వచ్చిన గిరిప్రదక్షిణ భక్తులకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ధర్మకర్త మండలి ఈవో తగిన దర్శనం ఏర్పాట్లు చేసినారు. వీరికి ఉచిత అన్న ప్రసాద వితరణ ఏర్పాటు కూడా చేసినారు

ఈరోజు ఉచిత అన్నదాతలుగా మన జంగారెడ్డిగూడెం చెందిన కోటపోతుల బాబి వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులు, ఉండవల్లి రాధాకృష్ణ ఈరోజు అన్నదాత వ్యవహరించినారు. వీరికి ఆలయ అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు శ్రీ స్వామివారి శేషవస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలతో సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల ఛైర్మన్ అల్లూరి రామకృష్ణ అన్నప్రగడ వీర రాఘవరావు కన్నా కృష్ణ, కొప్పుల నాగ సురేంద్ర, ఆరేపల్లి నాని, దండు భవాని పాల్గొన్నారు. ఈరోజు పూజ టికెట్ల ద్వారా విరాళాల ద్వారా ప్రసాదాలు ద్వారా అన్నదాన విరాళాల ద్వారా మొత్తం 1,00,800,=00 ఒక లక్ష 800 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్ తెలియజేశారు.

### అమెరికా వాణిజ్య ఒప్పందంతో భారత రైతుల నష్టపోతారు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఏఐకేఎస్, ఎస్కేయం పిలుపులో భాగంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రపతికి వినతి పత్రంపై గ్రామ గ్రామాన మండల వ్యాప్తంగా మన రైతాంగానికి హానికరమైన భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం జరిగితే మన ఏపీ రైతు సంఘం జిల్లా సహాధ్యక్షులు సీతారామయ్య అన్నారు. జీలుగుమిల్లి మండల కేంద్రంలో రైతులు సంతకాల సేకరణ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించిన దానిపై నిరసనగా గ్రామ గ్రామాన సంతకాల సేకరణ చేస్తున్నట్లు చెప్పారు.

### రావులపాలెంలో డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' - కార్డన్ సెర్చ్ నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.


డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ సంయుక్తంగా చేపట్టిన "ఆపరేషన్ వజ్రప్రహార్" కార్య క్రమంలో భాగంగా శనివారం తెల్లవారు జాము నుండే రావులపాలెం పట్టణంలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టి అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో రావులపాలెం కొత్త కాలనీ ప్రాంతంలో టౌన్ సీఐ శేఖర్ బాబు, పోలీసు సిబ్బందితో కలిసి ఇంటింటికీ తనిఖీలు



నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు నమోదు చేయడంతో పాటు పరిసర ప్రాంతాలను గాలించారు. అలాగే ప్రధాన రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించి పత్రాలు లేని వాహనాలను గుర్తించారు. మొత్తం 9 వాహనాలకు సంబంధించిన పత్రాలు సరిగా లేనట్లు గుర్తించి వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు అవసరమైన పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తి యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని అన్నారు. అందువల్ల డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా మరింత కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఏపీ ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో టౌన్ సీఐ శేఖర్ బాబు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీలను స్థానిక ప్రజలు అభినందించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు కూడా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను శనివారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా కలెక్టరేటు సూపరింటెండెంటు కె.సి.హెచ్. చల్లన్నదొర, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు కె. అచ్యుత్ బాబు, యూ. బాలానందం, , వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి వి. స్టాన్లీ బాబు, బి. ఎస్. పి పార్టీ ప్రతినిధి రాతన్ కాంత్, జనసేన పార్టీ ప్రతినిధి టి. రాంచందు, బిజెపి పార్టీ ప్రతినిధి నెరుసు నెలరాజు, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆదిశేషు. కలెక్టరేట్ సిబ్బంది శ్రీను నాయక్, తదితరులు ఉన్నారు.

# ఏపీ సీఎం పదవిపై సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం





ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రస్తుత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కేంద్రానికి వెళ్తారని అప్పుడు సీఎం పదవి ఆయన తర్వాత ప్రోటోకాల్ ప్రకారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అప్పగిస్తారా లేక చంద్రబాబునాయుడు తనయుడు లోకేష్ కి అప్పగిస్తారా అనే విషయమై సోషల్ మీడియాలో గత రెండు రోజులుగా జోరుగా ప్రచారం సాగుతోంది. బీహార్ సీఎం నితీష్ కుమార్ సీఎం పదవి ఆయన తనయుడికి అప్పగించి కేంద్రానికి వెళ్లతారని తెలియడం తో ఏపీలో కూడా ఈ ఊహాగానాలతో కూడిన ప్రచారం సాగుతుందని తెలుస్తోంది. చంద్రబాబు నాయుడుకి వయసు మీరడంతో , ఉప ప్రధానిగానో, గవర్నర్ గానో వెళ్తారని ముమ్మరంగా ఊహాగానాలు హల్చల్ చేస్తున్న విషయం తెలిసిందే.

**ప్రోటోకల్ ప్రకారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కె సీఎం పదవి అప్పగించాలి:**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రాణాలకు తెగించి జైల్లో చంద్రబాబు ఉన్నప్పుడు నేనున్నానంటూ వచ్చి చంద్రబాబు కు భరోసా ఇచ్చి, కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ముఖ్య కారకుడు అయ్యాడు అని చంద్రబాబు తర్వాత ఆయనే సీఎం పదవికి అర్హుడని జనసేన నాయకులు అంటున్నారు. మాజీమంత్రి బొత్స సత్యనారాయణ కూడా పవన్ సీఎం అయితే పెద్ద కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్టు ఉంటుందని వ్యాఖ్యానిం చడం కూడా చర్చి నియాసంగా మారింది. అదేవిధంగా వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కూడా డిమాండ్ చేయడం విశేషం. అలా జరగకపోతే కాపు సామాజిక వర్గం కూటం ప్రభుత్వానికి దూరమయ్యే పరిస్థితి లేకపోలే దని మరికొందరు జనసైనికులు వ్యాఖ్యానించడం గమనార్హం.

**లోకేష్ బాబు సీఎం అవుతారని సోషల్ మీడియా జోరుగా ప్రచారం:**

చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంలోకి వెళ్ళిపోతే ఆయన తనయుడు లోకేష్ బాబు సీఎం అవుతారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇది కావాలనే ఆ సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు చేస్తున్న ప్రచారమా లేక ఏం జరుగుతోంది అనే విషయమై కూడా రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తెరవేసింది. ఇప్పటికీ ఈ ప్రచారం కావాలని ఓ సామాజిక వర్గం చేస్తున్నారా లేక నిజంగా జరుగుతుందా అనేది తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే.

## భూ సమస్యల పరిష్కార చర్యలు వేగవంతం



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు నియోజకవర్గంలోని భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. నూజివీడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన భూ సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో పనిచేసి చెట్టు పట్టాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, చెరువుగట్టు పట్టాలు వంటి సమస్యలను స్థలానికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఆగిరిపల్లి మండలంలోని సుమారు 2000 ఎకరాల పట్టాల సమస్య, చెక్కపల్లి పట్టాల సమస్యలతో పాటు ఇతర గ్రామాల సమస్యలను కలెక్టర్‌తో చర్చించి త్వరలో పరిష్కరించాలని తెలిపారు.

మర్రిబంధంలో పోరంబోకు చెరువు నమోదు సమస్య, ముసునూరులో ఇళ్ల స్థల సమస్య, జగనన్న కాలనీలకు సంబంధించిన భూ సమస్యలను కూడా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గొల్లగూడెంలో 600 ఎకరాల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ మావేశంలో సబ్ కలెక్టర్ బి వినూత్న, ఎమ్మార్వో పిఎన్ వి ప్రసాద్,మండల స్థాయి రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందపల్లి శనేశ్వర ఆలయానికి పుష్కర నిధులు

**శాశ్వత అన్నదాన భవనానికి రూ.1.20 కోట్లు మంజూరు.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి ఆలయ అభివృద్ధికి పుష్కర నిధుల నుంచి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న శాశ్వత అన్నదాన భవనానికి సుమారు రూ.1 కోటి 20 లక్షలు మంజూరు చేసినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. భక్తులకు సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో ఈ శాశ్వత అన్నదాన భవనాన్ని నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే గతంలో కూడా మందేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పుష్కర నిధుల నుంచి శాశ్వత తైలాభిషేక భవన నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆ భవనానికి ఈనెల 10వ తేదీన శంకుస్థాపన నిర్వహించనున్నట్లు చెప్పారు. మందపల్లి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు ఎమ్మెల్యే బండారు



సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు పూర్తయితే భక్తులకు మరింత సౌకర్యాలు లభించడమే కాకుండా మందపల్లి క్షేత్రానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని స్థానికులు భావిస్తున్నారు.

# కాజులూరులో నిర్విరామంగా ప్రశిక్షణ మహా అభియాన్

**పలువురు బిజెపి నేతలు హాజరు.**

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర, పార్టీ ఆదేశాల మేరకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు, దేశవ్యాప్తంగా మార్చి 7 వ తారీఖు నుండి, ఏప్రిల్ 14, 2026 వరకు జరిగే పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రమైన కాజులూరు గ్రామంలో పెద్ద ఆంజనేయస్వామి గుడి వద్ద గల కళ్యాణ మండపంలో, 24 గంటల పాటు 7 కాలాంశాలతో నిర్విరామంగా కొనసాగింది .మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడబాల సత్యనారాయణ



విచ్చేయగా 7కాలాంశాలకి ముఖ్య వక్తలుగా తమనంపూడి రామకృష్ణారెడ్డి, కర్రి చిట్టిబాబు, విత్తనాల కరిమెల స్వామి,, సలాది శేఖర్, సలాది వీరబాబు, పాల్గొని ప్రసంగించారు, 200 మంది పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలతో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, మండల ప్రశిక్షణ కన్వీనర్ నిమ్మన రాజేష్, మండల ప్రశిక్షణ కోకన్వీనర్లు ముసిని ఏడుకొండలు, జక్కా శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, నియోజవర్గ స్వచ్ఛ భారత్ కన్వీనర్ సొసైటీ డైరెక్టర్ దేవు పట్టాభి, జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి,,రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తలాటం అమ్మాజీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైడికొండల రామకృష్ణ, కే శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి తలాటం వెంకటర మణ, సొసైటీ డైరెక్టర్ పల్లిపాలెం, కోటి నాగే శ్వరరావు, రొక్కాల సత్తిబాబు, చందాల దుర్గాప్రసాద్, తదితర కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీగా బడుగు మోహన్ నియామకం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ గా బడుగు నరసింహ మోహన్ నియమితులైన సందర్భంగా శనివారం భట్నవిల్లి మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటి వద్ద అమలాపురం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ని కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన అనంతరం డాక్టర్ పినిపే



శ్రీకాంత్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చెయ్యాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ నాగవరపు వెంకటేశ్వరరావు ,నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు ములపర్తి సత్యనారాయణ జిల్లా ఐటీ విభాగ అధ్యక్షులు తోరం గౌతం ,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మిండగుదిటి శిరీష్. విద్యార్థి విభాగం రీజనల్ కో,ఆర్డినేటర్ జిల్లెల రమేష్ ,మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం

- అధ్యక్ష, కార్యదర్శులుగా గణపతి, ఏడుకొండలు.
- రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు శనివారం కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలను బీసీ వెల్ఫేర్ శాఖ (రిటైర్డ్) డిప్యూటీ డైరెక్టర్ ఎస్. ధనరాజు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గవర్నింగ్ బాడీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు షేక్ రెహమాన్ , కేసన గంగరాజు సమక్షంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. తొలుత రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను పరిశీలించారు. మొత్తం ఏడు పదవులకు గాను నామినేషన్లు స్వీకరించగా, ముఖ్యంగా ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. అనంతరం ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, జాయింట్ సెక్రటరీ, ట్రెజరర్, ఈసీ సభ్యులు-6, ఈసీ సభ్యులు-7 పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు.

అధ్యక్ష పదవికి వీరవల్లి గణపతి మరియు దేవు మహేశ్వరరావు పోటీలో ఉండగా, ఎట్టకేలకు దేవు మహేశ్వరరావు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో వీరవల్లి గణపతి కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.ధనరాజు ప్రకటించారు.అలాగే దేవు మహేశ్వరరావును ప్రెస్ క్లబ్ యూనియన్ గౌరవ సభ్యునిగా యూనియన్ సభ్యులు నియమించారు. ఎన్నికల అనంతరం యూనియన్ సభ్యులు రిటర్నింగ్ అధికారి ఎస్. ధనరాజును గజమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

**గవర్నింగ్ బాడీ సభ్యులు:**

షేక్ రెహమాన్ ,కేసన గంగరాజు లు గవర్నింగ్ బాడి సభ్యులుగా వ్యవహరించారు .గౌరవ సభ్యులుగాదేవు మహేశ్వరరావులను ప్రకటించారు.కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా వీరవల్లి గణపతి, (అవినీతి పై నిఘా) ప్రధాన కార్యదర్శి గా దడాల ఏడుకొండలు (పెన్ పవర్) ఉపాధ్యక్షులు గా అనుసూరి శ్రీనివాస్ ,ట్రెజరర్ గా కేసన గంగరాజు , జాయింట్ సెక్రటరీగా తోట శివకృష్ణ , ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా అత్తిలి వెంకట రమణ,పోతుల సత్య కిశోర్,మొత్తం ఏడుగురు సభ్యులు



కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ నూతన బాడీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. ధనరాజు అధికారికంగా ప్రకటించారు.ఎన్నికైన సభ్యులను రిటర్నింగ్ అధికారి అభినందిస్తూ, ప్రెస్ క్లబ్ యూనియన్ జర్నలిస్టుల ఐక్యతకు ఇది నిదర్శనమని ఈసంధర్బంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గెద్దాడ ప్రత్యూష, తదితరులు హాజరయ్యారు.

**ఐక్యతతో యూనియన్ అభివృద్ధి: అధ్యక్షులు గణపతి.**

నూతనంగా ఏర్పడిన యూనియన్ సభ్యులు సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు వీరవల్లి గణపతి పేర్కొన్నారు.ఈసంర్భంగా నూతన అధ్యక్షులు గణపతి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలక్రితం చెయ్యెత్తి జై కొట్టు అన్న రీతిలో నాడు ఏర్పడిన కాజులూరు మండల కార్యవర్గం ఏరోజు సంఘం అభివృద్ధికి పాటుపడక పోయినా కనీసం సంఘం సభ్యులతో కార్యకలాపాలు సైతం జరుపుకోవడంతో గత రెండు నెలలుగా మండలపరిదిలో పలువురు వర్కింగ్ జర్నలిస్టులతో మూడు సమావేశాలు,ఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం సమావేశాలకు హాజరైన పలువురు విలేకరులు ఒక నిర్ణయానికి వచ్చి గతవారం రోజులుగా నూతన సంఘం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.దీంతో నియమ నిబంధనలతో కూడిన చట్టబద్ద రీతిలో శనివారం రిటర్నింగ్ అధికారి ఎస్ . ధనరాజు, సమక్షంలో గవర్నర్ బాడీ సభ్యులు రెహమాన్, గంగరాజు లు ఆద్వర్యంలో కాజులూరు మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైయ్యిందని పేర్కొన్నారు.ఈసందర్బంగా నూతన కార్యవర్గాన్ని మండలపరిదిలో అదికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు అభినందించి ఈసందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసారు.

## మహిళల పాత్ర సమాజాభివృద్ధిలో కీలకం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదులగూడెం ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయిని సి. హెచ్. శ్రీదేవి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు ఎస్. హేబేలు, కె. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయినులను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ చిట్నేని విజయ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. పద్మశ్రీ, షేక్ హసీనా బేగం, అంకం వెంకటేశ్వరరావు, కొవ్వలి కోటమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ మార్గదర్శక అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. నూజివీడు సీడ్స్ లిమిటెడ్ చైర్మన్ మండవ ప్రభాకర్ రావు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సారధి ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ పి. జెస్సి ఐవన్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యా ర్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, పరీక్షల అనంతరం ఉన్నత విద్యలో అందుబాటులో ఉన్న అవకాశాల గురించి వివరించారు. పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీ ఐ, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులు, ఫ్యాషన్ డిజైనింగ్, పారామెడికల్ వంటి విభిన్న రంగాల్లో విద్య ను కొనసాగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.మండవ ఫౌండేషన్ పి-4 కోఆర్డినేటర్ బి. సుబ్బారావు మాట్లాడు తూ ప్రభుత్వం పి-4 పథకం ద్వారా పేద వర్గాలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వినియోగిం చుకుని విద్యార్థులు విద్యలో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు పి. పుష్పలత, ఇన్‌చార్జ్ హెచ్ఎం బి.వి.ఎస్. లక్ష్మి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఎక్స్ ఆఫీషియో సభ్యుడు జె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణకు పూలతోట లీజుకు తీసుకున్న వేదశాస్త్ర పాఠశాల

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలోని వేదశాస్త్ర పాఠశాలలో ఉన్న గోవుల సంరక్షణ కోసం ఇటీవల దేవస్థానం పరిధిలోని పూలతోటను లీజుకు తీసుకున్నట్లు కార్యదర్శి సూరి శర్మ తెలిపారు. ఆగిరిపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం తాలూకా వేదశాస్త్ర పాఠశాల పడమర వైపున ఉన్న పూలతోటను దేవదాయ శాఖ కమిషనర్ నిర్ణయించిన మొత్తాన్ని దేవస్థానానికి చెల్లిం చి లీజుకు తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ స్థలాన్ని గోవులకు పచ్చ మేత సాగు చేయడం, అలా గే గోవులు స్వేచ్ఛగా తిరగడానికి ఉపయోగించనున్నట్లు తెలిపారు. భద్రతా దృష్ట్యా చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడంతో సుమారు ఆరు అడుగుల ఎత్తుతో రాళ్లతో ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అదే విధంగా ఉత్తర దిశలో ప్రధాన గేటు నిర్మాణం చేపట్టడంతో పాటు, శిధిలావస్థలో ఉన్న నీటి బావిని మరమ్మత్తు చేయించి రహదారి సదుపాయాన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం గోవులకు పచ్చ గడ్డి సాగు చేసి కోసి వేస్తున్నామని, గోవులు పచ్చ గడ్డిని తింటున్న దృశ్యాలు అక్కడ కనిపిస్తున్నాయని చెప్పారు.దేవస్థానం పూలతోటను లీజుకు తీసుకోవడం కేవలం గోవుల సంరక్షణ కోసమేనని కార్యదర్శి సూరి శర్మ స్పష్టం చేశారు.

## రావులపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పల్లి మంగాదేవి

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాద పూర్వకంగా కలిసిన భీమరావు దంపతులు.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



రావులపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు నూతన చైర్మన్‌గా నియమితులైన పల్లి మంగాదేవి భీమరావు దంపతులు శనివారం వాడపాలెంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లి మంగాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకునే విధంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు మరింత మెరుగైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రావులపాలెం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మండలం నుండి ఎన్.ఎం.ఎం ఎస్ 5 విద్యార్థులు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



వేగేశ్వరపురం ప్రభుత్వ పాఠశాల నుండి ఎన్.ఎం.ఎం ఎస్ ఎక్జామ్స్ వ్రాసిన వారిలో ఇద్దరు ప్రభుత్వ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారని ఎం.ఈ.ఓ బాలామణి వెల్లడించారు.దొండా జయంతి వెంకటేష్, అంకేం జయసాయి ప్రణీత్ పోసి అనే ఇద్దరు విద్యార్థులు, పెద్దేవం జి.ఎస్.రావు ఉన్నత పాఠశాల విద్యార్థులు యండపల్లి శివరామ కృష్ణ, బాసిన యువ కిరణ్, జొన్నకుటి అభిషేక్ లు ఎంపికయ్యారని వీరందరికి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి 12 వేలు చొప్పున 48 వేల రూపాయలు స్కాలర్ అందుతుందని ఆమె తెలిపారు.

# సమయపాలన పాటించాలి.. భోజనం నాణ్యతగా ఉండాలి

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- నగరంలోని గుత్తి రోడ్డులోనున్న అన్నక్యాంటీన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- అన్నక్యాంటీన్ సేవలపై ప్రజలతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులోనున్న (నీరుగంటివీధి) అన్నక్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. శనివారం ఉదయం అన్నక్యాంటీన్ ను తనిఖీ సేవలపై ప్రజలతో, అక్కడ పనిచేసే సిబ్బందితో నేరుగా మాట్లాడి జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతగా భోజనం అందిస్తున్నారా, సమయపాలన ఎలా ఉంది, వేళకు తీస్తున్నారా, తదితర వివరాలు ఆరా తీశారు. అన్నక్యాంటీన్ సేవలు బాగున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌంటర్ లో రిజిస్ట్రేషన్ ప్రాసెస్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ లో వ్యాలీడ్ మొబైల్ నంబర్ లు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా ఉండాలని, దాని ద్వారా ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ తీసుకుంటుందన్నారు. వ్యాలీడ్ మొబైల్ నంబర్ లు ఇచ్చేలా అవగాహన కోసం ప్రాంగణంలో ఒక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అన్నక్యాంటీన్ సమయపాలన పాటించాలని, భోజనం బాగా నాణ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, డిఈ సత్యనారాయణ, ఎంహెచ్ఓ నరసింహులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సిబ్బంది, అన్నక్యాంటీన్ లీగల్ అడ్వైజరి టీం, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలి

**బిజెపి శింగనమలన నియోజకవర్గ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి.**



ప్రజాభూమి, పుట్లూరు.

బారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం, శింగనమల నియోజకవర్గం ఇ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి పత్రిక ముఖంగా వినతి.మన భారత దేశములో ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, 17వ శతాబ్దపు మొఘలుల పాలిట సింహస్వప్నం . ఆయన కేవలం రాజు మాత్రమే కాదు, సనాతన ధర్మాన్ని కాపాడటానికి జన్మించిన యుగపురుషుడిగా ప్రసిద్ధ గాంచాడు.

ఆయన జననం, బాల్యం (1630) : ఫిబ్రవరి 19న పూణే సమీపంలోని శివనేరి కోటలో జననం . తల్లి జీజాబాయి ధైర్యం, దేశభక్తి నేర్పితే, తండ్రి షాజీ భోంస్లే . చిన్నతనంలోనే రామాయణ, మహాభారతాలు అధ్యయనం

స్వరాజ్య స్థాపన (1645–1674) : 16 ఏళ్ల వయసులో తోరణ దుర్గాన్ని స్వాధీనం చేసుకుని తొలి అడుగు . గెరిల్లా యుద్ధ (గనిమి కావా) నైపుణ్యంతో బీజాపూర్, మొఘల్ సైన్యాలను ఎదుర్కొన్నారు . 1674 జూన్ 6న రాయ్గఢ్ కోటలో ఛత్రపతిగా పట్టాభిషేకం

సుగుణాల సమ్మేళనం : అఫ్జల్ఖాన్ వధ (బుద్ధి, సాహసం), ఆగ్రా నుండి పారిపోవడం (సాహసం) వంటి సంఘటనలు ప్రసిద్ధం . స్త్రీల పట్ల గౌరవం, మత సహనం, ప్రజల పట్ల కరుణ కలిగిన పాలకుడు

గురుత్వాకర్షణ : తల్లి జీజాబాయి తొలి గురువు . ఆధ్యాత్మిక గురువు సమర్థ రామదాసు ప్రభావం అపారం. శివాజీ మహారాజ్ ఒక గొప్ప యోధుడు, దూరదృష్టి గల పాలకుడు, ధర్మరక్షకుడు. ఆయన జీవితం మనకు ధైర్యం, నాయకత్వం, సమర్థవంతమైన పాలన గురించి నేర్పిస్తుంది. ఆయన హిందూ ధర్మాన్ని సంరక్షించిన పోరాట యోధుడు కావున ఆయన విగ్రహాలు దేశములో ఉన్న అన్ని రాష్ట్రాలలోఉన్న అన్ని మండల కేంద్రంలలో విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి గారికి మా వినతి.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వి చెన్నారెడ్డి,రామనాథ రెడ్డి,నాగప్ప,మధుసూదన్ రెడ్డి,ఉత్తమ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# పాంచజన్య శ్రీనివాసులుకు డాక్టరేట్

## -సామాజిక సేవకు ప్రదానం -అభినందనల వెల్లువ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాల అధినేత పి.ఎస్. శ్రీనివాసులు అంతర్జాతీయ స్థాయిలో గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. జర్మనీకి చెందిన సంస్కృత ప్రాచీన యోగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేసినట్లు విశ్వవిద్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్లో పాల్గొన్న పి.ఎస్. శ్రీనివాసులు సర్టిఫికెట్ను కూడా అందుకున్నారు. విద్య, సేవా కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, విద్యావేత్తలు మరియు విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టరేట్ అందుకోవడం పట్ల పి.ఎస్. శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. శ్రీనివాసులు డాక్టరేట్ అందుకోవడం పట్ల పాంచజన్య పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, పట్టణానికి చెందిన సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలి

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళలు ధైర్యంగా ముందుకెళ్లి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మండల న్యాయ సేవ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జితోపాటు రెండవ తరగతి మెజిస్ట్రేట్ రమాదేవి కేక్ కట్ చేసి మహిళా న్యాయస్థాన ఉద్యోగులు, మహిళా న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళలందరూ కలిసి ప్రత్యేకంగా ఇలాంటి వేడుకలను జరుపుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా ధైర్యంగా ముందుకు వచ్చి వాటి పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం అంతరిక్ష పయనంతో మొదలుకొని మహిళలు ఎన్నో విజయాల సాధిస్తున్నారని, గొప్ప మహిళలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత ఆశయాలతో ముందుకెళ్లాలన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఇందుకోసం పట్టుదల, అంకితభావం, అకుంఠిత దీక్షతో కృషి చేయాలన్నారు. ఎంతోమంది మహిళలు ఓవైపు కుటుంబాలను చక్కదిద్దుకుంటూ మరోవైపు సమాజాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుధాకర్, సూపరింటెండెంట్లు ఉగ్రప్ప, ఉమాదేవి, న్యాయవాదులు కళావతి, సంతోషికుమారి, దివ్య, పవిత్ర, ఆశ లతో పాటు ఆయా న్యాయస్థానాల మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమా ఆర్యకు వైద్యో నారాయణ హరి పురస్కారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన సామాజిక సేవకురాలు, వైదేహి సంస్థ ప్రతినిధి ఉమా ఆర్యకు వైద్యో నారాయణ హరి పురస్కారాన్ని శనివారం ప్రధానం చేశారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వైదేహి ఉమెన్, చైల్డ్ ఫౌండేషన్ డాక్టర్ ఉమాఆర్య సంస్థ సహకారంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా ఆర్యకు బాలాజీ మనోహర్, అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, లైఫ్ వరల్డ్ ఛారిటీ ఉదయ్ కుమార్, సయ్యద్ ఉబెదుల్లా, హుసేన్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఏ. శ్రీనివాసులు ఉమా ఆర్యకు వైద్యో నారాయణ హరి పురస్కారం, భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బెంగళూరు నగరంలో వేలాది మంది బాధితులకు హాస్పిటల్ దగ్గర ప్రతిరోజు ఉచిత భోజనంతో పాటు వందలాది ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజాసేవ చేస్తున్న సామాజిక సేవకురాలు డాక్టర్ ఉమా ఆర్య కు దుశ్శాలువతో సత్కరించి పురస్కారం అందజేసి గౌరవించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన శివ, దళిత యువ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు -మోడల్ కాలనీలో కార్డెన్ సెర్చ్

## -భారీగా పోలీసుల సోదాలు -నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని వాహనాల స్వాధీనం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

నేరాల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హిందూపురం డిఎస్పీ కెవి మహేష్ పేర్కొన్నారు. నేరాలను అరికట్టడం, మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా హిందూపురంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఆపరేషన్ వజ్ర ప్రవహార్ లో భాగంగా శనివారం తెల్లవారుజాము నుండి హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోడల్ కాలనీలో సోదాలు చేపట్టారు. డీఎస్పీ కేవీ మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు సహా మొత్తం 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి ముఖ్యంగా రౌడీ షీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. సోదాల సందర్భంగా నెంబర్ ప్లేట్లు, సరైన రికార్డులు లేని వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 55 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక కారును పోలీసులు సీజ్ చేశారు. వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఉంచి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు చూపని వారిపై సి.ఆర్.పి.సి 102 ప్రకారం కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు హెచ్చరికలు జారీ చేసిన అనంతరం డీఎస్పీ కేవీ మహేష్ గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన సమస్యలు ఎదురవుతాయని వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని డీఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్లో డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు వంటి ఆధునిక పరికరాలను వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. పాత నేరస్తుల వివరాలను సేకరించి రౌడీ షీటర్లు, అనుమానితులైన వ్యక్తులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. అలాగే రౌడీయిజం చేసే వారి కుటుంబ సభ్యులు వారిపై నిఘా ఉంచి సత్ప్రవర్తన మార్గంలో నడిపించాలని డీఎస్పీ సూచించారు. మోడల్ కాలనీ యువతతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్, ఎస్సైలు శ్రీధర్, మునీర్ అహ్మద్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖరీదైన వైద్యం ఉచితంగా అందించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హిందూపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో వైదేహి ఉమెన్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ చే స్థానిక ఐఎంఏ హాలులో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ పరీక్షలు, గైనకాలజీ, చక్కెర పరీక్షలు, శిశు వైద్యం, దంత వైద్యం ఉచితంగా అందించే సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, మెట్రో నగరాలు అతీతంగా నాణ్యమైన ఆరోగ్య సేవలను వైదేహి ఉమెన్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ అందించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిరుపేద మహిళలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్పొరేట్ సంస్థలలో మాత్రం లభించే పరీక్షల సైతం ఉచితంగా అందించడం వీరికి సేవకు దర్పణం పడుతోందని ప్రశంసించారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని, మహిళా ఆరోగ్య పరిరక్షణ అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యురాలు ఉమా ఆర్య, డాక్టర్లు వెంకటరమణ, నరసింహారెడ్డి , లోకేంద్రనాథ్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, గిరీష్, నాయకులు బాలాజీ, మనోహర్, దుర్గా నవీన్, ఆదిల్ పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్లో మహిళా వ్యాపారుల ప్రొడక్ట్ ఎక్స్పో ను ప్రారంభిస్తున్న: ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూ అనంతపురం ప్రాంగణంలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం స్పోక్ "విమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ప్రోడక్ట్ ఎక్స్ పో 2026" శనివారం ప్రారంభమైంది, రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్పో ద్వారా మహిళా వ్యాపారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునే వేదికను కల్పించడం, మహిళా ఆధ్వర్యంలోని వ్యాపారాలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా వ్యాపారులను ప్రోత్సహించే దిశగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తీసుకున్న ఈ కార్యక్రమం అభినందనీయమని




తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడం ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు ఎంతో దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. జేఎన్టీయూ అనంతపురం వైస్ చాన్సలర్ హెచ్, సుదర్శన్ రావు కూడా ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మహిళలు, విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనలను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు మల్లకలవ శ్రీలత కూడా కార్యక్రమంలో పాల్గొని మహిళా వ్యాపారులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని, కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇతర ముఖ్య అతిథులుగా డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అనురాధ, రుడ్సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ ఎక్స్ పోలో మహిళా వ్యాపారులు తయారు చేసిన హ్యాండ్మేడ్ కళాకారుల ఉత్పత్తులు, ఫ్యాషన్ జ్యువెలరీ వస్తువులు, పర్యావరణ హిత ఉత్పత్తులు, ఇంటివద్ద తయారుచేసిన ఆహార పదార్థాలు, స్టార్టప్ వినూత్న ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. విద్యార్థులు, అధ్యాపకులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్టాళ్లను సందర్శిస్తూ మహిళా వ్యాపారులను ప్రోత్సహించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, స్టార్టప్లు, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్టప్ ఇన్క్యుబేషన్ కార్యక్రమాలు, మెంటరింగ్ సెషన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, వివిధ ఇన్నోవేషన్ కార్యక్రమాల ద్వారా యువత, విద్యార్థులు, మహిళా వ్యాపారులను ప్రోత్సహిస్తూ వస్తోంది. ఎక్స్పో మొదటి రోజు సందర్శకుల నుండి మంచి స్పందన లభించగా, ఈ కార్యక్రమం రేపు కూడా కొనసాగనుంది. మహిళా వ్యాపారులు రూపొందించిన వివిధ ఉత్పత్తులను సందర్శించి కొనుగోలు చేసే అవకాశం ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## కుశాల్ క్లినిక్ లో మహిళా దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట కుశాల్ క్లినిక్ లో శనివార అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనూరాధ, సంతేబిదనూరు కార్యదర్శి పుష్పావతి, విప్రో ప్లాంట్ హెచ్.ఆర్ వరప్రసాద్, డాక్టర్ సల్మా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, పిల్లలు పెంచే విధానం తల్లులుగా మన బాధ్యత ఎంతో ఉందన్నారు. మరి ముఖ్యంగా ఆడపిల్లలు పోషకహార లోపం లేకుండా చూసుకోవాల్సి అవసరం ఉందన్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లి వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆడవాళ్లకు వచ్చే సమస్యల్లో ఈ మధ్యకాలంలో ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, బయటకు వెళ్లేటప్పుడు బుట్టలను అలవాటు చేసుకోవాలని కోరారు. ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. అన్ని రంగాల్లో ఆడవారు ముందుకు వెళ్లారని, సునీత విల్లియమ్స్, ద్రౌపది ముర్మూ గుర్తు చేస్తూ సంస్థనైనా దేశాన్నైనా ముందుకు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలంటే మహిళలు ప్రధాన పాత్ర వహిస్తారని కొనియాడారు. మహిళలు గృహిణిగా పిల్లల బాధ్యతలు కుటుంబ బాధ్యతనే కాకుండా ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కుశాల్ మిత్ర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యంపై విద్యార్థినుల సందేశం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళల విద్యా హక్కులు, సమానత్వం కోసం పోరాడిన మహనీయుల జీవితాన్ని గుర్తు చేస్తూ విద్యార్థినులు ప్రదర్శించిన స్కిట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హిందూపురం మండలం బసవనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే జీవితం ఆధారంగా స్కిట్ ప్రదర్శించారు. మహిళల చైతన్యం, సమాజంలో వారి పాత్ర గురించి ఫాతిమా షేక్ పాత్రలో సంభాషణలు చేస్తూ సమాజానికి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. విద్యార్థినుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుని మహిళల సాధికారతపై అవగాహన కల్పించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.హెచ్. రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గైడ్ టీచర్ బి. యాస్మిన్ విద్యార్థినులకు మార్గదర్శకత్వం వహించారు. ఈ స్కిట్లో 7వ తరగతి విద్యార్థినులు అరిబా కె., విజయలక్ష్మి పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందిస్తూ, మహిళల విద్యాభివృద్ధి, సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉద్ధృతం

## -సిఐటియూ నాయకులు

## -రెండో రోజూ కొనసాగిన కార్మికుల దీక్షలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సిఐటియూ రాష్ట్ర మున్సిపల్ యూనియన్ కమిటీ పిలుపుమేరకు హిందూపురం మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు రెండో రోజు కూడా కొనసాగాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ దీక్షలకు సిఐటియూ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి వి.ఆర్. రాము హాజరై కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకపక్షంలో ప్రజాసంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గతంలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మున్సిపల్ కార్మికులు 17 రోజులపాటు సమ్మె నిర్వహించిన సమయంలో సమ్మె శిబిరాలకు వచ్చి మద్దతు తెలిపిన నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం నమ్మకద్రోహమని విమర్శించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా అప్పట్లో కార్మికుల పోరాటానికి మద్దతుగా వచ్చి పాల్గొన్నప్పటికీ ప్రస్తుతం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గత సమ్మె సందర్భంగా చేసిన ఒప్పందాలను అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత ఉద్ధృతంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబా, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వర్ గౌడ్, హిందూపురం మున్సిపల్ పట్టణ నాయకులు రఘు, సిఐటియూ సీనియర్ నాయకులు కల్లూరు రాజప్ప, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, మంజు, రామచంద్రతో పాటు క్లాప్ డ్రైవర్లు మారుతి, ఎం.కె. నరసింహులు, కిషోర్, వెంకటరమణ, తిప్పయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ కుటుంబం 11 సంవత్సరాల ముఖ్యమంత్రి పాలనలో కడప జిల్లాకు శూన్యం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్



ప్రజా భూమి, కడప సిటీ :

శనివారం ఉదయం కడప ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో ప్రపంచంలో ఉన్న దేశాదినే తలు పొరపాట్లు చేయడం ప్రా రంభించారు. వాళ్లు సెక్స్ రాకె ట్లోఇరుక్కుపోయారు.ఎఫ్ట్సీన్ అనే వ్యక్తి ఒక సెక్స్ బ్రోకర్ దేశ ధినేతలకు వున్న వ్యక్తిగత బ లహీనతలను ఆసరాగా చేసు కుని ఏపీస్టిన్ వారిని వాడుకు న్నాడు.ఇరాన్ దేశం దగ్గర సెక్ రాకెట్ ముఠా లిస్టు వుంది. ఆ లిస్టు భయటపడుతుందనే భయంతో ఇరానుపై బాంబు లుపడ్డాయిఅన్నారు.తలెత్తుకుని తిరగాల్సిన దేశాధినేతల తలదించుకునే రోజులు వస్తు న్నాయి.అందుకేఅధినాయకులు భయపడుతున్నారు.రానున్న రోజుల్లో ఆర్థిక మాంద్య రాబోతుంది.రూపాయి విలు వ పడిపోతుంది. అన్నీ రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నది. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ,మన్మోహన్ సిం గ్ కాలం వరకు భారతదేశం హుందాగా ఉన్నది.రష్యా ద గ్గర చమురు కొనుగోలుకు నెల రోజుల గడువు విధించడం ప రిశీలిస్తే ఎన్డీఏ ప్రభుత్వ ట్రంప్ కి,ఎంతలా సరెండర్ అయ్యిందో తెలుస్తది.నితీష్ కుమార్ బలిజ/ కాపు కులానికి చెంది న వ్యక్తి బిజెపి ప్రభుత్వానికి లొంగిపోయాడు.బిజెపి ఉత్త రప్రదేశ్ను ఎట్లా కభలించిందో బిహార్ ను కూడా అట్లాగే మి శీగేయబోతది.నా మిత్రుడు చంద్రబాబు నాయుడు సంవ త్సర కాలం కంటే ఎక్కువ రో జులు ముఖ్యమంత్రిగా ఉంటా డనే నమ్మకం నాకైతే లేదు. నితీష్ ను మింగినట్లే చంద్రబా బును కూడా బిజెపి నింగబోత ది.! ఏపీ ముఖ్యమంత్రి ఎవరు అవుతారో కాలమే నిర్ణయిస్తది.వైయస్ కుటుంబం 11 ఏళ్ళు ముఖ్యమంత్రి పదవి అనుభ వించింది.తిరుపతి నుంచి,క డప వరకు ప్రయాణం చేస్తుం టే ఎటువంటి అభివృద్ధి నాకై తే కనపడలేదు.ఒక చిన్న కు టుంబంలో పుట్టిన నా మిత్రు డు చంద్రబాబు నాయుడు,క రుణానిధి కుమారుడు కంటే, కోటీశ్వరుడు,బిలీనియర్ అ య్యాడు.వైఎస్ కుటుంబం కూడా ఒక చిన్న కుటుంబంలో పుట్టింది. వైయస్ జగన్ మాజీ ముఖ్యమంత్రులే కాదు, ముఖ్ మంత్రులందరిలో కంటే అత్య శీత సంపన్నుడు అయ్యాడు. కడప ఎమ్మెల్యే రోడ్డు వేసుకు నేదానికి ఒక కోటి రూపాయ లు చేయలేకపోతున్నారు.అమరావతిలో కర్రతుమ్మ చెట్టు కొట్టే దానికి,1000/ కోట్లు రూ పాయలు ఖర్చు చేస్తారు.కడ ప రోడ్డుకు కోటీ రూపాయలు ఇవ్వలేరా?అని ముఖ్యమంత్రి ని చింతామోహన్ ప్రశ్నించారు. రాయచోటిని కాంగ్రెస్ పార్టీ అ ధికారంలోకి రాగానే జిల్లా కేశీ ద్రం చేస్తామన్నారు.అలాగే ఉ మ్మడి రాయలసీమ జిల్లాల్లో లక్ష మంది నిరుద్యోగులకు ఉ ద్యోగాలు ఇస్తామని చింతా మోహన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాశీగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం పై ర్యాలీ

## - డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె నాగరాజు





ప్రజా భూమి, కడప సిటీ :

శనివారం ఉదయం జిల్లా వై ద్య ఆరోగ్య శాఖ అధికారి డా క్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నుండి ఐటిఐ సర్కిల్ వరకు అంతర్జాతీయ మహిళా దినో త్సవంపై ర్యాలీ నిర్వహించినా రు.ఈ ర్యాలీలో స్త్రీని గౌరవించే సమాజమే –నిజమైన సమాజ మని,విద్య అవకాశాలు మహి ళలకు పంచుదాం, అభివృద్ధిని పొందుదాం,లింగ సమానత్వం సమాజానికి సౌభాగ్యం, మహి ళలు బలపడితేనే దేశం బలో పేతం అవుతుంది అనే నినాద లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్య ఆరో గ్యశాఖ కార్యాలయం నందు మహిళా దినోత్సవంపై సమా వేశం ఏర్పాటు చేసి మహిళల శీదరూ పురుషులతో సమాన మేనని మహిళా అభివృద్ధి దే శాభివృద్ధి అని,మహిళలు కు టుంబ సభ్యుల ఆరోగ్యంతో పాటు తమ ఆరోగ్యాన్ని కూ డాకాపాడుకోవాలని,క్యాన్సర్, షుగర్,బిపి నుండి రక్షించుకో వాలని డాక్టర్ నాగరాజు తెలి పారు.ఈ సమావేశంలో మహి ళలు తమ రంగంలో అభివృద్ధి ని సాధించిన వారికి ,డాక్టర్ రే ఖరావు రిమ్స్,డాక్టర్ వి గీత డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జమ్మలమడుగు డివిజన్,డా క్టర్ రబ్బాని రిమ్స్ ,డాక్టర్ శ్రీదే వి,డాక్టర్ సుమధుర,డాక్టర్ అ నూష,డాక్టర్ అనిత,డాక్టర్ న శీదిత,భారతి డెమో, మనోర మ డి ఎం ఓ,రమణమ్మ హెచ్. ఈ. ఈ. ఓ కార్యాలయంలోని వివిధ విభాగాల మహిళలంద రినీ శాలువాలతో, మీ అమెాం టులతోసత్కరించారు. ఈసమావేశంలో విజయ భాస్కర్, అడ్మిన్ స్ట్రేటివ్ ఆఫీసర్,అపీ సు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# ఉత్తమ పాఠశాలగా నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల

## - కరస్పాండెంట్ నారాయణ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 2025--26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన బెస్ట్ స్కూల్ అవార్డును అందుకుందని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. భారతదేశంలో ప్రముఖ స్కూల్ సెర్చ్ ప్లాట్‌ఫారమ్ అయిన ఎడ్యు కనెక్టిన్ సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన బెస్ట్ స్కూల్ అవార్డు పోటీలో వేలాది పాఠశాలలు పాల్గొన్నాయి. డిసెంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు జరిగిన ఎంపిక ప్రక్రియలో 2 లక్షలకు పైగా తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను నమోదు చేశారు. వైఎస్సార్ కడప జిల్లాలోని 4,023 పాఠశాలలను పరిశీలించగా వేంపల్లి నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అగ్రస్థానంలో నిలిచి ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులను పలువురు అభినందించారు.

# వికసిత్ భారత్ యువత పార్లమెంట్ పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి, వేంపల్లె

జాతీయ యువజన కేంద్రం ఆధ్వర్యంలో కడపలో నిర్వహించిన వికసిత్ భారత్ యువత పార్లమెంట్--2026 జిల్లా స్థాయి పోటీల్లో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో దస్తగిరి బాష ప్రథమ స్థానం సాధించి రూ.3 వేల నగదు బహుమతి అందుకోగా, కంభగిరి స్వామి ద్వితీయ స్థానం సాధించి రూ.2 వేల బహుమతి పొందారు. అలాగే లక్ష్మి సిందూర, వెన్నెల, జయంత్, నజీర్ అహ్మద్, పంచెటి సంధ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు "అత్యవసర పరిస్థితి 50 సంవత్సరాలు -- భారత ప్రజాస్వామ్యానికి నేర్పిన పాఠాలు" అనే అంశంపై పార్లమెంట్ తరహాలో తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ పోటీలకు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఉన్నత విద్య, పోటీ పరీక్షల విభాగ అధికారి డా. డి. కోనప్ప పర్యవేక్షణలో హాజరయ్యారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకాడమిక్ రమేష్ కైలాస్, అసోసియేట్ డీన్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన




ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న డాక్టర్ శరణ్య ఆసుపత్రిలో శని వారం కిమ్స్ సవేరా అనంతపురం వారి ఆధ్వర్యం లో ఉచిత కాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఒక్కొకటి 3000 రూపాయలు విలువ గల 170 పాప్ స్మెయర్ (గర్భసంచి కాన్సర్ ) ఒక్కొక్కటి 3500



రూపాయలు విలువ గల 170 మవ్మొగ్రఫీ (రొమ్ము కాన్సర్ ) పరీక్షలు 200 పైగా అల్ట్రాసౌండ్ , చెస్ట్ ఎక్స్ రే పరీక్షలు రక్త పరీక్షలు పూర్తిగా ఉచితం నిర్వహించారు. డాక్టర్లు పేషంట్ల రిపోర్ట్స్ పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ శరణ్య రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్యాంపు మునుపెన్నడు పులివెందుల లో జరపలేదన్నారు.ప్రజలు ఈ అవకాశం వినియోగించు కున్నందుకు సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. అనంతరం డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇంకా ఇటువంటి ఉచిత క్యాంప్స్ ఇంకా జరిపేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి



ప్రజాభూమి,పులివెందుల

వసతి గృహం లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించి,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అంకాలమ్మ పేట లో ఉన్న ప్రభుత్వ వెల్ఫేర్ బాలుర ( ఎస్సీ ) హాస్టల్-3 ను జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా హాస్టల్లోని రికార్డులను పరిశీలించి, హాస్టల్లోని వసతుల గురించి విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ప్రశ్నించారు. అనంతరం భోజనం నాణ్యతను తనిఖీ చేపట్టారు. హాస్టల్ గదులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందించిన పౌష్టిక ఆహారం వసతులను సద్విని యోగం చేసుకొని విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాల ని వార్డెన్ కు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకట రవీంద్ర, ప్రభాకర్, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఆపరేషన్ వజ్రప్రహార్

## మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా నేరాలను అరికట్టడమే లక్ష్యం - డ్రోన్ కెమెరాతో తనిఖీలు





ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యం గా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు డి. ఎస్. పి మురళి నాయక్ తెలిపారు. శనివారం మాదక ద్రవ్యాల నియంత్రణ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ నచికే విశ్వనాథ్ ఆదేశాల మేరకు పట్టణంలోని నగిరిగుట్టలో డి. ఎస్. పి మురళి నాయక్, రూరల్ సీఐ సీతారామిరెడ్డి, ట్రాఫిక్ సిఐ శాంతి లాల్, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలతో కలిసి మెగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక టీం పోలీసులు సంయుక్తంగా డ్రోన్ కెమెరా సహాయంతో తెల్లవారుజాము నుంచి ఈ కార్డన్ సెర్చ్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ ప్రజలు డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువతను ప్రభావితం చేస్తున్న గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తనిఖీలలో దాదాపు సరియైన రికార్డు లేని 45 ద్విచక్ర వాహనా లు రెండు ఆటోలను స్వాధీనపరుచుకున్నామని ఆయన తెలిపారు. అలాగే మాదక ద్రవ్యాలు వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు అద్దె గృహాలు,విద్యార్థుల వసతిగృహా లు,పీజీ నివాసాలు, తదితర 500 గృహాలలో తనిఖీలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించామని అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

**జగనన్న కాలనీలో ఒప్పందం ప్రకారం గృహాలు నిర్మించలేదని రాక్రిట్ సంస్థపై కేసు నమోదు**

గత ప్రభుత్వం లో జగనన్న కాలనీలో ఒప్పందం ప్రకారం గృహాలు నిర్మించకుండా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని జిల్లా హౌసింగ్ అధికారి రాజారత్నం ఫిర్యాదు మేరకు రాక్రిట్ సంస్థపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి మురళి నాయక్ తెలి పారు. గత ప్రభుత్వంలో రాక్రిట్ సంస్థకు జగనన్న కాలనీలో 4912 గృహాలు రెండు సంవత్సరాలలోపు నిర్మించేందుకు ప్రభుత్వం ఒప్పందం ఇవ్వడం జరి గిం దన్నారు. రాక్రిట్ సంస్థ గృహాలు నిర్మించకపోగా ప్రభుత్వ నిధులు, ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిర్మా ణ సామాగ్రి తో పాటు ప్రజల నుంచి నిర్మాణాలు చేపట్టేందుకు 35 వేల రూపాయలు వసూలు చేశారని, ఆ నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణతో కేసు నమోదు విచారణ ముమ్మరం గా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# మాధవరం-1 లో దొంగల బీభత్సం



చేనేత కార్మికుని ఇంట్లో నగదు, వెండి అపహరణ

ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలో 12వ నెంబర్ రోడ్డులో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. స్థానిక చేనేత కార్మికుడు శ్రీరాందాసు చిన్న వెంకటసుబ్బయ్య ఇంట్లో ఇచొరబడిన దుండగులు నగదు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లారు. బాధితుడు చిన్న వెంకటసుబ్బయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి అనంతపురం వెళ్లారు. శనివారం వారు తిరిగి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లు గుర్తించి షాక్‌కు గురయ్యారు. బయట గేటు తాళం వేసినది వేసినట్లు ఉన్నప్పటికి ప్రహరీగోడ దూకి లోపలికి ప్రవేశించిన దొంగలు మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టి బీభత్సం సృష్టించారు. బీరువాల్లోని బట్టలు, వస్తువులను చిందరవందర చేసిన దొంగలు, మగ్గంపై తెచ్చి (పట్టుబడి) దాచుకున్న రూ. 15,000 నగదును దోచుకెళ్లారు. వీటితో పాటు సుమారు 150 గ్రాముల వెండి వడ్డాణం కూడా అపహరణకు గురైందని బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న సిద్దవటం ఎస్సై హారిక వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ దొంగతనంతో స్థానిక గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు వారాలుగా నిలిచిన ఉపాధి హామీ వేతనాలు -కూలీల ఆవేదన



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని ముమ్మడిగుంటపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు గత ఆరు వారాలుగా వేతనాల చెల్లింపులు నిలిచిపోయాయి. శనివారం కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, కూలి డబ్బులు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. అలాగే పని దినాలను మరో 15 రోజులు పెంచి ఆదుకోవాలని కోరారు. ఈ విషయమై ఏపీఓ నరసింహులు స్పందిస్తూ, బడ్జెట్ విడుదలైన వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలన్నీ చెల్లిస్తామని, కూలీలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరణ ఇచ్చారు.

# సిద్దవటంలో ప్రభుత్వ భూమి కబ్జా

## కంచెను తొలగించిన రెవెన్యూ అధికారులు



ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మండలం జంగాలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 207లో గల కొండ పరంబోకు ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి కంచె వేశారు. తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు ఆదేశాల మేరకు శనివారం రెవెన్యూ యంత్రాంగం ఆ కంచెను తొలగించి భూమిని స్వాధీనం చేసుకుంది. ఈ సందర్భంగా వీఆర్వో కేశవులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు వెంకటపతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ లైన్ మెన్ దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ ఈ ప్రసాద్ రెడ్డి




ప్రజాభూమి,పులివెందుల

పులివెందులపట్టణంలోని స్థానిక కరెంట్ కార్యాల యం ఆవరణ లో ఉన్న విద్యుత్తు ప్రజా కళావేదిక లో శనివారం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సమస్త ఏపీ ఎస్పీడీసీఎల్ జాతీయ లైన్మెన్ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ ఈ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఫీల్డ్ లో లైన్మెన్లు నిరంత రం అహర్నిశలు కష్టపడుతూ 24 గంటలు స్వచ్ఛ మైన కరెంటును ప్రజలకు అందించడం జరుగుతుం దన్నారు. ప్రతి ఒక్క లైన్మెన్ కూడా విధులు నిర్వ హించేటప్పుడు కచ్చితంగా సేఫ్టీ పరికరాలు ఉప యోగించుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఆయన తెలిపారు.ఎల్ సి తీసుకున్నప్పుడు ఒకటికి రెండుసార్లు ఫీడర్ చెక్ చేసుకుని సప్లై ఉన్నదా లేదా అని సమాచారం తెలిసిన తర్వాతే పోల్ ఎక్కి పనిచేయాలని ఈనియమా న్ని కచ్చితంగా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. అనంతరం పులివెందుల డివిజన్ సంబంధించి 2026 సంవ త్సరం బెస్ట్ లైన్మెన్లుగా ఆనంద్ రెడ్డి, బాబావల్లి, బాల నరసింహులు, వేణుగోపాల్ లకు ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ గురు మోహన్ రెడ్డి, ఏడి సుధాకర్ రెడ్డి, ఏఈలు రమేష్ రెడ్డి, రమేష్ , వేణుగోపాల్, సబ్ ఇంజనీర్లు, లైనింగ్, ఇన్స్పెక్టర్లు ,లైన్మెన్లు, ఏఎల్ఎం, జేఎల్ఎం లో, ఈఆర్ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ జెఎసి పులివెందుల తాలూకా కో కన్వీనర్ గా కాయపాటి రామాంజనేయులు

ప్రజాభూమి,పులివెందుల



ఇటీవల పులివెందులలో జరిగిన ఉద్యోగ,ఉపాధ్యా య ,కార్మిక ,పెన్షనర్ల సంఘం ఏపీ జెఎసి సమావే శంలో పులివెందుల తాలూకా కో కన్వీనర్ గా యుటిఎఫ్ నాయకుడు కాయపాటి రామాంజనేయులును ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ఏపీ జెఎసి పులివెందుల తాలూకా చైర్మన్ గజ్జల జగన్నాథ్ రెడ్డిని కలసి దుశ్యాలువతో, పూలహారాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ సందర్భంగా కాయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా యుటిఎఫ్ సంఘంలో పులివెందుల ప్రాంతీయ కన్వీనర్ గా ఉంటూ చేసిన పలు సేవా కార్యక్రమాలు , ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నా ఉద్యమ పోరాట స్ఫూర్తిని గుర్తించి నన్ను ఏపీ జెఎసి పులివెందుల తాలూకా కో కన్వీనర్ గా ఎన్నుకోవ డం సంతోషంగా ఉందని తెలిపారు. ఇది నాకు ఏపీ యుటిఎఫ్ అదేవిధంగా ఏపీ జేఏసీ పట్ల ఉన్న గౌరవాన్ని పెంచుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల సమస్యల పట్ల పోరాడే బాధ్యతను మరింత పెంచిందని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో పులివెందుల ప్రాంత యూటీఎఫ్ నాయకు లు రమేష్ బాబు, శ్రీనివాసరెడ్డి, వెంకటకృష్ణ, కంబటి రవీంద్ర, ఎర్ర గొర్ల ఆంజనేయులు, గంగాధర ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 08 మార్చి 2025


# తిరుచానూరుపై టీటీడీకి చిన్న చూపు

### ట్రాఫిక్ సమస్యలతో అవస్తలు పడుతున్న భక్తులు స్థానికులు

### భక్తుల ద్వారా స్థానికులకు,పంచాయతీకి,టీటీడీకి ఆదాయం కావాలి,కానీ వారి భద్రత,పవిత్రత అవసరంలేదా?

ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.

కనీస సౌకర్యాలు లేవు,బస్టాండ్ లేదు, పార్కింగ్ స్థలం లేదు.అన్ని రోడ్లపై ఏకైక మార్గం పంచాయతీ టెండర్ రద్దు చేసి, ఉచిత పార్కింగ్ కల్పించాలని డిమాండ్ తిరుమల తరువాత అంత అత్యంత ప్రాశస్త్యం కలిగిన శ్రీవారి దేవేరి కొలువైన తిరుచానూరుపై టీటీడీ చిన్న చూపు చూస్తుందని భక్తులు,స్థానికులు,హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తున్నారు.అందుకు తగిన సౌకర్యాలు, సంస్కరణలు చేపట్టక తిరుచానూరు అమ్మవారి ఆలయం టీటీడీకి సంబడం లేనట్టు వ్యవహరిస్తుంది.కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు, విశ్రాంతి మండపం ,,బస్టాండు కూడా లేదంటే ఆలోచించండి.మారుమూల పల్లెల్లో కూడా బస్టాండ్ ఉంది.కానీ తిరుచానూరు మేజర్ పంచాయతీలో కోట్లలో ఆదాయం ఉన్నా..మరుగుదొడ్లు ఉండవు.పార్కింగ్ స్థలాలు ఉండవు.నడి రోడ్లపైనే అన్ని వ్యాపారాలు చేస్తుంటారు.భక్తులు వస్తేనే కదా అందరికీ అనేక రకాలుగా ఆదాయం వస్తుంది.కానీ అమ్మవారి భక్తులంటే మాత్రం చిన్నచూపు,రోడ్డు మీద చిన్న వ్యాపారం చేసే వ్యక్తి నుంచి ఆలయంలో అధికారి వరకు ప్రతీ ఒకరికీ అమ్మవారి భక్తులంటే చులకన,బెదిరిస్తారు.ప్రశ్నిస్తే దాడులు చేస్తారు. టిటిడి నిధులు రాష్ట్రంలో ఎక్కడెక్కడో ఆలయాలు ,కళ్యాణ మండపాలు నిర్మాణాలకు ప్రభుత్వంపై వత్తిడి చేసి రాజకీయనాయకులు వారికి పేరు తెచ్చుకునేందుకు కోట్లాది రూపాయలు దుర్వినియోగం పరుస్తున్నారు.శ్రీ వారి చెంతనున్న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి ఎందుకు ఖర్చు పెట్టేందుకు,సౌకర్యాలు ,ఉచిత పార్కింగ్ కల్పించలేకపోతున్నారో ..అర్థం కావడం లేదు.ఎవరు దేనిపై స్పందించరు. మాట్లాడరు .మౌనంగా ఉంటారు.తిరుపతి చంద్రగిరి కూటమి పార్టీ నాయకులకు కనిపించడం లేదా??? టిటిడి బోర్డు సభ్యులు,టిటిడి అధికారులు,టిటిడి ఉద్యోగులకు కనిపించడం లేదా ??? ఎందుకు ఆలోచించడం లేదని పలువురు వాపోతున్నారు. ప్రతీ నిత్యం కోనేరు చుట్టూ



ప్రక్కల పార్కింగ్ ఏర్పాటు చేయడం వలన భక్తులు స్థానికులు ఎన్నో అవస్తలు పడుతున్నారు.గత కొద్ది రోజులుగా పార్కింగ్ విషయమై జరుగుతున్న పరిణామాలపై పలు పత్రికలలో ,సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్న.. ప్రత్యామ్యాయ మార్గాలు చూపాల్సిన టిటిడి పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుంది.సరైన సౌకర్యాలు లేక అమ్మవారి భక్తులు అష్టకష్టాలు పడుతున్నారు.ప్రతీ నిత్యం ఇదే అవస్థలు ఎదురవుతున్నాయి.అమ్మవారి చెంత పెళ్ళిళ్ళు చేసుకుంటే మంచిదని తమకు మంచిదని ,ఎక్కడెక్కడ నుంచో వచ్చి ఇక్కడ పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు.అందుకోసమే టిటిడి తోలప్ప గార్డెన్ లో తిరుచానూరులో పెళ్లి మండపాలు నిర్మించారు.అదే విధంగా ప్రవేటు కళ్యాణ మండపాలు అధిక సంఖ్యలో ఉన్నాయి.వీటన్నిటి ద్వారా పంచాయతీకి పలు రకాలుగా రకాలుగా ఆదాయం వస్తుంది.ఒక్క పార్కింగ్ ద్వారానే 3 నుంచి 4 కోట్ల వరకు ఆదాయం వస్తుంది.కానీ భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. పెళ్ళిళ్ళ సీజన్ తో మరింతగా ట్రాఫిక్ జామ్ అయ్యి,సమయానికి బస్టాండ్ రైల్వే స్టేషన్ వెళ్ళే వారి పరిస్తితి వర్ణనాతీతం.దీనికి పంచాయతీ కూడా తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తుంది.అమ్మవారి భక్తులు ద్వారా పంచాయతీకి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుంది.భక్తుల బాధ్యత కూడా పంచాయతీకి ఉంది.కనుక పూర్తిగా సమస్య పరిష్కారం కావాలంటే ఎక్కడ పార్కింగ్ చేసుకున్నా ఉచితం అని ఏర్పాట్లు చేయడం ఒక్కటే మార్గం అని అందరూ బావిస్తున్నారు.కనుక.టిటిడి,పంచాయతీ పార్కింగ్ రద్దు పరచకపోతే కోర్టు ద్వారా ఖచ్చితంగా రద్దు పరిచి ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించేలా చేస్తామని హిందూ సంఘాల ప్రతినిధులు హెచ్చించకలు జారీచేస్తున్నారు.గౌరవంగా ఇప్పటికైనా టిటిడి ,పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకుని తిరుచానూరు అమ్మవారి భక్తుల భద్రత,పవిత్ర కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యా ప్తంగా పోలీసులు ఏకకాలం లో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని అన్ని సబ్‌డివిజన్‌లలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలు, నివాస ప్రాంతాలు, అద్దె ఇళ్లను ప్రత్యేకంగా పరిశీలిస్తూ ప్రతి ఇంటిని సోదా చేసి అక్కడ నివసిస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అద్దెదారులు, వలస కార్మికులు మరియు ఇతరుల వివరాలను నమోదు చేసుకొని అవసరమైన సమాచారాన్ని సేకరించారు. అదేవిధంగా ప్రాంతాల్లో సంచరిస్తున్న వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు తీసుకున్నారు. వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు చట్టాలను గౌరవించడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని ప్రజలందరితో ముకుముడిగా ప్రతిజ్ఞ చేయించారు.

## శేషాద్రి నగర్ లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచేందుకు శనివారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. పాడిపేట పంచాయతీ పరిధిలోని శేషాద్రి నగర్ ప్రాంతంలో తిరుచానూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి చంద్రగిరి డివిజన్ డీఎస్పీబేతంపూడి ప్రసాద్ నేతృత్వం వహించి పోలీసు సిబ్బందితో కలిసి ప్రాంతాన్ని పూర్తిగా తనిఖీ చేశారు. ఇళ్ల పరిసరాలు, అనుమానాస్పద వ్యక్తులు, నిలిపివేసిన వాహనాలు తదితర అంశాలపై పోలీసులు సమగ్రంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని కొన్ని వాహనాలను పోలీసులు గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా గంజాయి సేవిస్తున్న ఒక వ్యక్తిని , మరియు కల్తీ మద్యం తయారు చేస్తున్న కొందరిని పోలీసులు గుర్తించినట్లు డీఎస్పీ బేతంపూడి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్డెన్ సర్చ్ కార్యక్రమంలో 5 గురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 10 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో నేరాలను నివారించడం, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం లక్ష్యంగా ఇటువంటి కార్డెన్ సర్చ్ కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని డీఎస్పీ బేతంపూడి ప్రసాద్ తెలిపారు.ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



## మహిళా దినోత్సవ వారోత్సవాలు

### బ్యాండ్ షో మరియు అవగాహన ర్యాలీ నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



మహిళా దినోత్సవ వారోత్సవాలలో సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు శనివారం జిల్లా సాయుధ దళం కార్యాలయము నుండి



బ్యాండ్ షోతో పాటుగా పలు కళాశాల విధ్యార్ధినిలచే ర్యాలీ నిర్వహించిన చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు .ర్యాలీ సాయుధ దళం కార్యాలయం నుండి ప్రారంభమై గాంధీ సర్కిల్ -- ఎం.ఎస్.ఆర్ జంక్షన్ మార్గంగా సాగి తిరిగి గాంధీ సర్కిల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా మహిళల భద్రత, సమాన హక్కులు, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు.ర్యాలీ అనంతరం కళాశాల విద్యార్థినులతో మహిళల గౌరవం, భద్రత కాపాడాలని, సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రతిజ్ఞ చేయించారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ాూ్రా డాక్టర్ తరుణ్ పహ్వా,అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ దేవదాస్, ఏ.ఆర్. డి.ఎస్పీలు చిన్ని కృష్ణ, మహబూబ్ బాష, చిత్తూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేశ్వర, వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ నాయుడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, ఐు=దీ ఇన్స్పెక్టర్ శ్రీమతి శ్రీనివాసంతి, ఆర్.ఐ.లు సుధాకర్, శ్రీ చంద్రశేఖర్, వీరేశ్, మహిళా స్టేషన్ ఎస్.ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 24 నుండి 28వ తేదీ వరకు శ్రీ వేదనారాయణస్వామి వారి సూర్యపూజోత్సవం, తెప్పోత్సవాలు - మార్చి 21న మత్స్య జయంతి


ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



నాగలాపురం శ్రీ వేదవల్లి సమేత వేదనారాయణ స్వామివారి వార్షిక సూర్యపూజ మహోత్సవం, తెప్పోత్సవాలు మార్చి 24 నుండి 28వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. శ్రీమహా విష్ణువు మత్స్యావతారం రూపంలో సంవత్సరాల కొలది యుద్ధం చేసి వచ్చినందున, స్వామి దివ్య శరీరానికి వెచ్చదనం కలిగించేందుకు సూర్య భగవానుడు తన కిరణాలను స్వామివారి మీద ప్రసరింపచేయడమే సూర్యపూజోత్సవం. ఈ ఉత్సవంలో ప్రధాన రాజగోపురం నుండి 630 అడుగుల దూరంలో గల మూలవిరాట్టుపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరిస్తాయి. మొదటి రోజు స్వామివారి పాదాలపై, రెండో రోజు నాభిపైన, మూడో రోజు స్వామి శిరస్సుపై సూర్యకిరణాలు ప్రసరించి స్వామి దివ్యరూపాన్ని మరింత తేజోవంతం చేస్తాయి. మార్చి 24 నుండి 28వ తేదీ వరకు జరుగనున్న వార్షిక సూర్యపూజ మహోత్సవం, తెప్పోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటల నుండి 6.30 గంటల వరకు భక్తులకు సూర్యపూజ దర్శనం కల్పించనున్నారు. రాత్రి 7.30 గంటల నుండి 9.00 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరుగనుంది.

మార్చి 24 నుండి తెప్పోత్సవాలు : శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మార్చి 24 నుండి 28వ తేదీ వరకు ఐదు రోజుల పాటు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 నుండి 7.30 గంటల వరకు తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. మొదటి రోజు శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణస్వామివారు, రెండవ రోజు గోదాదేవి సమేత వేదనారాయణస్వామివారు, మూడవ రోజు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, నాల్గవ రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేదనారాయణస్వామివారు, ఐదవ రోజు శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణస్వామివారు తెప్పలపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. తెప్పోత్సవాల అనంతరం మొదటి మూడు రోజులు స్వామి, అమ్మవార్ల (తిరుచ్చి) తిరువీధి ఉత్సవం, నాల్గవ రోజు ముత్యపుపందిరి వాహనం, ఐదవ రోజు పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

**మార్చి 21న మత్స్య జయంతి :** శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మార్చి 21వ తేదీన మత్స్య జయంతి ఘనంగా జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి, తోమాల, అర్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 7 నుండి 8.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామివారికి మత్స్య జయంతి ఉత్సవం(తిరువీధి ఉత్సవం) నిర్వహిస్తారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు శాంతిహోమం, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఆలయ మాఢవీదులలో ఉరేగుతు భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం ఆధ్యాత్మిక, భక్తి, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



## సీసీ కెమెరాలు నిఘా మధ్య ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు - మొదటి సంవత్సరము మరియు బ్యాక్‌లాగ్ విద్యార్థులు ఎకనామిక్స్ పేపర్ పరీక్షలు శనివారం జరిగిన జనరల్ కోర్సుకు సంబందించి 84 సెంటర్స్ లో మొత్తం 5,755 మంది విద్యార్థులుకు గాను 5,391 మంది విద్యార్థులు రాయగా 364 మంది విద్యార్థులు గైహజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులో 12 సెంటర్స్ లో మొత్తం 1,266 మంది విద్యార్థులుకు గాను 1,136 మంది విద్యార్థులు రాయగా 130 మంది విద్యార్థులు గైహజరయ్యారు. పరీక్ష కేంద్రం నందు సీసీ కెమెరాల ఏర్పాటుతో, ఇంటర్మీడియట్ బోర్డుకు అనుసంధానంతో పర్యవేక్షణ జరుగుతోందని, క్యాంపస్ లో మెడికల్ సిబ్బంది క్యాంపు ఏర్పాటు, త్రాగునీరు, తగినంత వెలుతురు, బందోబస్తు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పరిక్షా కేంద్రాలలో గల నందు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణను జరిగాయని తెలిపారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు

ప్రజా భూమి ప్రతినిధి ,చిత్తూరు



వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో, చిత్తూరు ట్రాఫిక్ స్టేషన్ వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ఎండల కారణంగా ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం పోలీసు సుజల వాటర్ ప్లాంట్ నుండి శుద్ధి చేసిన త్రాగునీటిని ఈ చలివేంద్రం ద్వారా అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లు మరియు ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రజలకు ఉపశమనం కలిగించడంతో పాటు, పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## తిరుమల అశ్విని ఆసుపత్రిని తనిఖీ చేసిన టీటీడీ జేఈవో (విద్య, వైద్య) డా. ఎ. శరత్..




ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

తిరుమలలోని టీటీడీ అశ్విని ఆసుపత్రి మరియు డిస్పెన్సరీలను టీటీడీ జేఈవో (విద్య, వైద్య) డా. ఎ. శరత్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశా రు. అశ్విని ఆసుపత్రి, డిస్పెన్సరీలలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను భక్తులకు స్పష్టంగా తెలియజేసేలా తగిన సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రక్తదానానికి సంబంధించిన వివరాలను ఓపీ నమోదు రిజిస్టర్‌లో కాకుండా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అశ్విని ఆసుపత్రిలో ఈసీజీ పరీక్షలు చేయించుకునే రోగుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు పీఏసీ--5 ఉచిత డిస్పెన్సరీలో వెంటనే ఒక వైద్యుడిని నియమించాలని ఆదేశించారు. అశ్విని ఆసుపత్రి వద్ద ప్రవేశ ద్వారం లేదా వెనుక భాగంలో భద్రతా సిబ్బంది కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జీఎన్‌సీ వద్ద భక్తుల కోసం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా రోగుల నమోదు వివరాలను కేస్ షీట్‌లో వ్యాధి నిర్ధారణను స్పష్టంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో టీటీడీ సిఎంవో డా. కుసుమ కుమారి, అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సుబ్బా రెడ్డి, ఇతర అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

## పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు.......

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా సభ్యులు అందరికీ, శుభాకాంక్షలు తెలియజేసి, అంకాలమ్మ దేవస్థానంబోర్డు చైర్మన్ కొండ రాజ మోహన్ రాయల్ .కి దుశ్వల కప్పి శుభాకాంక్షలు తెలియజేసినా, చంద్రగిరి నియోజకవర్గం సీనియర్ నాయకులు పోర్లు దండాల ఈశ్వర్ రాయల్, దండు లక్ష్మీపతి రాయల్, సుధీర్ రాయల్, తపసి మురళి రెడ్డి, మరియు జనసేన యువ నాయకుడు రేవంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పేదలకు భరోసా.. 16 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి**

**11.35 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం నారాయణ వనంలోని ఎమ్మెల్యే కార్యాల యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 16 బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ 11,35,241 విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాన్య ప్రజ ల కష్టాలను గుర్తించి వారికి తక్షణ మే ఆర్థిక సాయం అందించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారన్నారు. తాము సిఫార్సు చేసిన వెంటనే స్పందించి, బాధితులకు ఇంతటి భారీ మొత్తాన్ని మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో పేదలకు కొండంత అండగా నిలిచే ఇటువంటి పథకాలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారుల వివరాలు మొత్తం 16 బాధిత కుటుంబాలకు గానూ మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి నారాయణవనం 08 కేవీబీ పురం 03 కి, పిచ్చాటూరు 02 వరదయ్యపాలెం 02 బుచ్చినాయుడు కండ్రిగ 01 కుటుంబాలకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు, నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు విద్యే కీలకం

**• ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలు అవసరం • విశ్వ విద్యాలయాలు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాలి • 2,591 మంది విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా డిగ్రీలు ప్రదానం**

**• డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హాకు డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్**

**• శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవంలో పాల్గొన్న గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్**






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

మహిళా సాధికారతకు విద్యే కీలకమని, విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే విధంగా కృషి చేయాలని . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం తిరుపతి లోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో 22వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఛాన్సలర్ హోదాలో పాల్గొనగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమా వెన్నం అధ్యక్షత వహించారు. డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా, జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, స్థానిక ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, యూనివర్సిటీ విసి ఉమా వెన్నం, రిజిస్ట్రార్ ఆర్ ఉష, డీన్ లు ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ వాణి, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో భాగంగా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టరల్ కోర్సులకు చెందిన మొత్తం 2,591 మంది విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 121 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ పట్టాలు అందజేశారు. ప్రతిభ కనబరిచిన 99 విద్యార్థినులకు గోల్డ్ మెడల్స్, ఇద్దరికి సిల్వర్ మెడల్స్ తో పాటు పలు బుక్ మరియు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా జ్ఞానం, పట్టుదల మరియు ఆశయాల విజయోత్సవమని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే దశకు ఇది మార్పుగా సూచించారు. డిగ్రీలు, పతకాలు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారి విజయాల వెనుక కుటుంబ సభ్యులు మరియు గురువుల మద్దతు కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు అడుగుపెడుతున్న ప్రపంచం అవకాశాలతో నిండి ఉన్నప్పటికీ బాధ్యతలు, సవాళ్లు కూడా ఉన్నాయని, ఇక్కడ పొందిన విద్య వారికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. మహిళా సాధికారతకు విద్య అత్యంత కీలకమని గవర్నర్ పేర్కొన్నారు. విద్యావంతులైన మహిళలు కుటుంబాలను బలోపేతం చేయడంతో పాటు సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యం అవసరమని, ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, రోబోటిక్స్, నానో టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు పునరుత్పాదక శక్తి వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్, నైపుణ్యాభివృద్ధి మరియు సాంకేతిక రంగాల్లో కీలక చర్యలు చేపడుతున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక పరిశోధనకు ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణలో విశ్వవిద్యాలయాల పాత్ర కీలకమని, గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి ప్రస్తుతం అత్యంత అవసరమన్నారు. సౌర, గాలి విద్యుత్ వంటి పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉందని తెలిపారు. విశ్వవిద్యాలయాలు పునరుత్పాదక శక్తి, స్థిరమైన వ్యవసాయం మరియు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు ప్రతి నిత్యం నేర్చుకునే అలవాటు కొనసాగించాలని, కొత్త ఆలోచనలను స్వీకరించాలని, పారిశ్రామికత దిశగా ముందుకు సాగాలని సూచించారు. డిగ్రీలు స్వీకరించడం జీవిత ప్రయాణానికి ముగింపు కాదని, కొత్త ప్రారంభమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం మహిళా సాధికారతను పెంపొందిస్తూ దేశ అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, మలేషియా, నేపాల్, థాయిలాండ్ దేశాల విశ్వవిద్యాలయాలతో విద్యా సహకారాన్ని బలోపేతం చేసిందన్నారు. విద్యార్థుల కోసం ఆధునిక హాస్టళ్లు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ప్రయోగశాలలు, క్యాంపస్ అంతటా హై-స్పీడ్ ఇంటర్నెట్ మరియు వై-ఫై సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ హాల్ ద్వారా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ సంస్థల నుండి పరిశోధన గ్రాంట్లు పొందడం విశ్వవిద్యాలయ ప్రతిష్టను ప్రతిబింబిస్తుందని అన్నారు. అలాగే పీఎం-ఉష పథకం కింద రూ.100 కోట్ల నిధులు లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కీలక మైలురాయని పేర్కొన్నారు. ప్రముఖ డి ఆర్ డి ఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హాకు డాక్టరేట్ ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. డిఆర్డిఓ ద్వారా రక్షణ సాంకేతిక రంగంలో ఆమె చేసిన సేవలు దేశ భద్రత మరియు అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని ప్రశంసించారు. డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా మాట్లాడుతూ మహిళ జీవితంలో విద్య ఎంతో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇంటి వద్ద పిల్లలకు విలువలను నేర్పే తల్లిగా, తరగతి గదుల్లో భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయురాలిగా, సమాజపు అంచనాలను దాటుకుని పెద్ద కలలు కనడానికి ధైర్యం ఉండాలని, ఈ అంశంలో మహిళలు ఇంకా సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని తెలిపారు. ప్రపంచంలో ఇంకా మహిళలపై వివక్ష కొనసాగుతున్నదని, అనేక సందర్భాల్లో మహిళలు పురుషుల కంటే రెండింతలు కష్టపడాల్సి వస్తుందని ఆమె అన్నారు. అయినప్పటికీ ప్రతి మహిళ పుట్టుకతోనే ఆలోచించే, కలలు కనే, సృష్టించే మరియు నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. విద్య వల్లే తాను ప్రపంచాన్ని విస్తృతంగా చూడగలిగానని, జీవితంలో కీలక సమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే శక్తి లభించిందని చెప్పారు. పట్టుదలతో ముందుకు సాగి తన లక్ష్యాలను సాధించగలిగానని ఆమె తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమకు తాము లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి తనకు అన్ని తెలుసు అని అనుకునే క్షణం నుంచే తన అభివృద్ధి ఆగిపోతుందని, నేర్చుకోవడం అలవాటుగా మారాలన్నారు. పుస్తకాలలో నేర్చుకోలేని అనేక విషయాలను జీవితం నేర్పుతుందని తెలిపారు. క్యాంపస్‌ను విడిచిపోతున్న విద్యార్థులు కేవలం ఒక సర్టిఫికెట్ మాత్రమే కాకుండా విలువలు, అనుభవాలు, సంబంధాలు మరియు బాధ్యతలను కూడా తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ రోజు విద్యార్థుల విద్యా ప్రయాణానికి ముగింపు కాదని, అది వారి భవిష్యత్తుకు ఒక ప్రారంభమని పేర్కొన్నారు.

వైస్-చాన్సలర్ మాట్లాడుతూ, యువతిని నాయకత్వం, ఆవిష్కరణ మరియు సమాజ సేవ వైపు నడిపించే మహిళా విశ్వవిద్యాలయంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందేందుకు కట్టుబడి ఉందన్నారు. పట్టభద్రులు తమ విద్యతో సమాజానికి సేవ చేయాలని, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం దాదాపు 100 పరిశోధన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, అధ్యాపకులు మరియు పరిశోధకులు 1000కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించగా, వాటికి 13,000కు పైగా సైటేషన్లు లభించాయని తెలిపారు. విశ్వవిద్యాలయానికి హెచ్ బిఇండెక్స్ 50 నమోదైందని వెల్లడించారు. అదేవిధంగా 80 పేటెంట్లు ప్రచురించబడగా, 22 పేటెంట్లు మంజూరయ్యాయి అని చెప్పారు. ప్రస్తుతం 8 ఇన్నోవేషన్ మరియు ఇన్క్యుబేషన్ కేంద్రాలు పనిచేస్తున్నాయని, టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్‌కు స్టార్టప్ ఇండియా స్పీడ్ ఫాండ్ స్కీమ్ కింద 2.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్వ విద్యాలయాలలో మొదటిసారిగా లభించిన మద్దతు అని చెప్పారు. హెల్త్ టెక్నాలజీ, సస్టైనబుల్ మెటీరియల్స్, డయాగ్నోస్టిక్స్, క్లీన్ ఎనర్జీ, మహిళల ఆరోగ్యం వంటి రంగాల్లో విద్యార్థులు మరియు పరిశోధకులు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలు, మహిళా సంఘాలు, యువతతో కలిసి పర్యావరణ అవగాహన, ఆరోగ్యం, డిజిటల్ లిటరసీ, సహజ వ్యవసాయం, మహిళా సాధికారత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్, డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్తలను వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లు శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

# శ్రీ అంకాళమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



శ్రీ అంకాళమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ గా కొండా రాజ్ మోహన్, సభ్యులుగా మరో ఎనిమిది మంది శనివారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల పాలకమండలిని ప్రభుత్వం ప్రకటించగా శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ప్రమాణస్వీకమహోత్సం జరిగింది. జనసేన నాయకులు కొండా రాజ్ మోహన్ ఛైర్మన్ సభ్యులు ఎన్నుకున్నారు. వీరి చేత ఆలయ ఈఓ మునిశంకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నేతలు, పాలకమండలి సభ్యులు భాగవతుల జయలక్ష్మీ, గాయత్రి, రేవతి, దస్తగిరి రెడ్డి, రాజేష్, మాలతి, పుష్పావతి, పవన్ కుమార్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిభావంతో ఆలయ అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి పుణ్యక్షేత్రం ఎన్నో ఆలయాలకు నిలవని ఆయన అన్నారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి టిటిడి ఇతోధిక సాయం అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఇదే రీతిలో దేవాదాయశాఖ పరిధిలోని మరో నాలుగు ఆలయాల అభివృద్ధికి టిటిడి సాయం అందించేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆలయాల పాలకమండల్లలో సామాజిక సమతుల్యతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, మంత్రి నారా లోకేష్ లు ప్రాధాన్యమిచ్చారని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమిని కలిసి కట్టుగా పని చేస్తున్నదని ఆయన చెప్పారు. కూటమిలో చిచ్చు పెట్టేందుకు కొన్ని దుష్టశక్తులు చూస్తున్నాయని వారి పాచికలు పారవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జీలు కృష్ణయాదవ్, పులుగోరు మురళీ, బిజి కృష్ణ యాదవ్, పుష్పావతి, జనసేన కార్పోరేటర్లు ఎస్ కే బాబు, సికే రేవతి, క్రికెట్ విజయ్, రాజా రెడ్డి, అజయ్ కుమార్, తాళ్ళపాక పెద్దగంగమ్మ గుడి పాలకమండలి ఛైర్ పర్సన్ వేదవతి రాయల్, సభ్యులు బుజ్జిబాబు, సానె శ్రీనివాస్, కొత్తవీధి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ఛైర్మన్ వినోద్ రాయల్ తదితరలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రతివారం అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి నడిబోడ్డులో రాముల వారి గుడి దగ్గర వెలసినటువంటి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని జగన్నాథం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం కూడా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి భోజనాలను అందించారు.ఆలయానికి వచ్చే భక్తులు ఎవరూ ఆకలితో తిరిగి వెళ్లకూడదనే భావంతో జగన్నాథం ప్రతివారం స్వచ్ఛందంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. భక్తులకు ప్రేమతో భోజనం వడ్డించి వారి ఆశీస్సులు పొందుతున్నారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రతి వారం నిరంతరం అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమం భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది.



# దళితులపై చూపుతున్న వివక్షతను మున్సిపల్ కమిషనర్ మానుకోవాలి : పులి శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని ఒకటో వార్డు నందు కొందరు ఇంటి పన్ను ,కొళాయి పన్ను చెల్లించలేదని గ్రామం మొత్తానికి నీటి సరఫరా ను నిలిపివేయడం ఎంతవరకు సమంజసం, ఒకటవ వార్డులో కేవలం దళితులు మాత్రమే జీవిస్తున్నారని విషయం పట్టణ కమిషనర్ గారికి బాగా తెలుసు, దళితుల మీద కొరడా చల్లాయించడంలో అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్న కమిషనర్ గారు తమ నిర్ణయాన్ని మార్చుకోవాల్సిందిగా జై భీమ్ ఆర్మీ తరపున తెలియజేస్తున్నాను., ఈరోజు పట్టణం నందు ఎంతో మంది లక్షల్లో కట్టవలసిన పన్నులుఎన్నో ఉన్నాయి, వాటిని పక్కన పెట్టి దళితుల మీద దౌర్జన్యం చేయడం సరైన నిర్ణయం కాదని ప్రజల అభిప్రాయపడుతున్నారు., అదే తరుణంలో చెంచులక్ష్మి కాలనీలో కూడా అధోత్సాహాన్ని మున్సిపాలిటీ సిబ్బంది ప్రదర్శించారు., రెక్కాడితే డొక్కాడని ఆ నిరుపేదలైనటువంటి చెంచులు జీవనం గడపడమే చాలా కష్టంగా ఉన్నా ఇప్పటికిప్పుడు ఇంటి పన్నులు చెల్లించాలని హుకుం జారీ చేయడం., సరైన పద్ధతి కాదు అని తెలియజేస్తున్నాను.., ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే మీరు దళిత ఆగ్రహానికి గురి కావాల్సిన పరిస్థితి కొని తెచ్చుకుంటానని తెలుపుతున్నాను., ఇకనైనా మీ అధికారాన్ని పేదల మీద కొరడా చలాయించడంలో కాకుండా, మొండి బకాయిల మీద పడి లక్షల లక్షల్లో ఉన్న ధనికుల మీద కూడా ఇదే నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని హితువు పలుకుతున్నాను.

# హుస్సేన్ హత్య కేసులో ఆరుగురు హిజ్రాలు అరెస్టు, రిమాండ్ కు తరలింపు



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడు పేట పట్టణం సాయబులపాలెం నివాసం ఉంటున్న ఉస్సేన్ హత్య కేసులో నిందితులైన భాను సదా భావన, అశ్విని ఏడుమంది హిజ్రాలను అరెస్ట్ చేసి కోర్టుకి పంపినట్లు నాయుడు పేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ చెంచుబాబు తెలిపారు. మృతుడు సోదరుడు ఉస్మాన్, భాను అను హిజ్రాతో సైక్యతగా ఉంటూ బంగారం తీసుకొని కుదువ పెట్టుకున్న విషయమై మనస్పర్థలు ఏర్పడి గత నెల 24 న రాత్రి 8 గంటల ప్రాంతంలో భాను మరో ఆరు మంది హిజ్రాలు మృతుని ఇంటి వద్దకు వెళ్లి గొడవ పడి కిడ్నప్ చేసి తీసుకొని వెళ్లి కొట్టి చంపి అన్నమేడు రైల్వే ట్రాక్ పై పడ వేసి నట్లు విచారణలో వెల్లడయిందని మృతుడు సోదరుని పిర్యాదు మేరకు కిడ్నప్ కేసునమోదు చేసి విచారించిగా ఈ మేరకు వివరాలు తెలిసాయాని తెలిపారు. ఇక మీదట రోడ్లు మీద హిజ్రాలు దండకాలు చేసి రుబాబు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా, తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ . సుబ్బారాయులు ఆదేశాల మేరకు




ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

శ్రీ సిటీ డి.ఎస్.పి శ్రీ బీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీ సిటీ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీ ప్రియాంక, + సుధీర్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది అందరూ ఈరోజు ఉదయం శ్రీ సిటీలోని ఎఖ కాలనీ లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సోదాలు చేసినారు. ఇందులో సుమారు 250 మందిని మరియు 25 వాహనాలను తనిఖీలు చేసినారు. శ్రీ సిటీ డి.ఎస్.పి దీఎ శ్రీనివాసులు గారు అక్కడ ఉన్నటువంటి స్థానిక ప్రజలకు గంజాయి, రోడ్డు భద్రత, మహిళపై నేరాలు మరియు సైబర్ క్రైమ్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలపై నిఘా ఉన్నదని అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అనుమానిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ ప్రజలకు తగిన సూచనలు మరియు హెచ్చరికలు చేయడమైనది.

# పాఠశాల అభివృద్ధికి తోర్పడుదాం

**మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కయ్యూరు బాలసుబ్రమణ్యం**

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు




మండలం లో శనివారం దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యం ఒకరోజు ముందస్తుగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి భాగస్వాములవుతున్న మహిళలు ఆయా, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు, అంగన్ వాడి కార్యకర్తలను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ పాఠశాల ఒక ఉమ్మడి కుటుంబం లాంటిదని విద్యాభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మాధవి,పద్మ, మోహన్ రాణి,జయరత్న,పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ కల్పన,విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఏర్పేడు మండలంలోని బీఎంసీయూ పాల కేంద్రంలో దొంగతనం

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో బీఎంసీయూ పాల కేంద్రంలో దొంగత నం జరిగిందిలి. రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జనరేటర్ తాళాలు పగులగొట్టి బ్యాటరీ, 40 లీటర్ల డీజిల్ దొంగిలిం చారు. పాల కేంద్రంలో రాత్రి 11:30 వరకు వాళ్లు పని ముగించుకుని వెళ్లిన తర్వాత దొంగలు బ్యాటరీ, డీజిల్ దొంగిలించారు. 7/3/2026 ఉదయం 8 గంటలకు చూసి, పోలీసులకు తెలియజేశారు . గతంలో జరిగిన దొంగతనం గురించి మేము ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే దొంగలు మరింత ధైర్యం చేసి ఇలా పదేపదే దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ సంఘటనల వల్ల పాల కేంద్రం కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. జనరేటర్ బ్యాటరీ మరియు డీజిల్ దొంగిలించబడటం వల్ల మా రోజువారీ పనులు నిలిచిపోయాయి. తక్షణమే ఈ విషయమై విచారణ జరిపి, దొంగలను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మా పాల కేంద్రానికి తగిన రక్షణ కల్పించాలని విన్నవించు కుంటున్నారు . భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడటానికి తగిన భద్రతా చర్యలను అమలు చేయాలని కోరుతున్నారు . న్యాయం జరిగి, దోషులు శిక్షించాలి అని ఆశిస్తున్నారు .విధంగా డీజిల్ దొంగతనం జరిగింది. మరియు చుట్టుపక్కల గ్రామాల్లో మోటార్ స్టాటర్స్ వివిధ రకాల దొంగతనాలు జరిగినాయి పోలీసులు తగు చర్యలు తీసుకుని, దొంగలను కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని కోరుతున్నారు .

# శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగస్తులకు పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి:
తిరుపతి రూరల్



అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి బహుజన ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం 2026 , చిత్తూరులో జరుగు మార్చి 15, 2026 సమావేశానికి డైరీ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ గంగరాజు అసిస్టెంట్ ప్రొఫెసర్ లైవ్ స్టాక్ సుధీర్. నవీన్ డైరీ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ రవి వర్మ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ విజయ్ గీతా మరియు ప్రొఫెసర్ అంబేద్కర్ మొదలైన బహుజన మేధావులను, శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు రఘు ప్రధాన కార్యదర్శి తులసి కార్యవర్గ సభ్యులు రవి నాయక్ కోశాధికారి కిషోర్ సుబ్రహ్మణ్యం అదే విధంగా ఆంధ్ర అప్కాస్ కాంట్రాక్ట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రోడ్డ చంద్రశేఖర్ అందరూ కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. వారి యొక్క ఉద్యమస్పూర్తికి మీటింగ్ కి రావాలని కోరారు

## ముక్కంటి సేవలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వారి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం నాడు విచ్చేసారు. వీరికి స్తానికి ఎమ్మెల్యే



బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ఎపిఆర్వో రవి,తెదేపా నాయకుడు రమణ, ఈశ్వర్.వి పరిటాల స్వాగతం పలికి పాతాళ వినాయకుడు, స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం కల్పించారు. దర్శనం అనంతరం శ్రీ మృత్యంజయ లింగం వద్ద స్వామి అమ్మవారి చిత్రం పఠం,తీర్థ ప్రసాదాలు,వేదాశ్వరచనం అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో వజ్ర ప్రహార్ లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రమంతా జరుగుతున్న, ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా శనివారం ఉదయం రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని తారకరామానగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించిన రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పోలీసుసిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది మరియు ఈగిల్ టీం సభ్యులు సంయుక్త ఆపరేషన్ లో పాల్గొని , ప్రతి ఇల్లు,అణు అణువునా తనిఖీలు చేసి మోటార్ రిజిస్ట్రేషన్ లేని ద్విచక్ర వాహనాలు, ఆటోలు, టాటాసుమోను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర మాట్లాడుతూ ,ప్రజభద్రతే మా ప్రథమ కర్తవ్యం అని, సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేకాకుండా, మీ ప్రాంతంలో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే ,పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మరియు రూరల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగువ గూలూరు దళితుల స్మశాన భూములు వేలం అడ్డుకున్న దళితులు న్యాయం చేయాలని తాహసిల్దార్ కి వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి: పుత్తూరు



పుత్తూరు తాహసిల్దార్ కి ఎగువగులూరు దళితులు మా స్మశాన భూమిని కాపాడాలని వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా దళిత గిరిజన సంగం జిల్లా కార్యదర్శి వై నందయ్య పుత్తూరు మండల కార్యదర్శి డి మహేష్ మాట్లాడుతూ పుత్తూరు మండలం సిరుగురాజుపాలెం రెవెన్యూ 89/1 లో ఉన్న 3 ఎకరాల 24 సెంట్లు కలదు కొంత భాగాన్ని స్మశానం మిగిలిన స్థలాన్ని గ్రామ అభివృద్ధికి 1969 నుండి భూమిని మిట్టపల్లాలు చదును చేసుకుని ఉలవలు కందులు మొదలైన కూరగాయల వస్తువులు పండించుకుంటూ మామిడి చెట్లు పెట్టడం జరిగింది గ్రామ అభివృద్ధికి వాడుకుంటున్నారు స్మశాన భూమి పైన గతంలో అక్రమంగా మహిళలు ఇద్దరు డీకేట్ పట్టాలు పొందుతున్నారు. ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి దళితులు ఆ డీకెటీ పట్టాలు రద్దుపరిచి తన స్మశానాన్ని కాపాడుకున్నారు 5-03-2026 తేదీ శిరుగు రాజుపాలెం పంచాయతీలో ఆ స్మశాన స్థలాన్ని వేలంలో వేసి వచ్చిన ఆదాయాన్ని పంచాయతీకి ఉపయోగించుకోవాలని నిర్ణయించారు అక్కడికి ఎగువ గూలురు దళితులు వెళ్లి ఈ స్మశాన స్థలం మా గ్రామానికి చెందిందనది స్మశాన స్థలాల్లోని వేలంపాట వేయడానికి అడ్డుకొని వెంటనే వేలంపాట నిలపాలని నిరసన తెలిపారు అనంతరం అధికారులు వేలంపాట నిలిపారు ఈ విషయం తాహసిల్దారు దృష్టికి తీసుకురాగా మీ గ్రామానికి కేటాయించిన స్మశానం స్థలం మీకే చెందుతుందని తెలిపారు ఆ స్మశాన స్థలాన్ని ఎగువగులూరు దళితవాడకు రెవిన్యూ రికార్డులో పొందుపరచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టి రవి టి రవి భూపాల్ టి శ్రీనివాసులు టి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి, సాదర వీడ్కోలు



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట. తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని, శనివారం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,కిజిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి గవర్నర్,కి సాదర వీడ్కోలు పలికారు..

## శివయ్య సేవలో సీనీ నటులు మీనాక్షి చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీ కాళహస్తి టౌన్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద సూచనలు మేరకు నేడు శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన సినీ నటులు మీనాక్షి చౌదరి ని ఆలయ అతిథి గృహం వద్ద, బిజెపి నాయకులతో కలసి ఆత్మీయస్వాగతం తెలియజేయటం జరిగింది. ఆలయం నందు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి-అమ్మవార్ల దర్శనం చేసుకోవడం జరిగింది.వేదఆశీర్వచనం అనంతరం ఆలయ అధికారులతో కలిసి వారికి స్వామిబిఅమ్మవార్ల చిత్రపఠం, తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏపీపీఆర్ఓ రవి కటికం చందు తదితరులు పాల్గొన్నారు



## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ - 2026. ...

### తిరుపతి జిల్లాలోని యువతీ యువకులు అవకాశాలను సద్వినియోగపరచుకోవాలి

### -డా. వెంకటేశ్వర్, ఎస్, ఐ.ఏ.ఎస్ ,జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్. భారతీయ వాయుసేన (ఐ ఎ ఎఫ్) లో అగ్నివీర్ వాయు (02/2026) పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అభ్యర్థుల కోసం ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ముఖ్య ద్వారం), గుంటూరు,నందు ఉదయం 6:00 నుండి 10:00 గంటల వరకు దిగువ ఇవ్వబడిన విధముగా నిర్వహించనున్నారు.

ర్యాలీ తేదీలు:

మార్చి 09: ఏపీ మరియు తెలంగాణ మహిళా అభ్యర్థులకు.

మార్చి 12: ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులకు.

మార్చి 15: తెలంగాణ పురుష అభ్యర్థులకు.

అర్హతలు:

అవివాహిత పురుష మరియు మహిళా అభ్యర్థులు.

వయస్సు 02 జూలై 2005 - 02 జనవరి




2009 మధ్య జన్మించి ఉండాలి.

ఎత్తు: కనీసం 152 సె.మీ. ( స్త్రీ మరియు పురుషులు )

విద్యార్హత :

ఏదైనా స్ట్రీమ్ లో ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా మూడు సంవత్సరాల డిప్లమా ఇంజనీరింగ్ లేదా రెండు సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత అయి ఉండాలి.

మొత్తం మార్కుల్లో 50% మరియు ఇంగ్లీషులో 50% మార్కులు తప్పనిసరిగా ఉండాలి.

అవసరమైన పత్రాలు

ఒరిజినల్ లేదా డిజి లాకర్ ద్వారా ధృవపరిచిన విద్యార్హత సర్టిఫికెట్లు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పాస్ అయిన సర్టిఫికెట్లు.

డొమిసైల్ సర్టిఫికెట్

ఎన్సిసి సర్టిఫికెట్ ( ఒకవేళ ఉంటే)

ఆధార్ కార్డ్

యాక్టీవ్ ఈమెయిల్ ఐడి అండ్ మొబైల్ నెంబర్

ఇటీవల పాస్పోర్ట్ సైజు కలర్ ఫోటో యొక్క పది కాపీలు

ప్రతి ఒక్క సర్టిఫికెట్ ఆరు జిరాక్స్ కాపీలు కలిగి ఉండాలి.

ర్యాలీ తేదీ మరియు సమయం

9 మార్చి 2026 - ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అభ్యర్థులు

12 మార్చి 2026 - ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులకు.

15 మార్చి 2026 - తెలంగాణ పురుష అభ్యర్థులకు

ర్యాలీకి ముందస్తు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ అవసరం లేదు. సర్టిఫికెట్ కాపీలతో నేరుగా హాజరుకావచ్చు. ఈ ర్యాలీ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు చేయటం జరుగుతుంది.

## స్విమ్స్ నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎం.ఇ)..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: (తిరుపతి):




శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎండోక్రైనాలజీ, బయోకెమిస్ట్రీ మరియు ఫార్మాకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2.00 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా



కార్యక్రమాన్ని (సిఎంఇ) నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ... ఈ సిఎంఇ ద్వారా వైద్య విద్యార్థులు వారి యొక్క నైపుణ్యాలను, మెరుగైన చికిత్స అందించడంలో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. నిరంతర అభ్యాసం ద్వారా వైద్యులు తమ వృత్తిపరమైన అభివృద్ధి కొనసాగించవచ్చని కొనియాడారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ డా॥ హరిణి దేవి నవజాత స్క్రీనింగ్ యొక్క బయోకెమికల్ ఆధారం మరియు ప్రయోగశాల అంశాలు(నవజాతస్క్రీనింగ్ యొక్క బయో కెమికల్ బేసిస్హోమరియు లేబోరేటరీ అంశాలు)అనే అంశం పై డిపార్ట్మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ ఎల్.వెంకటేష్ మాట్లాడుతు పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజం కోసం స్క్రీనింగ్ ( సిహెచ్ కంజె నిటల్ హైపో థైరాయిడిజం కోసం స్క్రీనింగ్ ) అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ ఆర్. మనోజ్ కుమార్ రెడ్డి పుట్టుకతో వచ్చే అడ్రినల్ హైపర్ ప్లాసియా కోసం స్క్రీనింగ్ అంశంపై ...డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మాకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ తులసి గోకుల్ నవజాత శిశువులలో ఫార్మకో కైనటిక్ మార్పులు (నియోనేట్లలోఫార్మకో కైనాటిక్ మార్పులు)అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశదీకరించారు.అనంతరం ప్యానల్ చర్చలో "నవజాత శిశువుల స్క్రీనింగ్ హోమల్టీ డిసిప్లినరీ అప్రోచ్ అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ విభాగాధిపతి డా॥ అపర్ణ ఆర్ బిట్లా మోడరేటర్ గా, ప్యానలిస్టులు గా పిడియాట్రిక్స్ విభాగాధిపతి డా॥ పునీత్ పాటక్, బయోకెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥కుసుమ కుమారి, ఎండోక్రైనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ గాయత్రి, ఫార్మాకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.చివరిగా ఎం.బి.బి.ఎస్ విద్యార్థినులకు క్విజ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ మరియు ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డా. అలోక్ సచన్, రిజిస్ట్రార్ మరియు బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. అపర్ణ ఆర్ బిట్లా, ఫార్మాకాలజీ విభాగాధిపతి డా॥ ఉమామహేశ్వర రావు మరియు ఎండోక్రైనాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ మరియు పిడియాట్రిక్స్ విభాగాల వైద్యులు, సిబ్బంది మరియు ఎం.బి.బి.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్తో సమయం, ధనం ఆదా

### - కేసులు రాజీ చేసుకోవాలని జడ్జి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్లో కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అవుతుందని, దానికి అప్పీల్ చేసే అవకాశం ఉండదని పేర్కొన్నారు.ఈ లోక్ అదాలత్లో వివిధ రకాల సివిల్ కేసులతో పాటు రాజీకి లోబడే క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే కోర్టులో పెండింగ్లో లేని ప్రీ-లిటిగేషన్ కేసులను కూడా రాజీ ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ముఖ్యంగా పోలీసులు, న్యాయవాదులు కలిసి ఎక్కువ సంఖ్యలో కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, అలాగే శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహాశక్తి రూపమే మహిళ, భవిష్యత్ తరాలకు మార్గదర్శి మహిళ :కాయం హరినాథ్ రెడ్డి,

### మహిళ లేనిదే మనుగడలేదు : డాక్టర్ తేజస్విని,

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

మహాశక్తి రూపమే మహిళ అని మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ కాయం హరినాధ రెడ్డి అన్నారు.



శనివారం రామచంద్రాపురం మండలం కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని సేవా దృక్పథంలో పనిచేస్తున్న మహిళలను సాలవలతో సత్కరించి, చీరలు, స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి రూపమే మహిళ అని, మహిళలు సంతోషంగా ఉంటే ఆ గృహము, గ్రామము, రాష్ట్రం దేశం, సుఖశాంతులతో సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మహిళ ప్రథమ ప్రాముఖ్యమన్నారు. దేవతలు పురాతన కాలం నుంచి మహిళలు సంతోషంగా ఉన్నచోట దేవతలు నడి ఆడుతారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ మహిళలతోనే మనుగడ సాధ్యమన్నారు. మహిళలు లేనిదే మానవాళి మనుగడ శూన్యం, మహిళ అవ్వగా, తల్లిగా, భార్యగా, కూతురుగా , ప్రతి ఒక్కరి జీవితంలో కొలువై ఉంటుందని అన్నారు. అనంతరం ఖాయం హరినాథ్ రెడ్డి డాక్టర్లను దుశాలవతో సత్కరించి, పాఠశాలలో వంటలు చేసే మహిళలకు, ఆరోగ్య కేంద్రంలో సేవలు చేసే మహిళలకు చీరలు పంపిణీ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణిమ, వైద్య సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు




## " సమగ్ర సస్యరక్షణతోనే అధిక దిగుబడులు "

### శాస్త్రవేత్త రామకృష్ణారావు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం



సమగ్ర సస్య రక్షణ పద్ధతులతోనే అధిక దిగుబడులను సాధించవచ్చని ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ సైంటిస్ట్ , కోఆర్డినేటర్, జిల్లా ఏరువాక కేంద్రం, చిత్తూరు డా. రామకృష్ణారావు




అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి మమత అధ్యక్షతన "వాల్యూ చైన్ క్లస్టర్ వేరుశనగ " పంట పై రామచంద్రపురం మండలం లోని 'కుప్పం బాదూరు' గ్రామ సచివాలయ ఆవరణలో రైతులకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమంలో భాగంగా శనివారం ముగింపు తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఏ రామకృష్ణారావు మాట్లాడుతూ : వేరుశనగ, నువ్వుల పంటలలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను తప్పకుండా పాటిస్తే ఎటువంటి మందులు వినియోగం లేకుండా మంచి ఫలితాలు పొందుతామని చెప్పారు. పంటలలో రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా "జీవన ఎరువులు" మరియు "పచ్చి రొట్టె పంటలు" సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. వేరుశనగ నువ్వులు పంటలలో రసం పీల్చే పురుగులు, మరియు ఆకు ముడత లద్దు పురుగులు నివారణకు గాను లింగాకర్షణ బుట్టలు ఎకరానికి పది చెప్పున పెట్టుకోవాలని రైతులకు సూచించి వాటి వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు.లి వేరుశనగలు ఆశించే పురుగులు మరియు తెగుళ్ల లక్షణాలు మరియు నివారణ చర్యలు గురించి రైతులకు వివరంగా తెలియజేశారు.శిక్షణ కార్యక్రమం తర్వాత వేరుశనగ పంటను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పురుగులు, తెగుళ్లు గుర్తించడం చూపించి వాటి లక్షణాలు మరియు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, వి ఏ ఏ యమునా, రైతు సాధికార సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 11 కెవి హై టెన్షన్ వైరు తెగి పెను ప్రమాదం...

### పాడి ఆవు, సునకం విద్యుత్ ఘాతంతో మృతి

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలం నెలవాయి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం వేకువ జామున విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సురేష్బాబు అనే పాడి రైతుకు చెందిన ఆవు మేత కోసం మేత పరంబోకు భూమిలోకి వెళ్లింది.



ఇదే సమయంలో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని సబ్స్టేషన్ నుంచి నెలవాయి ప్రాంతంలోని పలు స్టోన్ క్రషర్లకు సరఫరా అవుతున్న 11 కెవి హైటెన్షన్ విద్యుత్ వైరు అకస్మాత్తుగా తెగి పాడావుపై పడింది. దాంతో పాడి ఆవు నిండుచూలైన పరిస్థితిలో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆ పాడావును కాపాడేందుకు దగ్గరికి వచ్చిన ఒక సునకము కూడా హై వోల్టేజ్ విద్యుత్కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని గ్రామస్థులు



ఆరోపిస్తున్నారు. తెగిన హైటెన్షన్ వైర్ల వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని అదే సమయానికి ప్రజలు తమ పొలంలోకి వెళ్లేందుకు ఆ మార్గము నుంచి వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించి ఉంటే రైతులు ప్రణాలు కోల్పోయేవని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఘటనపై విచారణ జరిపి, బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మరోసారి ఎలాంటి ప్రాణనష్టం అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యుత్ శాఖ నిత్యం విద్యుత్ లైన్ల మీద నిఘా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# దళితుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించండి..!

- డివిఎంసి సమావేశంలో చర్చించిన ప్రతి అంశానికి, తక్షణ పరిష్కార మార్గాన్ని చూపండి
- చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించండి..
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును సమర్థవంతంగా అమలు చేయండి..
- జిల్లా యంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..
- ప్రభుత్వ లక్ష్యాలను చిత్తశుద్ధితో పూర్తి చేస్తున్నాం..
- ప్రభుత్వ పథకాలను ఎస్సీ ఎస్టీ వర్గాలకు చేరువు చేస్తున్నాం..
- దళితులకుఅండగానిలుస్తున్నాం.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును పటిష్టంగా అమలు చేస్తున్నాం..జిల్లా ఎస్పీ తుషార్ డూడీ..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:(చిత్తూర్)



దళితుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి, డివిఎంసి సమావేశంలో చర్చించిన ప్రతి అంశానికి సంబంధించి, తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. జిల్లా యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్ సి/ఎస్. టి అత్యాచార నిరోధక చట్టం-1989 అమలు పై,శనివారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. డివిఎంసి చైర్మన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన డివిఎంసికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ , డిఆర్ఓ మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి రెబన్ భాష ,ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి పలు సమస్యల పై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా డివిఎంసి సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించి, పలు సమస్యలు లేవనెత్తారు.ఇందులో ముఖ్యంగా గిరిజనలు ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. గిరిజను కాలనీలలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి. ఎస్సీ ,ఎస్టీ, వర్గాల ప్రజలకు విరివిగా లోన్లు మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఐఓసీ, ఎల్పిజి బాటిలింగ్ ప్లాంట్ ఎస్సీ కులాల వారికి ఎన్ని ట్రక్కులు మంజూరు చేశారో చెప్పాలని డివిఎంసి సభ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా పలమనేరు సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్ట్ స్కూల్ నందు మౌలిక వసతులు, చిత్తూరు మున్సిపాలిటీలో మాపాక్షి రేషన్ షాప్, హౌసింగ్ మౌలిక వసతుల కల్పన, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత వివిధ పోటీ పరీక్షల కోసం గిరిజన పాఠశాలలో వసతి సౌకర్యాలను కల్పించాలని విన్నవించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు, ఎస్సీ ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులు, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కోసం స్థలాల మంజూరు, అంబేద్కర్ లైబ్రరీని పిసిఆర్ కళాశాలలో ఏర్పాటుకు సంబంధించిన పలు అంశాలను డివిఎంసి సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీని పై స్పందించినచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,..ప్రతి మూడు నెలలకొకసారి జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీలో సమీక్షించ తలచిన అంశాల పై అవగాహనతో, సమగ్ర నివేదికలతో డివిఎంసికి రావాలని సూచించారు. ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపడంతో పాటు,.. అధికారులు చిత్తశుద్ధితో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి, పేదలకు అండగా ఉండాలని తెలిపారు. అధికారులు అంకిత భావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపి, బాధితులకు న్యాయం చేయాలని తెలియజేశారు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా రాజ/రూ లబ్ధిదారులకు గృహాలు మంజూరు పై ప్రత్యేక దృష్టి సారించి, వారికి గృహాలను మంజూరు చేయాలని, హౌసింగ్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు. ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కేసులు ఎన్ని పరిష్కరించారో, ఇరు వర్గాలను ఎన్ని రాజి చేశారో ..? వచ్చే సమావేశానికి సమగ్ర నివేదికలతో రావాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కోడిగుంట హరిజనవాడ గ్రామ స్మశాన వాటిక సమస్యను,వారం రోజుల లోపల పరిష్కరించాలని పోలీస్ శాఖ వారికి తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,1.9.25 తేదీ నుండి5.3.26 వరకు ఎస్సీ ,ఎస్టీ , అట్రాసిటీ కేసులు బాధితులకు సుమారు 62లక్షల రూపాయలు అందజేయవలసిన అవసరమున్నది. నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం జరిగిందని, సమావేశం దృష్టికి కలెక్టర్ తీసుకువచ్చారు.గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు. డీవీఎంసీ లో ప్రస్తావించే ప్రతి అంశానికి అధికారులు పరిష్కారం చూపాల్సిన భాధ్యత ఉందని, సివిల్ రైట్స్ డే ప్రతి నెలా జరిపి ఎస్సీ/ఎస్టీ సమస్యలకు పరిష్కారం చూపాలను చెప్పారు.డివిఎంసి సభ్యులు ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి గౌరవ వేతనం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు మంజూరుకు ఆమోదం. గుడిపాల మండలం, రాయల చెరువు ఎస్టి కాలనీ వారం రోజులు లోపు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని వివరించారు, జిల్లాలోని అన్ని చౌక దుకాణాలను కచ్చితంగా ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని ఆదేశించారు, కార్డు హోల్డర్స్ ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు పరిశీలించాలని ఆదేశించారు. వివిధ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు పూర్తి చేయడం జరిగిందని సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలు బకాయిలు ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదికల కూడా అందజేయడం జరిగిందని వివరించారు, ఎంపీ గారి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయవలసిందిగా, సమావేశంలో చర్చించారు.గత సమావేశంలో బైరెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమునందు పలు సమస్యలను తీసుకుని రావడం జరిగిందని. ప్రస్తుతం అన్ని మౌలిక వసతులు కల్పించిన జిల్లా యంత్రాంగానికి, మరియు జిల్లా కలెక్టర్ కి, చిత్తూరు పార్లమెంటు సభ్యులకు వి.రాజకుమార్ డీవీఎంసీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు, పలమనేర్, కుప్పం, నగిరి సబ్ డివిజన్లలో గత నెల సెప్టెంబర్ నుంచి 28.2.26 వరకు నిర్వహించిన ఎస్సీ ఎస్టీ కేసులు వారిగా 22 కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసి 20 మందికి బాధితులకు 39,25,000 రూపాయలు, జిల్లా కలెక్టర్ అనుమతితో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా బాధితులకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని వివరించారు.ఎస్సీ ,ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు బి మునీంద్ర నాయక్, వి రాజ్ కుమార్, టి వరలక్ష్మి, జీవి రమణ, సింహం పత్రిక , ఎం శేషాద్రి, కే శంకర్, ఎస్ మునుస్వామి, రఘురాం, ఎస్ రవి, ఏ కుమార్, సారథి, గిరిజన సంక్షేమ అధికారి, మూర్తి, ఇతరులు పాల్గొన్నారు,

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి రూరల్



అంగన్వాడి కేంద్రం టీచర్లకు సహాయకులకు ఎంపేడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు డాక్టర్లు సుధీర్ రంజిత నిర్వహించారు



అంగన్వాడీ సిబ్బందికి రక్త పరీక్షలు బీపీ షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్లు హరిత ప్రియాంక కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడి సిబ్బందికి సమతుల్య ఆహారం వ్యాయామం ఒత్తిడిని తగ్గించుకోవడం గురించి తెలియజేశారు మహిళలు ఆరోగ్యం కుటుంబా ఆరోగ్యానికి పునాది అని అశ్రద్ధ చేయకుండా తరచుగా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు హెల్త్ కార్డులు మంజూరు చేయుచున్న దృష్ట్యా ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆసియా బేగం సూపర్వైజర్లు మల్లీశ్వరి మంజుల ఆదిలక్ష్మి ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అంగన్వాడీ సిబ్బంది సహాయకులు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎస్వీ మహిళా వర్సిటీలో కదిరి మంగళం ప్రశాంతికి డాక్టరేట్ ప్రదానం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన స్నాతకోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ వేడుకలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమా చేతుల మీదుగా గాజులమండ్యం గ్రామానికి చెందిన కదిరి మంగళం ప్రశాంతి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే..గాజులమండ్యం గ్రామానికి చెందిన కదిరి మంగళం యోగేశ్వర్ రెడ్డి, వనజాక్షి దంపతుల ద్వితీయ కుమార్తె ప్రశాంతి, తన పరిశోధనలో చూపిన ప్రతిభకు గాను ఈ ఉన్నత పురస్కారాన్ని అందుకున్నారు. గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకోవడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రముఖుల అభినందనలు :ప్రశాంతి సాధించిన ఈ విజయానికి గాను సాయి గణేష్ విద్యాలయం కరస్పాండెంట్ జువ్వల ధనంజయ రెడ్డి, మరియు ప్రిన్సిపల్ చెంచురెడ్డి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ప్రశాంతి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు - జాయింట్ కలెక్టర్ గోవింద రావు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా సచివాలయంలో ముందస్తు




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్వో నరసింహులు, కలెక్టరేట్ మహిళా ఉద్యోగులతో కలిసి మహి ళా దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గతంలో మహిళలపై వివక్షలు ఉండేవని, కానీ ప్రస్తుతం మహిళలు ఉపాధి, ఉద్యోగాలు, రాజకీయాలు, శాస్త్ర సాంకేతిక రంగాలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. రాష్ట్రపతి స్థాయి పదవులు నుండి అంతరిక్ష రంగం వరకు మహిళలు తమ సత్తా నిరూపిస్తున్నారని తెలిపారు.మహిళలు పురుషులతో సమానమని, సమాజంలోని అన్ని రంగాల్లో వారు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గర్భధారణ సమయంలో మరియు ప్రసవం తర్వాత కూడా తల్లులు తమ సంతానం పట్ల లింగ వివక్ష చూపకూడదని, సమానత్వ భావన కుటుంబ స్థాయి నుంచే ప్రారంభం కావాలని సూచించారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో మహిళలే ముందుండాలని ఆయన అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళా జీవితంలో మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, సృష్టికి మూలం స్త్రీ అని పేర్కొన్నారు. మన జీవితంలో ధన లక్ష్మి, ధాన్య లక్ష్మి, సంతాన లక్ష్మి వంటి అనేక రూపాలలో మహిళల పాత్ర అత్యంత ప్రధానమని చెప్పారు. మహిళల తోడు లేకుండా పురుషుడి మనుగడ సాధ్యం కాదని అన్నారు. అందువల్ల మహిళలకు పురుషులతో సమానమైన గౌరవం ఇవ్వాలన్నారు.

# వంట గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం వినూత్న నిరసన

## - కట్టెల పొయ్యి వెలిగించి గ్యాస్ సిలిండర్ పక్కన పెట్టి ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ శనివారం సాయంత్రం తిరుపతి నగరంలోని యశోద నగర్‌లో సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెరిగిన గ్యాస్ ధరలతో ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని తెలియజేస్తూ కార్యకర్తలు కట్టెల పొయ్యి వెలిగించి, పక్కనే గ్యాస్ సిలిండర్‌ను పెట్టి “ఇక గ్యాస్ కొనలేం – – కట్టెల పొయ్యే దిక్కు” అంటూ నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరల భారంతో ప్రజలు మళ్లీ పాతకాలపు కట్టెల పొయ్యిలకు వెళ్లే పరిస్థితి తీసుకొచ్చిందని నిరసన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ రేపు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు కానుకగా వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ గ్యాస్‌పై రూ.115 ధర పెంచడం దారుణమని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే పెరిగిన ధరలతో కుటుంబాలు నెట్టుకురావడం కష్టమవుతున్న సమయంలో మరోసారి గ్యాస్ ధరలను పెంచడం మహిళలపై, పేద ప్రజలపై అదనపు భారంగా మారిందన్నారు. మహిళలు ఎక్కువగా ఉపయోగించే వంట గ్యాస్ ధరలను పెంచి మహిళా దినోత్సవం సందర్భంగా భారాలు మోపడం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని బయటపెడుతోందన్నారు.గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై ఇచ్చే సబ్సిడీలను తగ్గిస్తూ ప్రజలను మార్కెట్ ధరల భారానికి గురిచేస్తోందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెరగకపోవడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఒకవైపు కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ మరోవైపు పేద ప్రజలపై ధరల పెంపులతో భారాలు మోపడం కేంద్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఇంధన ధరలతో ప్రజల జీవనం రోజురోజుకూ భారంగా మారుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, ఎస్ జయచంద్ర, పి సాయి లక్ష్మి, ఆర్ లక్ష్మి, ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎం నరేంద్ర, ఏ రాధాకృష్ణ, ఆర్ మల్లికార్జున రావు, జి బాలసుబ్రమణ్యం,అక్బర్, నరేంద్ర, ముఖేష్, పద్మ, ప్రసూన, చినబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం సాధ్యమవుతుందని టూ టౌన్ ఎస్ఐ జ్యోతి అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులనుద్దేశించి జ్యోతి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు అగ్రస్థానంలోకి రావాలని ఆకాంక్షించారు. అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్టాలు, హక్కులపై అవగాహన కలిగిన మహిళలు చైతన్యవంతులవుతారని పేర్కొన్నారు. తద్వారా సాధికారత సాకారమవుతుందని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరసింహా రావు, ఎస్ఎఫ్ఐ నేతలు చుట్టు గురవయ్య, తులసి, నాగ, సుకుమార్, ఐద్వానేతలు రాధమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గమ్మ గ్రామోత్సవం

## - ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని సాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో శ్రీ దుర్గా దేవి, సింహవాహన, ధ్వజ, శిఖర, కలశ ప్రతిష్ట, పంచలోహ విగ్రహ చర ప్రతిష్ట మహోత్సవాలు భక్తీ శ్రద్దలతో కొనసాగుతున్నాయని ఆలయ వ్యవస్థాపకుడు, జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామశర్మ, బ్రహ్మశ్రీ శంకరమంచి సాయిప్రసాద్ నేతృత్వంలో 2వ రోజు మూల విరాట్, ఉత్సవమూర్తి గ్రామోత్సవం, ధ్వజయంత్ర ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్టలు, క్షీరాభిషేకం, శతచండీహోమాలు, పుష్పాభిషేకం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ నేడు చివరి రోజు శ్రీ దుర్గమ్మ ప్రతిష్ట మరియు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమాలు రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో నిర్వహించామన్నారు. అలాగే ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి రూ.80లక్షల రూపాయలు వచ్చిందని తెలిపారు. రవికుమార్ రెడ్డి తన సతీమణి మాజీ సర్పంచ్ మాచిరెడ్డి రాధికారెడ్డి సంకల్పంతో ఈ ఆలయాన్ని నిర్మించారని ఆయన తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఈ ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొని శ్రీ దుర్గమ్మ కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# శ్రీ విద్యాధరి పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవవేడుకలు

## టీచర్లకు చిరు సత్కారం అందజేసిన, సీ-ఈవో, గ్రంథాలయ చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల శ్రీ విద్యాధరి పాఠశా లలో , పాఠశాల సీ.ఈ.ఓ, కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాస రి భానుప్రకాష్ ఆధ్వర్యంలో ముం దస్తు మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులకు, బోధనేతర మహిళా సిబ్బందికి చిరుసత్కారం తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు ఓటు హక్కు కోసం, ప్రభుత్వ పదవుల హక్కులను, ఉపాధిలో లింగ వివక్షన పద్ధతులను ప్రతిఘటిం చారన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ పి. నాగరాజు, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ లు సందర్బంగా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర, నేటి తరానికి అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళుతుంది అన్నారు. మహిళల భాగస్వా మ్యం, వారి అమూల్యమైన విజయాలు నేటికీ మరువలేని అన్నారు. 8న ప్రపంచ వ్యాప్తం గా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకుంటారన్నారు. మహిళల హక్కులు గౌరవం సమానత్వం కోసం సాగిన పోరాటంకు గుర్తింపుగా ఈ దినోత్సవం ఏర్పడిందన్నారు. కుటుంబం నుంచి దేశం నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళ కృషి అపారమైందని వారన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి తండ్రిని పరామర్శించిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి తండ్రి నతానియల్ నరాల సంబంధమైన సమస్యలతో, వయోభారంతో కడపలో జగదీష్ న్యూరో కేర్ ఆసుపత్రిలో గత కోద్ది రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి ,మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, తదితరులు శనివారం ఆస్పత్రి చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరంవిజయ జ్యోతి ని అడిగి నతానియల్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా నతానియల్ ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

# భక్తి శ్రద్ధల మధ్య శ్రీ కల్కి భగవాన్ 77వ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్య పాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం లోని గోవర్ధనపు రంలొ ఏకం లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కల్కి భగవాన్ వారి 77వ జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించరు.ఈ సందర్భంగా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, భక్తులను నిర్వాహకులు ఆహ్వానించారు.జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ భగవాన్ పాదుకా పూజ, భజనలు, కోలాటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తజనులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సకల సంపదలు, కార్యసిద్ధి, ముక్తి చైతన్యం కలగాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.మండలంలోని గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల సమన్వయకర్త బొప్పన రమేష్ మాట్లాడుతూ, శ్రీ కల్కి భగవాన్ ఆశీస్సులతో భక్తులకు శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

# ప్రజాభూమి

**జనరల్**


**ఆదివారం, మార్చి 08, 2026** 



## మచిలీపట్నం వైస్ మెన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'

ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం:
స్థానిక మచిలీపట్నం క్లబ్, వైస్ మెన్ ఇంటర్నేషనల్ అజ్మీర్ బాబా సేవ సమాజం సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి సయ్యద్ బాజి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల ప్రాముఖ్యతను సమాజంలో వారి పాత్రను కొనియాడారు. సేవా కార్యక్రమంలో భాగంగా తొలుత సయ్యద్ పీర్, క్లబ్ సభ్యులు, సమాజ సభ్యులు కలిసి ఇందిరా గాంధీ, సరోజినీ నాయుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 'అన్నపూర్ణ వృద్ధాశ్రమం'లో ఉన్న వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ.. మహిళ లేనిదే సమాజం లేదని, సమానత్వం, సాధికారత విముక్తి కోసం పోరాడిన మహిళామూర్తులను స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. సుమారు 1400 ఏళ్ల క్రితమే మహ్మద్ ప్రవక్త తన సందేశంలో మహిళలపై వివక్ష చూపరాదని, తల్లి పాదాల చెంత స్వర్గం ఉందని బోధించారని గుర్తుచేశారు. మహిళా చైతన్యం మన ఇళ్ల నుండే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమాజ సభ్యులు, డాక్టర్ నాగేశ్వరరావు, సుబ్బారావు, నితిన్, అల్లాఉద్దీన్, ఇస్మాయిల్, షేర్ అలీ, కేదారి మరియు ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "అందరూ మహిళలను గౌరవించాలి" అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది.


## మచిలీపట్నం బస్టాండ్ కార్గో విభాగంలో పార్సిల్ కష్టాలు: గంటల తరబడి క్యూలో నిరీక్షణ





ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం:
మచిలీపట్నం, కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌లోని కార్గో సర్వీస్ (ఆర్టీసీ లాజిస్టిక్స్) విభాగంలో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది పార్శిళ్లు వచ్చే ఈ కేంద్రంలో సరైన సిబ్బంది లేకపోవడం లేదా నిర్వహణ లోపం వల్ల డెలివరీ తీసుకోవడానికి, పార్శిళ్లు పంపడానికి ప్రజలు గంటల తరబడి క్యూ లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిర్వహణ లోపం – ప్రయాణికుల ఆవేదనజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే పార్శిళ్లను సకాలంలో అప్పగించడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్శిల్ బుక్ చేయడానికి ఒకే కౌంటర్ ఉండటం, అది కూడా నెమ్మదిగా సాగుతుండటంతో క్యూ లైన్లు భారీగా పెరుగుతున్నాయి. ఎండ వేడిలో, సరైన వసతులు లేని చోట మహిళలు, వృద్ధులు సైతం నిలబడి వేచి చూడటం కలచివేస్తోంది.ముఖ్య సమస్యలు:కౌంటర్ల కొరత: రద్దీకి తగ్గట్టుగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడం.
సిబ్బంది కొరత: పార్శిళ్లను వెతికి ఇచ్చేందుకు సరిపడా సిబ్బంది లేకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోంది.వసతుల లేమి: క్యూలో నిలబడే వారికి నీడ లేదా కనీస సౌకర్యాలు లేకపోవడం.అధికారులు స్పందించాలి:వ్యాపార అవసరాల కోసం, అత్యవసర వస్తువుల కోసం కార్గో సేవలను నమ్ముకున్న వినియోగదారులు ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, మచిలీపట్నం బస్టాండ్ కార్గో విభాగంలో అదనపు సిబ్బందిని నియమించి, సేవలను వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కాల్పుల ఘటన.. టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తరలింపు



విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :
విజయవాడ బాలాజీ హోటల్ లాడ్జిలో పోలీసులపై ఓ వ్యక్తి కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కృష్ణలంక సీఐ నాగరాజు టాస్క్ ఫోర్స్ సీఐ చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. బాలాజీ హోటల్ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని సీఐ నాగరాజు తెలిపారు.

## విష్ణుభట్ల సూర్యనారాయణకు విక్కుర్తి ఘన నివాళి



అవనిగడ్డ/కోడూరు. ప్రజాభూమి ప్రతినిధి
కోడూరు మండలంలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత రెవెన్యూ అధికారి, ప్రముఖులు విష్ణుభట్ల సూర్యనారాయణకు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నేత విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఘన నివాళి అర్పించారు.విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన విష్ణుభట్ల సూర్యనారాయణ శుక్రవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ శనివారం ఉదయం విశ్వనాథపల్లి గ్రామంలోని గృహంలో సూర్యనారాయణ మృతదేహానికి పూలమాలలతో నివాళి అర్పించారు. కుమారులతో పాటు కుటుంబ సభ్యులను శ్రీనివాస్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విక్కుర్తి రాంబాబు, కేడీసీసీ జిల్లా మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్ర, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,పులిగడ్డ చంద్ర, నాగం బాపయ్య, మాచర్ల భీమయ్య, రేపల్లె ప్రతాప్, భూపతి నాంచారయ్య, రేపల్లె మునులయ్య, బర్మా బుజ్జి, రేపల్లె ఈశ్వరరావు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## కోడూరులో మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు





అవనిగడ్డ/కోడూరు. ప్రజాభూమి ప్రతినిధి
ఈరోజు కోడూరు ప్రధాన సెంటర్లో ఎం వి కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జరుగు పోతురాజు జరుగు రమణ. దివిసీమ గాంధీ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ఎం వి కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు నిర్విరామంగా కోడూరులో కొనసాగుతున్నాయి ఈ కార్యక్రమానికి కోడూరు చుట్టుపక్కల ప్రజలు విరివిగా పాల్గొని కృష్ణారావుకి ప్రతిరోజు న నివాళులు అర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కోడూరు జనసేన, తెలుగుదేశం, కూటమి నాయకులు, మండలి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## జిల్లా సమగ్ర నివేదికను తయారు చేయాలి: కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం ప్రతినిధి:
రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్న దృష్ట్యా అందుకు సంబంధించిన నివేదికలు సిద్ధం చేసి అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ల కాన్ఫరెన్స్కు అవసరమైన నివేదికలపై జిల్లా అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్కు అవసరమైన వివరాలతో కూడిన నివేదికను సత్వరమే తయారుచేసి సిపిఓ కు అందజేయాలన్నారు. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి కీలక పనితీరు సూచికలు (కే పి ఐ ) ప్రకారం లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ఏమైనా లోటుపాట్లు ఉంటే అందుకు గల కారణా లు వివరిస్తూ నివేదికలు అందజేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు క్షేత్రస్థాయిలో అందిస్తున్న పలు రకాల సేవలపై ప్రజల సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) ఎలాగుంది, అందులో పేలవమైన పని తీరు కనపరిచే ప్రదేశాలు, అందుకు గల కారణాలు, పనితీరు మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలపై నివేదిక అందజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రస్తావించిన అంశాలపై వివరాలను అందజేయాలన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన సంక్షిప్త వివరా ల ను కూడా అందజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల నుండి నివేది కలు అందిన తర్వాత జిల్లాకు సంబంధించిన సమగ్ర నివేదికను తయారు చేయాలని కలెక్టర్ సిపిఓ కు సూచించారు. ఈ వర్చువల్ కాన్ఫరెన్స్లో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేప చెట్టుకి పాలు

**బ్రహ్మంగారి కాలజ్ఞానంలో చెప్పినట్లుగా జరుగుతుండడంతో ఆశ్చర్యానికి గురవుతున్న గ్రామస్తులు**



నందిగామ ప్రజాభూమి: చందర్లపాడు మండలంలో బ్రహ్మబోట్ల వారి పాలెం గ్రా మంలో వేప చెట్టుకి పాలు కారటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గత రెండు రోజులుగా ఇలా వేప చెట్టుకు పాలు కారుతున్నాయని స్థానిక గ్రామస్తులు తెలియజేస్తున్నారు. శనివారం ఈ పాలు కారటం ఎక్కువైందని దాంతో స్థాని కంగా ఉన్న గ్రామస్తులు అందరూ కూడా ఈ వింత ఘటన ను తిలకించడానికి తండోపతండాలుగా వస్తున్నారు. ఏంటా వింత సంఘటనని పలువురు గ్రామస్తులు వారిలో వారు ఆశ్చర్యానికి గురై బ్రహ్మంగారు చెప్పినట్లు కాలజ్ఞా నంలో జరుగుతున్నట్లుగా ఉందని గుసగుసలాడుకుంటున్నారు. ఈ వింత సంఘటనను ఆ నోట ఈ నోట ఆ విన్న స్థానిక చుట్టుపక్కల గ్రామస్తులు కూడా ఈ సంఘటనను చూడటానికి వేలా దిగా తరలివస్తున్నారు. దాంతో ఆ గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ విషయం పట్ల విన్న పలువురు ప్రజలు వచ్చి ఈ సంఘటనను తమ చరవానీలలో బంధిస్తున్నారు. దాంతో ఈ మండలంలో ఈ సంఘటన పట్ల ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.



## ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో టమాటా రైతుల సమస్య పరిష్కారం

**మచిలీపట్టణం, ఉయ్యూరు రైతు బజారుల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు**





అవనిగడ్డ,ప్రజాభూమి ప్రతినిధి
అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో టమాటా రైతుల సమస్య పరిష్కారమైంది. కూరగాయల పంటలకు గుర్తింపు పొందిన మోపి దేవి మండల పరి ధిలోని కోసూరువారిపాలెం, నాగా య తిప్ప, మోపిదేవి లంక గ్రామాల్లో నుంచి ప్రస్తుతం టమాటా దిగుబడి అత్యధికముగా ఉన్న నేపథ్యంలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారంపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దృష్టి సారించారు. తద్వారా శనివారం మోపిదేవి మండల టమాటా రైతులు తామే నేరుగా మచిలీపట్టణం, ఉయ్యూరు రైతు బజారుల్లో విక్రయించుకునేందుకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారు. నియోజ కవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిత్యానంద రావు, తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాధ్, అవనిగడ్డ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి నల్లగట్ల రమేష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రత్యేక స్టాల్స్ ద్వారా టమాటా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. టమాటా స్టాక్ విక్రయాలకు మార్గం సుగమం కావటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.



## ప్రకృతి వ్యవసాయం లాభసాటి సాగుకు మార్గం: మంత్రి సవిత

**ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్**

విజయవాడ సెంట్రల్ ప్రజా భూమి ప్రతినిధి



వ్యవసాయం లాభసాటిగా మారాలంటే రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్‌లో ఆర్థికంగా బలహీన వర్గాల రైతుల కోసం ప్రకృతి వ్యవసాయ విధానం పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన రైతులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై నిపుణులతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. దేశంలో అత్యధిక మందికి వ్యవసాయమే జీవనాధారమని పేర్కొంటూ, ప్రస్తుతం ఎరువులు, పురుగు మందుల ఖర్చులు విపరీతంగా పెరిగి రైతులకు భారం అవుతున్నాయని తెలిపారు. రసాయనాలపై ఆధారపడకుండా సహజ వనరులతో వ్యవసాయాన్ని కొనసాగిస్తే రైతులకు ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని చెప్పారు.జీవామృతం, ఘనజీవామృతం వంటి సహజ వనరులతో పంటలు పండించవచ్చని, సహజ పద్ధతులతో సాగు చేయడం వల్ల నేల సారం కూడా పెరుగుతుందని మంత్రి వివరించారు. ప్రస్తుతం ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయని, ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్, అధిక ధర లభిస్తున్నాయని చెప్పారు. ఆర్గానిక్ ఆహారం తీసుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన రైతులు ప్రకృతి సాగుపై దృష్టి సారించి అధిక లాభాలు సాధించా లని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. సునీత మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాల రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ప్రకృతి వ్యవసాయం వంటి పద్ధతులను ప్రోత్సహించడం అవసరమని చెప్పారు. సహజ వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.మాజీ ఐఏఎస్ అధికారి పి.వి. విజయ్ కుమార్ ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొని ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాల కోసం నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను రైతులు క్రమంగా అవలంబించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన కూరగాయలు, అపరాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మంత్రి సవిత పరిశీలించారు. పంటల ఉత్పత్తిలో ఏయే సేంద్రీయ ఎరువులు ఉపయోగించారో రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందిస్తున్నందుకు రైతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్, ఆర్యవైశ్య, క్షత్రియ కార్పొరేషన్ల ఎండీ ఎం. మహేశ్వర్ రెడ్డి, కమ్మ, రెడ్డి, ఈబీసీ కార్పొరేషన్ల ఎండీ జి. భీమశంకర్ రావు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఎండీ చిన్నబాబు, రైతు సాధికార సంస్థ ప్రతినిధులు గోపిచందు, విజయ్ పాల్గొన్నారు.




## 16న పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణ

**58 అడుగుల ఎత్తులో అమరజీవి కాంస్య విగ్రహం**
**సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ**
**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**అమరజీవి స్మృతి వనం పరిశీలించిన మంత్రి సవిత**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :
అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగ ఫలితం భావితరాలకు తెలియజేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న ఆయన విగ్రహ పనులను శనివారం మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మృతి వనంలో ఆయన కాంస్య విగ్రహాన్ని అమరజీవి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తోందన్నారు. అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఎత్తైన ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే స్మృతి వనం లక్ష్యమన్నారు. ఈ నెల 16న అమరజీవి 125వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహావిష్కరణను చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు తరలిరానున్నారన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసిన రోజును రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. వాసవీ మాత పేరుతో ఆమె జన్మించిన పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మార్చామని మంత్రి సవిత తెలిపారు. అంతకు ముందు ఆమె, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పొట్టి శ్రీరాముల విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలకత్తా ఉగాది విశిష్ట పురస్కారానికి బుద్ధప్రసాద్

**ప్రకటించిన కలకత్తా ఆంధ్ర సంఘం**
**ఈ నెల 29వ తేదీ పురస్కారం అందుకోనున్న బుద్ధప్రసాద్**



అవనిగడ్డ, ప్రజాభూమి ప్రతినిధి
కలకత్తా ఆంధ్ర సంఘం వారి ఉగాది విశిష్ట పురస్కారానికి అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాల చైర్మన్, రాష్ట్ర అసెంబ్లీ నైతిక విలువల కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ఎంపికయ్యారు. కలకత్తా ఆంధ్ర సంఘం 90వసంతాల తెలుగు వెలుగులు కార్యక్రమం ఈ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలు పురస్కరించుకొని బుద్ధప్రసాదుకు "ఉగాది విశిష్ట పురస్కారం" ప్రదానం చేయనున్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తులలో ఒకరిగా, విద్యా, సాంస్కృతిక రంగాలలో చేస్తున్న నిరంతర కృషి, తెలుగు భాష వికాసానికి అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించనున్నట్లు తెలిపారు.

## ఫలించిన ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని ) కృషి

**- జగ్గయ్యపేట మున్సిపాలిటీ హోదా పెంపు**
**- గ్రేడ్-|| నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్**
**- 2022-23, 2024-25 ఏడాదికి ఆదాయ, వ్యయాలు.. పరిగణన లోకి తీసుకుని హోదా పెంపు నిర్ణయం**
**- పురపాలక సంఘం హోదా పెంపుకు స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌తో కలసి విశేష కృషి చేసిన ఎంపీ కేశినేని చిన్ని**

విజయవాడ సెంట్రల్ ప్రజభూమి ప్రతినిధి :
విజయవాడ : జగ్గయ్యపేట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తా...కృషి చేస్తా అన్న మాటలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) నిలుపుకున్నారు. పురపాలక సంఘం హోదా పెంపు కోసం స్థానిక శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులతో కలసి పలు దఫాలుగా ఎంపీ శివనాథ్ సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో మాట్లాడారు. గత ఏడాది మే 20వ తేదిన జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలోనూ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారంకు, హోదా పెరుగుదలకు కృషి చేస్తానని చెప్పారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఇంకా అభివృద్ధి చెందాలి. పన్నులు పెరగకుండా, ఖర్చులు తగ్గించి ఆదాయం పెరిగే విధంగా చూడాలి.

మున్సి పాలి టీ అభివృద్ధికి కావాల్సిన సహకారం అందిస్తానని జగ్గయ్యపేట మున్సిపల్ కా ర్యాలయంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఎంపీ శివనాథ్ చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యతో కలసి సమావేశంలో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ హోదా పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రల సహకారంతో మున్సిపాలిటీ హోదా పెరుగుదలకు కృషి చేయగా ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జగ్గయ్యపేట మున్సిపాలిటీని గ్రేడ్-|| నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. జగ్గయ్యపేట 1982లో పంచాయితీగా ఏర్పడింది. అనంతరం 2001లో గ్రేడ్ 3 మున్సిపాలిటీగానూ, 2009లో గ్రేడ్ `2 మున్సిపాలిటీగానూ అభివృద్ధి చెందింది. అయితే ప్రస్తుతం జగ్గయ్యపేట పురపాలక సంఘంలో 80వేల మంది జనాభాతో పాటుగా ఆదాయ పరంగానూ పరిస్థితి మెరుగ్గానే ఉండటంతో మున్సిపాలిటీ గ్రేడ్-|| నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలని ఎంపీ , ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ పలు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తుతం గ్రేడ్-|| నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడంతో జగ్గయ్యపేట మరింతగా అభివృద్ధి చెందనుంది. ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ స్థాయి అధికారి, ఇద్దరు డీఈలు ఇకపై ఉండనున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి నిధుల కేటాయింపు సైతం మెరుగు కానుంది. రూ.40లక్షల వరకు అభివృద్ధి పనులకు స్థానికంగానే మంజూరులు చేసేకునే వీలు కలుగుతుంది. పారిశుధ్య కార్మికుల వేతనాలు కూడా సకాలంలో అందే ఆస్కారం కలుగుతుంది. ఇలా అనేక ప్రయోజ నాలు చేకూరనున్నాయి. గ్రేడ్-|| నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా జగ్గయ్యపేట మున్సిపాలిటీని అప్ గ్రేడ్ చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్, మంత్రి నారాయణతో పాటుగా ఈ కృషిలో తనకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రలకు ఎంపీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మచిలీపట్నం. ప్రజాభూమి ప్రతినిధి
-జిల్లా కేంద్ర గ్రంథాలయం,మచిలీపట్నం నందు శనివారం ఉదయం మీటింగ్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు గ్రంథాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, స్టూడెంట్స్ కు వివిధ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో భాగంగా మహిళల వివిధ గేమ్స్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ కార్యదర్శి వి. రవికుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సృష్టికి ప్రతి సృష్టి స్త్రీ అని,తల్లిగా,,



సోదరిగా,, ఇల్లాలిగా,, నేచ్చలిగా ,,ఓర్పుకు,, నేర్పుకు, ఓదార్పుకు,, చిరునామా మహిళ అని కొనియాడారు.. వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల హక్కులు,,సాధికారత,, సామాజిక,, ఆర్థిక,,రాజకీయ,, సాధనాలు గా వారిని.ఈరోజు స్మరించుకొనటం ముదావహం అన్నారు ఐక్యరాజ్యసమితి గుర్తింపుతో ఈరోజు సమానత్వం కోసం అవగాహన కోసం ఈ వేడుకలు అన్నారునిర్వాహకులు డిప్యూటీ లైబ్రేరియన్ బీరం.వెంకటరమణ మాట్లాడుతూ మహిళల గౌరవం,, సమానత్వం,, కోసం పోరాటాలు జరిగాయని చరిత్రలో అమెరికా మహిళా ఉద్యమం ప్రథమం అని,, ప్రతి సంవత్సరం మార్చి 8న దీనిని జరుపుకుంటామన్నారు ..ముఖ్యంగా మహిళలను గౌరవించుకోవడానికి మహిళా దినోత్సవం గుర్తింపు తెచ్చింది అన్నారు.. పోలీస్ డిపార్ట్మెంట్ వారు ""ఓపెన్ హౌస్"" అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ శ్రీ ఐ.వి. వి. రామారావు, కె.వి.వి.ఎన్.బసవేశ్వర రావు,, కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది,,,రిఫరెన్స్ స్టూడెంట్స్ మహిళా పాఠకులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం తేనేటి విందుతో కార్యక్రమం ముగిసినది.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

## చాంబర్స్ చైర్మన్ కెవిఆర్ నరసింహారావు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్జీ జీవో అధ్యక్షులు గుడాల హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చాంబర్స్ చైర్మన్ శ్రీ కె.వి.ఆర్ నరసింహారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎన్జీవో అధ్యక్షులు యు వి పాండురంగారావు మాట్లాడుతూ ఆధునిక యుగంలో స్త్రీ అన్ని విధాలుగా అణిచివేతకు గురైనదని ప్రస్తుతం స్త్రీ అన్ని విధాలుగా రాణిస్తుందని బాలికలు ఎం పవర్ మెంట్ తో ముందుకు సాగాలన్నారు సిఐ కే .రజిని కుమార్ మాట్లాడుతూ మహిళలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి వ్యక్తిగత భద్రతతో ధైర్యంగా తమగా రక్షణ పొందాలన్నారు. బిజెపి కిసాన్ మోర్చా మెంబెర్ అల్లూరి పద్మ వర్మ మాట్లాడుతూ ప్రతి స్త్రీ రాష్ట్రాన్ని దేశాన్ని పరిపాలించే విధంగా ఎదగాలని అన్నారు. పాలకొల్లు ఏరియా ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ యర్రా మాదురి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించుటకు ప్రతి స్త్రీ ఆరోగ్యం. ఆహారపు అలవాట్లు పట్ల శ్రద్ధ వహించి తమ ఆరోగ్యం కాపాడుకోవాలని. తమ వంతు కృషిగా వైద్య సేవలు అందించుటకు ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ సెక్రటరీ కేవీ సీతారామరాజు , ట్రెజరర్ ప్రవీణ్ భాను ని , సిడిపిఓ ఎం ఉమా ని ,



డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఉషా సత్య దేవి నీ, డాక్టర్ యర్రా మాధురి నీ, బి విజయలక్ష్మి నీ, వై లలిత నీ , శాంతి సురేఖ నీ , ఎన్ గౌతమి నీ, జ్యోతి నీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ ద్వారా సత్కరించారు.

అనంతరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేకంగా కవి మామిడి శెట్టి శ్రీనివాస్ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు "మహిళా సాధికారిత వాస్తవాలు. విరోధ భావాలు" పై వ్యాసరచన పోటీలు నిర్వహించి దీనిలో ప్రథమ ఏ మధులత, ద్వితీయ సువర్ణ కుమారి, తృతీయ భాగ్యశ్రీ. కన్సిలేషన్స్ స్వాతి. మాధురి బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి జీవో నాయకులు కిరణ్మయి, అనురాధ, సతీష్ రెడ్డి. జి సునీల్. రాజేష్ బాబు. వెంకటలక్ష్మి, సుజాత , డాక్టర్ జయ దుర్గ, మార్తమ్మ, అనిత, అమలేశ్వరరావు, దివాకర్ బాబు. గాయత్రి, ప్రియాంక, ఎ ఎస్ ఐ.ఎస్ మార్లింగం, పెన్షనర్ అసోసియేషన్ సెక్రటరీ పీస్ ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ యానం బీచ్ కు "బ్లూ ఫ్లాగ్" గుర్తింపు రావాలి



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఎస్. యానాం బీచ్ ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆనందరావు అసెంబ్లీలో కోరారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందే '( బ్లూ ఫ్లాగ్ ) హోదా పొందేందుకు ఈ బీచ్ అన్ని విధాలా అర్హమైనదని, దీనివల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి స్థానికులకు ఉపాధి లభిస్తుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే ఆనందరావు

## టిడిపి మండల అధ్యక్షుడుగా రెండవసారి ములిశెట్టి నాగు ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు



తెలుగుదేశం పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షునిగా ములిశెట్టి నాగేశ్వరరావు శనివారం నాడు రెండవసారి ఎంపికైన సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం లో జరిగిన ఈ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో పార్టీ మండల సెక్రెటరీగా చుంచు సత్యనారాయణ తో పాటు 15 గ్రామపంచాయతీలకు చెందిన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బోరగం శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పార్టీని అట్టిపెట్టుకొని ఉండటమే కాకుండా పార్టీ అభివృద్ధి కోసం నాయకులూ కార్యకర్తలకు ఎన్నెముకల ఉండి మండల ప్రజల విశ్వాసాన్ని పొందిన ఏకైక యూత్ నాయకుడు నాగేశ్వరరావు అని కొనియాడారు.

అనంతరం పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ అనపర్తి నారా యణ మాట్లాడుతూ యుక్తవయసులోనే ఇంత ప్రజాదారణ పొందిన నాయకుడిని నేను ఇంతవరకు చూడలేదని అన్నారు. తెలుగుదే శం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలో కష్టపడే వారిని గుర్తిస్తారని అదే బాటలోనే నడిచిన నాగునీ రెండోసారి అధ్యక్షుడిగా చేశారని తెలిపారు .ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొల్లు కృష్ణార్జునరావు, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు ,సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, సరిహద్దు సత్యనారాయణ, వెంకటరమణ ,రమణ రాజు ,పులి శ్రీనివాస రావు, రమణయ్య, యూత్ నాయకులు ఉదయ్ హరిబాబు ,నరేందర్ రాజు, పాదం రాము ,తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌లో.... లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ను 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా 3వ అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది మాట్లాడుతూ.. ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన న్యాయపరమైన సలహాలు, సూచనలు తెలియజేయడంలో లీగల్ ఎయిడెడ్ క్లినిక్ కీలకమైన పాత్ర పోషిస్తాదని ఆమె తెలిపారు. న్యాయంపై అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది తమ హక్కులను వినియోగించుకోలేక పోతున్నారని, తమ కేసులను ఎలా పరిష్కరించుకోవాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. అలాంటి వారికి ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు ఒక ప్యానల్ అడ్వకేట్ ఈ క్లినిక్ల్ లో అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైయే ప్రజలు తమ కేసులకు సంబంధించిన న్యాయ సలహాలు, సూచనలు ఉచితంగానే పొందవచ్చన్నారు. ప్రధానంగా మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఎన్నో ఏళ్లగా పరిష్కారం కానీ కేసులను ఇరు వర్గాల పరస్పర ఒప్పందంతో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 14న నిర్వహించే ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఈ లీగల్ ఎయిడెడ్ క్లినిక్ ద్వారా ప్రజలు తమ న్యాయపరమైన సందేహాలు, సమస్యలపై ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చున్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ లీగల్ ఎయిడెడ్ క్లినిక్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. న్యాయపరమైన సలహాలు సూచనలు అవసరం ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి.తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, ప్యానల్ అడ్వకేట్ ఏ.సునీల్ కాంత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ




ఏపీజేఎసీ అమరావతి మహిళా విభాగం, కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, జిల్లా రెవెన్యూ అధికారి టి.తిప్పే నాయక్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎస్.రామ్మోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల నుండి వచ్చిన మహిళలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని నృత్య ప్రదర్శనలు, ఆటల పోటీలు పాల్గనగా, విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. మహిళలందరూ ఆనందోత్సాహాలతో ఈ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఏపీజేఎసీ అమరావతి మహిళా విభాగం, కాకినాడ జిల్లా చైర్‌పర్సన్ చల్లా సంధ్యా రాణి, జనరల్ సెక్రటరీ పి.శిరీష, విమెన్ వింగ్ సభ్యులు సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఎన్ ఎం ఎం ఎస్ ఫలితాలలో కాజులూరు విద్యార్థుల విజయభేరి

ప్రజాభూమిప్రతినిధి-కాజులూరు



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు సంబంధించిన పరీక్షలో కాజలూరు ఉన్నత పాఠశాల నుండి 7 గురు విద్యార్థులు భవ్య శ్రీలత, బేబీ జాహ్నవి, అనుష్క, అక్షిత, హేమశ్రీ, లలితాదిత్య, కార్తికేయరాజు లు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలియజేశారు. ఎంపికైన వీరందరికీ ఇంటర్మీడియట్ వరకూ 4 సంవత్సరాలు పాటు సంవత్సరానికి 12వేల రూపాయలు కేంద్రప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు అకడమిక్ కరికులంతో పాటు ఈ పరీక్ష కోసం అవసరమైన సిలబస్ ను కూడా అదనంగా సాధన చేసి స్కాలర్ షిప్ సాధించినట్లు తెలియజేశారు. విద్యార్థులు స్కాలర్ షిప్ సాధించేలా తర్ఫీదు నిచ్చిన ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, శివ ప్రసాద్, బాషా, బుజ్జిబాబు, సుజాత, రాజ రాజేశ్వరి, విజయలక్ష్మి, శివకృష్ణ లను అభినందించారు. స్కాలర్ షిప్ సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు మరింత ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో ఎంపికవ్వాలని పిలుపునిచ్చారు. స్కాలర్ షిప్ కి ఎంపికైన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, కమిటీ సభ్యులు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్, కూటమి నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు సత్య ప్రసాద్, హరినాథ్,శ్రీనివాసరావు, శ్రీషా లక్ష్మీ కామేశ్వరి, గీతా కృష్ణవేణి,నాగేశ్వరి,మాణిక్యాంబ, ఈశ్వరరావు, రామకృష్ణ, యుగంధర్,పద్మావతి, భవానీ, సురేఖ, సత్యనారాయణ, వెంకట రమణి తదితరులు అభినందించారు

# మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## మాజీ ఎంపీ చింతా అనురాధ

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువు - మహిళలపై పెరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళనకరం మహిళల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వంవైయస్ జగన్ పాలనలో జరిగిన మేలును తలుచుకుంటూ, నేటి పరిస్థితులపై బాధ పడుతున్న అక్కచెల్లెమ్మలు ఇప్పటికైనా ఆర్భాట ప్రచారాలు మానుకొని నిజమైన సేవలు అందించాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్ లోని అక్కాచెల్లెమ్మలకు నిజమైన సాధికారత లభించేలా చిత్తశుద్ధితో వ్యవహరించాలని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో ఒక వెలుగు వెలిగిన సోదరీమణులు ఇప్పుడు చిన్నబోతు న్నారని ఆమె పేర్కొంటూ, మహిళల కోసం ప్రధానంగా వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ చేయూత, అమ్మఒడి, సున్నా వడ్డీ, వైయస్ఆర్ కాపు నేస్తం, వైయస్ఆర్ ఈ బి సి నేస్తం, విద్యా/వసతి దీవెన వంటి పథకాలే కాకుండా పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలతో లక్షలాది మంది మహిళలకు సొంత ఆస్తిని అందించిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు. కోట్లాది మంది అక్కచెల్లెమ్మలకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేరుగా తమ ఖాతాల్లోకి సుమారు ?1.89 లక్షల కోట్లు వేశారని కానీ నేటి కూటమి ప్రభుత్వం మాత్రం నిలువునా ముంచుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు అనురాధ పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అంటూ ఊదర కొట్టి, దొంగ బాండ్లను పంపించిన బాబు ఇప్పటి వరకూ, 18 నుంచి 59 ఏళ్ల లోపు మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా ఏడాదికి రూ.18 వేలు, 50 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నెలకు రూ.4 వేల చొప్పున పెన్షన్, సున్నా వడ్డీతో మహిళా పొదుపు సంఘానికి రూ.10 లక్షల చొప్పున రుణాల ఊసు ఎత్తడం లేదని, అరకొర పథకాలు అమలు చేస్తూ ఎంతసేపు ప్రచార ఆర్భాటంతో గడుపుతు న్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. మరో పక్కన వైయస్ జగన్ మోహన్ రెడ్డి సొంత సోదరుడిలా అండగా నిలబడి మహిళల భద్రత కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దిశా చట్టం, దిశా యాప్ మొదలైన వాటికి బాబు తూట్లు పొడిచారని, అందుకే రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, మహిళల సంక్షేమానికి మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలపై జరుగు తున్న దాడులు, దౌర్జన్యాలను అరికట్ట డానికి కఠిన చర్యలు తీసుకోవాలని చింతా అనురాధ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,



## డిగ్రీ కళాశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

-కళాశాల ప్రిన్సిపాల్ డా.డి సునీత పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. సునీత మాట్లాడుతూ పి.ఎం ఉషా ఆర్థిక సహాయంతో 5 కోట్లతో జరిగే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. అదే విదంగా వార్షిక ప్రణాళికలు తెలియజేశారు . విద్యార్థులకు కనీసం 21 సంవత్సరాలు రాకుండా వివాహాలు చేయవద్దని, లింగ బేధం లేకుండా అందరినీ సమానంగా చూడాలని, క్రమం తప్పకుండ కళాశాలకు హాజరయ్యేటట్టు చూడాలని తల్లిదండ్రులను కోరారు. తరువాత తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి బహుమతులు అందసేశారు. ఈ కార్యక్రమమంలో తల్లిదండ్రులు వారి అభిప్రాయాలు తెలిపారు. కళాశాలలో ఉండే పురుష సిబ్బంది కళాశాల మహిళా సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వి రామరావు , కె సురేశ్ , డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ మరియు అధ్యాపకేతర సిబ్బంది ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

### రత్నం పేట మునిసిపల్ హై స్కూల్‌లో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రాపురం

రామచంద్ర పురం లోని రత్నంపేట మునిసిపల్ హైస్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్ శ్రీనివాస పద్మావతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయిని లను మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ను ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పూర్వ కాలంలో స్త్రీ లకు చదువుకునే అవకాశం లేదు. కానీ నేడు అందరికీ విద్య అందుబాటు లోకి రావడంతో ప్రస్తుత కాలంలో మహిళ లందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ధీటుగా రాణిస్తున్నారు అని ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి అన్నారు. సమాజం లో ఏదైనా సాధించాలంటే విద్య చాలా అవసరమని కావున ప్రతి ఒక్కరూ శ్రద్ధ గా చదవాలని విద్యార్దిని విద్యార్దులు కు సూచించారు. ఇంత ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను నిర్వహించిన ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు

## ఏలూరు లో హోటల్ పై విజిలెన్స్ శాఖ, ఆహార భద్రత తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

విజిలెన్స్ ఎస్ పి , ఏలూరు వారి ఆదేశాల మేరకు విజిలెన్స్ శాఖ అధికారులు, ఆహార భద్రతా తనిఖీ అధికారులు సంయుక్తంగా ఏలూరు పట్టణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అప్పలరాజు హోటల్ వద్ద ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీ సందర్భంగా హోటల్‌లో ముందుగా తయారు చేసి నిల్వ ఉంచిన పలు ఆహార పదార్థాలను అధికారులు పరిశీలించారు. వాటిలో ముఖ్యంగా చికెన్ ఫ్రై వంటి ఆహార పదార్థాలు నిల్వ ఉంచిన విధానం వాటి రంగు పరిశీలించినప్పుడు, వాటిలో కృత్రిమ రంగులు కలిపి ఉండవచ్చనే అనుమానం వ్యక్తమైంది. ఆ అనుమానం నివృత్తి చేయుటకు, ఆహార నాణ్యతను నిర్ధారించుటకు, సంబంధిత అధికారులు చికెన్ ఫ్రై నమూనాలను సేకరించి ప్రయోగశాలలో విశ్లేషణ (ల్యాబ్ పరీక్ష) కోసం పంపించారు. అదనంగా,ఆహార పదార్థాల తయారీ విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, నిల్వ విధానం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించి, హోటల్ నిర్వాహకులకు ఆహార భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ సబ్-ఇన్స్పెక్టర్ కె. నాగరాజు ఆహార భద్రతా తనిఖీ అధికారులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి తనిఖీలు కొనసాగించబడతాయని అధికారులు తెలిపారు.

## రావులపాలెం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా కంఠంశెట్టి శ్రీనివాస్

-ఎమ్మెల్యే బండారు ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కంఠంశెట్టి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన కంఠంశెట్టి శ్రీనివాసరావు శనివారం ఎమ్మెల్యే బండారును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిని కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కంఠంశెట్టి శ్రీనివాసరావును అభినందించి శాలువాతో సత్కరించారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి రైతులు, వ్యాపారులకు మరింత సౌకర్యాలు కల్పించేలా పనిచేయాలని సూచించారు. మార్కెట్ యార్డు కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు స్థానిక నాయకులు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలంలోని పెద్ద పులి చంచారం...

## ఒక ఆవు, దూడని చంపిన పులి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం అడ్డతీగల పరిసరాల లోను కంబాలపాలెం పరిసర ప్రాంతాల్లోను పెద్దపులి సంచరిస్తుందనే ఆనవాళ్లు శనివారం కనిపించాయి. పెద్ద పులి అడ్డతీగల మండలం కృష్ణవరం గ్రామ సమీపంలో లోకి శుక్రవారం రాత్రి చేరుకొని చేను మకాం లో ఉన్న ఆవు దూడ పై దాడి చేసి చంపింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఏలేశ్వరం ఎం ఆర్ ఓ కే. కుశరాజు రెవిన్యూ ఇన్స్పెక్టర్ పొన్నాలు ఆ గ్రామనికి వెళ్లి ప్రజలను అప్రమత్తం చేసారు. పులి సంచరించే చుట్టూ ప్రక్కల గ్రామాల్లో కూడా ప్రజల ను అప్రమత్తం చేసేందుకు ఆయా గ్రామాల్లోని ప్రజలకు టాముకు వేయించడం విషయాన్ని తెలిపారు. అలాగే పెద్ద పులి విషయం లో సాయంత్రం నుంచి ఉదయం 9 గంటల వరకు ఎవ్వరు బయటకు రావద్దని ప్రజల ను డప్పు ద్వారా చాటింపు వేయించారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల ప్రజలకు స్వయంగా సూచనలు తహసీల్దార్ కే





కుశరాజు ప్రత్యేక శ్రద్ద వహించారు. అలాగే అటవీ శాఖధికార్లు కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించి పులి పాదముద్రాలను సేకరించారు. ఏలేశ్వరం ఎస్ ఐ రామలిగేశ్వరావు కూడా ఆ ప్రాంతానికి ప్రజల కు దైర్యం చెప్పి ఎవ్వరు రాత్రి సమయం లో చంచరించ వద్దని తెలిపారు. ఆ చుట్టూ ప్రక్కల గ్రామాలో డప్పు చాటింపు ని వేసి ప్రజలు ధైర్యంగా ఉండాలని. ఇళ్ల నుండి ఎవరూ బయటికి రావద్దని ఏలేశ్వరం ఎమ్మార్వో కుష రాజు ఆర్ ఐ పొన్నలు అన్నారు. డ్రోన్ సహాయంతో పులి జాడ కనిపెట్టి పనిలో నిమగ్నమైన ఏలేశ్వరం అడవి శాఖ అధికారులు ఉన్నారు. ఏలేశ్వరం మండలం మర్రి వీడు కంబాలపాలెం పరిసర ప్రాంతాల ప్రజలు ఎవరు భయపడవద్దని ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా అన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ పులి సంచరిస్తున్న జాడలు అటవీ శాఖ అధికారులు పులిని బంధించేందుకు ప్రయత్నిస్తున్నారని కాబట్టి ఎవరు భయపడవద్దని దైర్యం చెప్పారు.

# కేంద్ర స్కాలర్ షిప్ పరీక్షల్లో ఎన్.కొత్తపల్లి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

విద్యలో ప్రతిభ కనబరిచే పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నివ్వాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ( ఎన్ ఎం ఎం ఎస్ ) ఎంపిక పరీక్షల్లో ఉప్పలగుప్తం మండలం, ఎన్ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు . ఈ పాఠశాల నుండి పరీక్షలు వ్రాసిన నాగిడి శ్రీలక్ష్మి పార్వతి, పెమ్మాడి శ్రీలక్ష్మి, కొంకి బ్లేస్సి, సాకా ప్రశాంత్, కొప్పాడి పోశ్య ప్రవళిక, రాగుర్తి దర్శిని ప్రియ, ఆకుల కావ్యలు స్కాలర్షిప్ లకు ఎంపికయ్యా



రు. ఈ కేంద్ర స్కాలర్షిప్ కు ఎంపికైన ఏడుగురులో ఆరుగురు యసి,బిసి కి చెందిన విద్యార్థుని లే కావడం విశేషంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం 8వ తరగతి చదువు తున్న ఈ విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి రు.12,000 చొప్పున మొత్తం రు 48000 లు కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనంగా అందజేస్తారు. ఈ పాఠశాలలో పని చేస్తున్నఉపాధ్యాయుడు లంకే శ్రీనివాసరావు గైడ్ గా పనిచేసివిద్యార్థులచే పరీక్షలు వ్రాయించారు. పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ టీచర్ ఇక్కడే కాదు ఏ పాఠశాలలో పనిచేసినా పేద విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రతిభను వెలికి తీసి కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాలకు అర్హులుగా చేస్తారు. గతంలో కాట్రేనికోన హైస్కూల్లో పనిచేసిన పుడు10 మంది విద్యార్థులను, మురమళ్ళ హై స్కూల్లో మొదట ఏడాది 11 మందిని,రెండో ఏడాది 14 మందికి శిక్షణ ఇచ్చి ఉపకార వేతనాలు కు ఎంపికయ్యాలా కృషిచేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు కేంద్ర ఉపకార వేతనా లకు ఎంపికయ్యారని, గైడ్ గా పని చేసిన టీచర్ హేమ శ్రీనివాసరావును, విజేత లైన విద్యార్థులను హెచ్ఎం కొప్పిశెట్టి రాజేశ్వరి అభినందించారు. జిల్లాలోనే పాఠశాలకు రెండవ స్థానం రావడం గర్వకారణం అని హెచ్ఎం అన్నారు.

# అధిక లోడ్, మార్గదర్శకాలు ఉల్లంఘించిన రెండు ఇసుక లారీలు సీజ్

- అపరాధ రుసుము కింద రూ.1,74,000 వసూలు
- తూర్పుగోదావరి జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో నియమాలను ఉల్లంఘించి అధిక లోడ్‌తో ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలపై చర్యలు తీసుకున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు, రవాణా శాఖ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేస్తున్న నేపథ్యంలో, అధిక లోడ్‌తో ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను గుర్తించి సీజ్ చేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధిక లోడ్ తో ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించి, శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా శనివారం రాజానగరం హైవే పరిధిలో, అదే విధంగా లాలా చెరువు సమీపంలో పరిమితికి మించి అధిక ఇసుక లోడ్‌తో వెళుతున్న రెండు లారీలను రవాణా అధికారులు పట్టుకుని సీజ్ చేశామన్నారు. అనంతరం సంబంధిత నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి మొత్తం రూ.1,74,000 అపరాధ రుసుము విధించి వసూలు చేసినట్లు జిల్లా రవాణా అధికారి తెలిపారు. సీజ్ చేసిన వాహనాలకు విధించిన అపరాధ రుసుము చెల్లించిన అనంతరం వాటిని విడుదల చేసినట్లు తెలిపారు. పరిమితికి మించి ఇసుక రవాణా చేయడం వల్ల రహదారులపై ఇసుక జారిపడి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి ఘటనల వల్ల గతంలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన, ఆసుపత్రి పాలైన సందర్భాలు కూడా చోటు చేసుకున్నాయని అధికారులు తెలిపారు. అందువల్ల ఇసుక రవాణా చేసే వాహన యజమానులు, డ్రైవర్లు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఇసుకను నిర్ణీత పరిమితి మేరకు మాత్రమే లోడ్ చేయాలని, అలాగే రహదారులపై ఇసుక చిందరగోళం కాకుండా తప్పనిసరిగా టార్పాలిన్ కప్పి రవాణా చేయాలని రవాణా శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

# మన భాషను మనమే పరిరక్షించుకోవాలి - భావితరాలకు ఆదర్శం కావాలి:సిడం అర్జు

ప్రజా భూమి ప్రతినిధి చింతూరు.

మన భాష ను మనమే పరిరక్షించుకోవాలని భావితరాల వారికి ఆదర్శం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్రం రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ సిడం. అర్జు పేర్కొన్నారు. పోలవరం జిల్లా చింతూరు మండలం లోని రామన్నపాలెం గ్రామంలో శనివారంపూనెం బాబురావు అధ్యక్షతన జరిగిన రజితోత్సవ కార్యక్రమంలో కోయత్తోర్ బాట బాల సాహిత్య సమన్వయ కర్త యాదయ్య పాల్గొని ప్రసంగిస్తూ . కోయ భాషను భావితరాల వారికి అందించటానికి కోయత్తోర్ బాట గత 25 ఏళ్లుగా ఎంతో కృషి చేస్తుందని, ప్రశంసించారు. ఈ సందర్భంగా కోయ రచయితలు,దుమ్మిరి భీమమ్మ,తెల్లం కృష్ణ, బొక్కిలి నాగేశ్వరరావు రచించిన విజ్జ, అలింబిలం కోటై, గాలి గాలి కుక్కు, అనే మూడు పుస్తకాలను అతిథులందరూ ఆవిష్కరించారు. వార్త పత్రిక పూర్వ సంపాదకులు టంకశాల అశోక్ మాట్లాడుతూ కోయ భాష అంతరించిపోయే ప్రమాదంలో



ఉంది కావున తమ భాష పరిరక్షణకు గిరిజన విద్యార్థి కులందరు కృషి చేయాలని, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆంత్రపాలజీ ప్రొఫెసర్ శివప్రసాద్ మాట్లాడుతూ కోయత్తోర్ బాట గత 25 ఏళ్లుగా డ్రాప్ అవుట్ విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచి ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎంతగానో కృషి చేసిందని, వారి కృషి మరువలేనని కొనియాడారు. ఈ సందర్భంగా సమత స్వచ్ఛంద సంస్థ బాధ్యులు రెబ్బ ప్రగడ రవి మాట్లాడుతూ 5 షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని బాక్సైట్ లాంటి ఖనిజాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గిరిజనులపై ఎంతగానో ఉందని ఆ దిశగా ముందుకు వెళతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కోయ బాల సాహిత్యాన్నిఅన్ని గిరిజన ప్రాంతాలకు విస్తరించాలని కోరారు. కోయ రచయిత్రి కుంజా కళ్యాణి మాట్లాడుతూ తాను కోయ భాష లో కవిత్వం నేర్చుకోవడానికి కోయతో రు బాటకు వచ్చి నేర్చుకుంటానని, తద్వారా గిరిజనులకు భాష పెంపొందించేందుకు తోడ్పడుతానని పేర్కొన్నారు. ఎం.వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ కోయత్తో ర్ బాట గత 25 సంవత్సరాలుగా చేసిన సేవలు మరువరానివని, డ్రాప్ అవుట్ విద్యార్థులకు ఎంతగానో సేవ చేసిందని పేర్కొన్నారు. సికింద్రాబాద్ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఫాదర్ పీటర్ డానియల్ మాట్లాడుతూ తనకు కోయ త్తో ర్ బాటకు ఉన్న సంబంధ బాంధవ్యాలను గుర్తుకు తెచ్చుకొని చేసిన సేవలను కొనియాడారు. కోయత్తోర్ బాట పూర్వ అకడెమిక్ సమన్వయ కర్త డాక్టర్ పాండు మాట్లాడుతూ తాను 25 సంవత్సరాలుగా కోయతోర్ బాటకు ఉన్న అనుబంధాన్ని, విద్యార్థులకు నేర్పిన పాఠాలను గుర్తు చేశారు.లి ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు పాడి వినిపించిన పాటలు బాల గేయాలు ఆహుతులను ఆకట్టు కున్నాయి . చింతూరు కోయ యువతీ యువకులు చేసిన రేల నృత్యం ను పలువురు వక్తలుప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పటేలు బ్రహ్మయ్య, అధ్యక్షులు వెంకటలక్ష్మి తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో సరికొత్త శకం..

- గైడ్ల వ్యవస్థ బలోపేతం ద్వారా యువతకు ఉపాధి, స్టార్టప్‌లకు ప్రోత్సాహం
- మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటక రంగంలో స్వయం ఉపాధి వైపు అడుగులు.. యువతకు స్ఫూర్తిగా 'అభిరామ్' ప్రయాణం

ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ

స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047, పర్యాటక విధానం 2024-29 లక్ష్యాలకు అనుగుణంగా, స్టార్టప్‌లు, ఫ్రీలాన్సర్లు మరియు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే "మన వారసత్వ సంపదను ప్రపంచానికి వివరించే కథకులుగా యువతను తీర్చిదిద్ది, వారిని అంతర్జాతీయ వేదికలతో అనుసంధానించినప్పుడు స్వయం సమృద్ధి గల పర్యాటక ఆర్థిక వ్యవస్థకు పునాది పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో పేర్కొన్న అంశాన్ని ప్రస్తావిస్తూ గైడ్లు మరియు టూర్ ఆపరేటర్లే



పర్యాటక రంగానికి అసలైన పిల్లర్లు. ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడానికి మా ప్రభుత్వం వారికి అన్ని విధాలా మద్దతునిస్తుందని ఈ సందర్భంగా పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఒకప్పుడు పర్యాటక ప్రాంతాలపై ఆసక్తి ఉన్నా, దానిని ఉపాధిగా ఎలా మలచుకోవాలో తెలియని స్థితి నుంచి, నేడు ఒక మైక్రో-ఎంట్రప్రెన్యూర్ గా ఎదిగిన కొందరి ప్రస్థానాన్ని పర్యాటక శాఖ ప్రత్యేకంగా వివరించించింది. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ ల సమన్వయంతో విజయవాడ-అమరావతి సర్క్యూట్ కోసం గత కొన్ని రోజులుగా పర్యాటక గైడ్‌లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికేషన్ అందజేసింది. ఈ శిక్షణ ద్వారా



ఎంతోమంది యువకులు స్వయం ఉపాధి పొందుతూ మైక్రో-ఎంట్రప్రెన్యూర్లుగా ఎదుగుతున్నారు. కేవలం తను ఉపాధి పొందడమే కాకుండా తనతో పాటు మరికొంత మంది స్థానిక యువతకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఒక చిన్న స్థాయి పర్యాటక వ్యవస్థను నిర్వహిస్తున్నారు. అభిరామ్ వంటి యువకుల కృషి వల్ల ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం కేవలం సందర్శన ప్రాంతంగానే కాకుండా, ఒక 'అనుభూతినిచ్చే వేదిక'గా మారుతోంది. వారసత్వ, చేనేత పర్యాటకంలో ఈ వ్యవస్థ విస్తరిస్తోంది. ముఖ్యంగా హెరిటేజ్ టూరిజం నిపుణుడు నవల్‌దీప్ నేతృత్వంలో శ్రీకాళహస్తి, మచిలీపట్నం, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, బొబ్బిలి, పొందూరు, గోదావరి-కోనసీమ వంటి ప్రాంతాలను కలుపుతూ టెక్స్‌టైల్ సర్క్యూట్‌లను నిర్వహిస్తున్నారు. బ్రిటన్ మరియు ఇటలీ వంటి దేశాల నుండి అంతరాజతీయ పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తూ ఈ రంగంలో ఆయన విశేష కృషి చేస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా ఏపీటీఏ మరియు ర్యాపిడో సంస్థలు కలిసి 'డ్రైవర్-కమ్-గైడ్' శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించాయి. విజయవాడలో 280 మంది ట్యాక్సీ మరియు ఆటో డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. వీరు కేవలం ప్రయాణమే కాకుండా, పర్యాటక ప్రాంతాల విశిష్టతను కథల రూపంలో వివరిస్తూ పర్యాటకులకు గొప్ప అనుభూతిని అందిస్తున్నారు. '. వీటిని బుక్ మై షో, గెట్ యువర్ గైడ్ వంటి గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులోకి తెచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం, పర్యాటక ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట, ఇతర అధికారులు, సంస్థల చొరవతో సరైన శిక్షణ అందితే పర్యాటక రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చు అని అభిరామ్ నిరూపించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 దిశగా అడుగులు వేస్తున్న వేళ, ఇలాంటి యువ పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా మారుతున్నారు.

# నన్నయలో వాకథాన్ ర్యాలీ విజయవంతం



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఫ్లాగ్ షిప్ చొరవతో "హానరింగ్ ది వారియర్ విటిమ్" అనే థీమ్ తో వాకథాన్ ప్రోగ్రామ్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై జెండాను ఊపి వాకథాన్ ర్యాలీని ప్రారంభించారు. యూనివర్సిటీలోని ఎన్ బ్లాక్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి వరకు వెళ్ళి తిరిగి అడ్మినిస్టేషన్ బ్లాక్ వద్ద మానవహారంగా చేరి మహిళా చైతన్య నినాదాలు చేస్తూ విజయవంతంగా పూర్తి చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల మహిళా విద్యార్థులంతా ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులతో పాటు వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ నడిచి వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ మహిళల్లో స్ఫూర్తిని చైతన్యాన్ని తీసుకువచ్చే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. "గివ్ - గెయిన్" : మనం ఏమి మారుస్తామో, అది మనం పొందుతాము అని తెలియజేశారు. బలాన్ని గౌరవించి ప్రపంచాన్ని శక్తివంతం చేయడంలో మహిళలు ముందుండాలన్నారు. సమాజంలో మహిళల గౌరవం, సాధికారత, భద్రత మరియు సమాన అవకాశాలను ప్రోత్సహించడం కొనసాగించాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. అధ్యాపక మరియు విశ్వవిద్యాలయ అధికారుల నుండి సమిష్టి స్ఫూర్తి మరియు ప్రోత్సాహం వాకథాన్‌ను అర్థవంతంగా మరియు ప్రభావవంతంగా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వాకథాన్ పాల్గొన్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమైన మరియు ఉత్తేజకరమైన అనుభవంగా నిరూపించబడిందన్నారు. ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, శక్తివంతమైన నినాదాలు క్యాంపస్‌ను గర్వం మరియు ఐక్యతతో నింపాయని అన్నారు. మహిళల బలం, ధైర్యం మరియు ప్రతిధ్వనిని సూచిస్తూ సానుకూలవాదుల స్వరాలు విశ్వవిద్యాలయం అంతటా ప్రతిధ్వనించాయని తెలిపారు. వాకథాన్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు, చక్కగా నిర్వహించిన అధ్యాపకులకు ఉమెన్స్ సెల్ విభాగాన్ని వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి. ఉమమహేశ్వరరిదేవి, ఉమెన్స్ సెల్ మెంబర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం ద్వారానే మహిళా సాధికారిత సాధ్యం

-అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. మాధురి



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

లింగ సమానత్వం ద్వారానే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. మాధురి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలో మహిళా సాధికారత, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం, సమాజంలో మహిళలు పోషించే పాత్ర అత్యంత ముఖ్యమని, నేడు అన్ని రంగాల్లో మహిళలు విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. అయితే ఇంకా కొన్ని సందర్భాల్లో మహిళలపై వివక్ష కొనసాగుతోందని, ఆ వివక్షను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పురుషులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే స్త్రీ, పురుషులిద్దరూ సమానమే అన్న భావన పిల్లల్లో పెంపొందించాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కోర్టు ప్రాంగణంలో అందుబాటులో ఉందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నప్పటికీ కొన్ని చోట్ల మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు ఇంటి నుంచే ప్రారంభం కావాలని, ఆడపిల్లలలో ధైర్యం నింపడంతో పాటు మగపిల్లలకు మహిళలను గౌరవించడం నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలపై మానసిక వేధింపులు, లైంగిక దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.

మహిళల హక్కుల పరిరక్షణకు, వివక్ష లేని సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన డిబేట్ మరియు ఎలోక్యూషన్ పోటీలలో ఎస్కేఆర్ మహిళా కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. డిబేట్ పోటీలో ఎం.పి.వి.ఎన్. సూర్య శ్రీ ప్రథమ బహుమతి, ఎం. తేజస్విని ద్వితీయ బహుమతి, కె. దీక్షిత తృతీయ బహుమతి సాధించారు. అలాగే ఎలోక్యూషన్ పోటీలో ఎం. తేజస్విని ప్రథమ బహుమతి, కె. దీక్షిత ద్వితీయ బహుమతి, ఎం.ఎన్.డి. భావాని తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పీ ఆర్ ఎమ్ సి ఎమ్ హెచ్ వో వి వినూత్న, న్యాయాధికారులు, న్యాయవాదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ అంబిక

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు బాధితులకు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. హై షుగర్ సమస్యతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న మోహన్ కి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా చెక్కును అందించారు. అలాగే మెడ క్రింద భాగంలో నరాల సమస్యతో బాధపడుతున్న అల్లిపీరకి ముఖ్యమంత్రి వైద్య సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేశారు. అపెండిక్స్ సమస్యతో చికిత్స పొందిన పార్వతికి, అలాగే శస్త్రచికిత్స చేయించుకున్న వణితకి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అందజే శారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు అవసరమైన సమయంలో వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా సహకరించిన అనంతపురం పార్ల మెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా నిలిచిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లవ్ కుమార్, బంధువుకు రాజా, హక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ లోపు వేతన పెంపు ప్రకటించాలి

- లేకపోతే 11 నుంచి ఆందోళనలు
- ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసి)

ప్రజాభూమి, వేంపల్లె

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా నాయకులు వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ లోపు ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే 11 నుంచి దశల వారీ ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసి బాదుల్లా, జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి, నియోజకవర్గ ఏరియా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తేదీ లోపు వేతనాల పెంపు ప్రకటన చేయకపోతే, 11 నుంచి నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు చేపడతామని పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ కార్మికులకు 2019 నుంచి వేతనాలు పెరగలేదని, 2024 జూన్ నుంచి జీతాలు పెంచడానికి ప్రభుత్వం యూనియన్లతో ఒప్పందం చేసినప్పటికీ ఇప్పటివరకు అమలు



చేయలేదని సూచించారు. 1,800 మినీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చడం, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయడం వంటి సమస్యలు ఇంకా పరిష్కారం పొందలేదని చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకురాలు సరస్వతి, శైలజ, భాగ్యలక్ష్మి, లీలావతి పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం పోల్లంపల్లి గ్రామానికి చెందిన మన్నే నరసింహా రావు-శ్రీలత ల కుమారుడు గోపి వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వర రావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన ఆటోను ప్రారంభించిన తన్నీరు నాగేశ్వ రరావు జగ్గయ్యపేట పట్టణ కార్మిక విభాగ అధ్యక్షులు ఊస సురేష్ నూతనంగా కొనుగోలు చేసిన ఆటోను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంల లో మండల పార్టీ అధ్యక్షులు గుత్త శంకర్రావు, జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి శ్రీనివాసరావు, డబ్బాకుపల్లి గ్రామ సర్పంచ్ కొట్టే నగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రదీప్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, మండల అనుబంధ విభాగ అధ్యక్షులు గుడిపాటి శేషగిరిరావు, బరిగెల వినోద్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగారావు నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్ మండల రైతు విభాగం అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్ నేతలు కళ్యాణం సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజాభివృద్ధిలో మహిళలు కీలకం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ, సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని వక్తలు అన్నారు. శనివారం గుంతకల్లు పట్టణంలోని స్థానిక శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేపీ హరి కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్ర మానికి ముఖ్యఅతిథిగా గైనకాలజిస్ట్, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సరోజమ్మ పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు విద్య, ఆరోగ్యం, స్వయం సాధికారత కల్పించడం ద్వారా దేశం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. మనిషి జీవితంలో మహిళ పాత్ర వెలకట్టలేనిదని, మహిళను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. నేటి సమాజంలో మహిళలు చైతన్యవంతులు కావాలన్నారు. మహిళలు సవాళ్లను స్వీకరించి ఇతరులకు స్ఫూర్తి కలిగిం చేలా జీవించాలన్నారు. మహిళ అభ్యున్నతితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని,ఆకాశం లో సగం, అవకాశాల్లో సగం అంటూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఆమె పిలుపుని చ్చారు. కళాశాల కరస్పాండెంట్ కేపీ హరికుమార్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చాటిన అతివలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారతీయ సమాజంలో స్త్రీకి పూర్వం నుండి మంచి గౌరవము ఉందని, కుటుంబాన్ని తీర్చేదిద్దడం నుంచి దేశాన్ని పాలించే వరకు మహిళ ల పాత్ర కీలకమని, మహిళల ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైందని వెల్లడించారు. మానవజాతికి మహిళ ఒక వరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి బండారు అశ్వర్థమ్మ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, కళాశాల మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ వెంకట సుబ్బమ్మ మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిం చిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సరోజమ్మను ఘనంగా సన్మానించారు. కళాశాల యాజమాన్యం కళాశాలలోని మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ సుభాషిని, సువర్ణ దేవి భారతి, మైమూన్, సౌజన్య, లాస్య, వైశాలి, వరలక్ష్మి, అధ్యాప కులు టి. వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య, చంద్రశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ మరియు ఎన్ఎ స్ఎస్ -2 ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినో త్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లా డుతూ స్త్రీకి ఉన్నటు వంటి అవకాశాలు సద్వినియోగం పరచుకోవాలని కోరారు. అలాగే ఉమె న్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ ప్రాచీన కాలంలో మహిళలను విలాస వస్తువుగా



చూసేవారని అలాగే ఆధునిక కాలంలో మహిళలను వివక్షతో చూసేవారని ఈ అసమానతల తోనే స్త్రీలు పురుషులు సమానమని జర్మనీలో వచ్చిన విప్లవమే అందరూ సమానమని ప్రత్యేకంగా ప్రపంచమంతటా మార్చి 8న అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే ఉమెన్ ఎంపవర్మెంట్ మెంబర్ డా. మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ మహిళల ఎదుగుదలలో ఇల్లు, విద్యాలయాలు ఎనలేని పాత్ర పోషిస్తాయని అన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ మేంబర్ నీలా కిరణమై మాట్లాడుతూ స్త్రీలకు ప్రాధాన్యత ఇస్తే దానివల్ల వారి కుటుంబమే కాక సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఉమెన్ మెంబెర్ షేక్ రేష్మ మాట్లాడుతూ అందరిని కూడా మనము సమానంగా చూడాలని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రెస్టిల్లా మాట్లాడుతూ మహిళల యొక్క ఆరోగ్యము, ఆహారము ఫిజికల్ మరియు మెంటల్ మరియు శారీరక అంశాల గురించి మాట్లాడారు. స్త్రీల రుతు సంబంధిత అంశాలు వారి నివారణ చర్యలు ఆహారపు అలవాట్లను గురించి యోగా ఎక్సర్సైజ్ లు గురించి తెలియజేశారు. ప్రత్యేకంగా నేషనల్ గోల్డ్ షాట్ కప్ విజేత వల్లెపు మానస కు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు డా.మాధవరావు, డా.సుధాకర్, డా. రామకృష్ణ, డా. ఓబుల్ రెడ్డి, టీవీ అరవింద్, షఫీ ఉద్దీన్, రాజారెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కేంద్రాలను సందర్శించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి , కృష్ణాజిల్లా DCMS చైర్మన్, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ తో కలిసి మచిలీపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ "ఉద్యమి" సభ్యత్వ నమోదు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా మచిలీప ట్నం పట్టణంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరాలను ఎంపీ బాలశౌరి పరిశీలించి, సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎలా జరుగుతున్నదో తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు కోసం మిగిలి ఉన్న సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో కార్యకర్తలు మరింత చురుకుగా పని చేసి ఎక్కువ మందిని ఉద్యమి సభ్యత్వంలో చేర్చాలని సూచించారు.ఈ సందర్భంగా సందర్శించిన సభ్యత్వ నమోదు కేంద్రాలు:1. 11వ డివిజన్ – గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సాయం శివయ్య ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం2. 8వ డివిజన్– ఆర్టీసీ కాలనీ వద్ద కర్రి మహేష్ ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం3. కోనేరు సెంటర్– నగర అధ్యక్షులు గడ్డం రాజు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం4. 2వ డివిజన్– డీమార్ట్ వద్ద ఈవెన మణిబాబు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం5. 1వ డివిజన్ – హౌసింగ్ బోర్డ్ రింగ్ వద్ద వంపుగడవల చౌదరి ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం.ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, జనసేన పార్టీ చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

## విజయవాడ విద్యాధరపురం నేషనల్ ప్లే స్కూల్ లో దారుణ ఘటన






విజయవాడ సెంట్రల్ ప్రజభూమి ప్రతినిధి : విజయవాడ విద్యాధరపురం లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన విద్యాధర పురం నేషనల్ ప్లే స్కూల్ లో 3 ఏళ్ల చిన్నారిపై యాసిడ్ తో దాడి చేసిన కసాయి టీచర్ చిన్నారి బాత్రూమ్ లో పడిపో యినట్లు తల్లితండ్రులకు చెప్పినట్లు సమాచారంతల్లితండ్రులు పాపని హాస్పిటల్ కి తీసుకువెళ్లిన తరువాత విషయం బయటపడటంతో స్కూల్ యాజమాన్యం తప్పు ఒప్పుకొని హాస్పిటల్ బిల్లు మాత్రమే చెల్లించి తప్పించుకొని ప్రయత్నం చేయడం కాకుండా పెద్ద వాళ్ళు తెలుసు అని బెదిరిస్తున్నట్లు సమాచారం తమ బిడ్డ కీ జరిగిన దారుణ ఘటన పై మాకు న్యాయం చేయాలి వారిని అరెస్టు చేయాలి అని తల్లితండ్రులు కన్నీటి పర్యంతం చెందుతున్నారు.

## మచిలీపట్నం చరిత్ర పుస్తకాన్ని వై.ఎస్.షర్మిళ కి అందించిన పవన్‌ధీర్



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా అవనిగడ్డకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత్రి వై.ఎస్. షర్మిలా రెడ్డి ని కలసి, మహమ్మద్ సిలార్ రచించిన "మచిలీపట్నం సర్వస్వం" పుస్తకాన్ని అందజేసిన మచిలీపట్నం కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీరామ పవన్‌ధీర్ .

## జగ్గయ్యపేట మున్సిపాలిటీకి 'ప్రత్యేక గ్రేడ్' హోదా జగ్గయ్యపేట చరిత్రలో సువర్ణాధ్యాయం

### ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కౌన్సిల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా జగ్గయ్యపేట చరిత్రలో సు వర్ణ అధ్యయమని, జగ్గయ్యపేట మున్సి పాలిటీకి స్పెషల్ గ్రేడ్ కల్పించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మున్సి పల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రాలు



కృతజ్ఞతలు తెలిపారు.జగ్గయ్యపేట మున్సిపాలిటీని గ్రేడ్-2 స్థాయి నుండి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ' గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం పట్ల పట్టణ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమ వుతున్నాయి. ఈ సందర్భంగా శనివారంమున్సిపల్ కార్యాలయంలో జరిగిన సంబరాల్లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మ న్ రంగాపురం రాఘవేంద్ర, మరియు కౌన్సిలర్లు పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జగ్గయ్య పేట సాధించిన ఈ గొప్ప విజయం వెనుక గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు దూరదృష్టి, అంకితభావం దాగి ఉన్నాయి. అభివృద్ధి పట్ల నిరంతరం తపించే మన ముఖ్యమంత్రి , జగ్గయ్యపేట పట్టణ అవసరాలను గుర్తించి, వెంటనే స్పందించి ఈ గెజిట్ విడుదల అయ్యేలా చేసినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేస్తున్నాను అన్నారు.మున్సిపల్ శాఖా మంత్రివర్యులు పొంగూరు నారాయణ మన విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించి, సాంకేతిక ప్రక్రియను వేగవంతం చేసి, ప్రత్యేక మున్సిపాలిటీ హోదా దక్కేలా సహకరించినందుకు వారికి జగ్గయ్యపేట ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య గత నెల రోజులుగా కౌన్సిల్ తీర్మానాన్ని భుజాన వేసుకుని, అమరావ తి స్థాయిలో నిరంతరం పర్యవేక్షించడం వల్లే ఈ కల సాకారమైంది. పెరిగిన జనాభాకు అను గుణంగా శానిటేషన్, మౌలిక వసతుల కల్పనలో ఎదురవుతున్న ఇబ్బందులను గమనించి, స్పె షల్ గ్రేడ్ సాధించడం ద్వారా జగ్గయ్యపేటను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ఈ అవకాశం దక్కింది. పరిపాలనా సంస్కరణలతో పాటు, కేంద్ర-రాష్ట్ర నిధుల ద్వారా పట్టణ రూపురేఖలను మార్చేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం అన్నారు.ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ"జగ్గ య్యపేట అభివృద్ధిలో ఇదొక కీలక మైలురాయి. కేవలం గ్రేడ్ మారడమే కాదు, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలన్నదే నా ఆశయం అన్నారు.నిధుల వెల్లువ: స్పెషల్ గ్రేడ్ హోదాతో కేంద్ర ప్రభుత్వ '15వ ఆర్థిక సంఘం' గ్రాంట్లు మరియు రాష్ట్ర నిధులు భారీగా విడుదలవుతాయనీ అధికారుల నియామకం: ప్రత్యేక మున్సిపల్ అధికారులు, పెరిగిన పారిశుద్ధ్య సిబ్బందితో పట్టణాన్ని మరింత శుభ్రంగా ఉంచుతాం అన్నారు.మాస్టర్ ప్లాన్ అమలు: సి ఆర్ డి ఎ పరిధిలో జగ్గయ్యపేటను ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం అన్నారు.శానిటేషన్ వైఫల్యాలను సరిదిద్ది, ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడమే మా తక్షణ లక్ష్యం. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు కూటమి ప్రభుత్వానికి మేము రుణపడి ఉంటాం అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలను పంపిణీ చేశారు.

## విజ్ఞాన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







### స్త్రీలంటే చులకన లేని సమాజం రావాలి - విజ్ఞాన్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి అధ్యక్షతన ఘనంగా వేడుకలు జరిగాయి. ముందుగా స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి గారుఇటీవల జరిగిన జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలో పాల్గొన్న 14 మంది విద్యార్థుల లో 11 మందికి బహుమతులు రావటంలో ముఖ్య భూమిక పోషించిన మహిళా టీచర్స్ లను శాలువాతో సన్మానించారు. అనంతరం విజ్ఞాన్ స్కూల్ స్టాఫ్ అందరూ కలసి ఒక మహిళ అయినప్ప టికీ అవిశ్రాంతంగా శ్రమిస్తూ, నేటి పోటీ ప్రపంచంలో విజ్ఞాన్ రెండు క్యాంపస్ లను గత 25 సంవత్సరము లుగా పట్టణంలో ఒక ప్రముఖ విద్యాసంస్థ గా తీర్చిదిద్దుతున్న తమ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ని సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగం గా ఉన్న మహి ళల కు అవకాశాలు కూడా పురుషులతో సమన స్థాయిలో కలిపించాలని , లింగ వివక్ష లేని సమా జం కావాలని , సమాన పనికి సమాన వేతనం , మహిళలకు చట్ట సభల లో రిజర్వేషన్లు , విద్యావకాశాలు , ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాల ద్వారా మహిళా సాధికారత జరుగుతుందని , నేటికీ ప్రపంచంలో మహిళను చులకనగా , అబలగానే చూస్తున్నార ని , అనేక రకాల దాడులు జరుగు తున్నాయని , నిరోధించటానికి పటిష్టమైన చట్టాలు రావాలని, నేడు ఏ రంగంలో చూసిన మగవారితో సమానంగా విమానయాన రంగం , సైన్యం , పోలీసు , వ్యాపారం , రాజకీయం ఇలా ప్రతి రంగం లోనూ మగవారితో సమానంగా పోటీ పడుతున్నారని, ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకొనే ఈ రోజులలో కూడా మహిళా ఇంకా వివక్షకు గురవుతూనే ఉందని , గతంతో పోలిస్తే ఈ వివక్ష చాలా వరకు తగ్గినప్పటికీ ఇంకా పూర్తిగా సమసిపోవలసిన అవసరం ఉందని ఆయన తెలియజేసారు. అనంతరం మహిళా శక్తిని నిరూపించే, ఒక స్ఫూర్తి దాయకమైన కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

## తుపాకీ కాల్పుల ఘటనలో నిందితుడు అరెస్ట్

### డీసీపీ కృష్ణ కాంత్ పాటిల్

విజయవాడ సెంట్రల్ ప్రజభూమి ప్రతినిధి : విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఈగిల్ ఐజి రవికృష్ణ పర్యవేక్షణలో వజ్రాప్రహార్ ఆపరేషన్ శనివారం జరిగింది.వివిధ విభాగాలకు చెందిన సుమారు 70 బృందాలు ఇందులో పాల్గొ న్నాయి. ఉదయం 5 గంటల నుండి విజయవాడ నగరంలోని లాడ్జీలు మరియు బస్ స్టాండ్లలో ఆకస్మికంగా తనిఖీలు జరిగాయి.కన్నం మురళి నుండి చేతితో తయారు చేసిన రివాల్వర్, 5 లైవ్ రౌండ్ల బుల్లెట్లు, పెప్పర్ స్ప్రే, టీజర్ గన్ స్వాధీనం చేసుకున్నారు.ఈ నిందితుడిని పట్టుకోవ డంలో ధైర్యసాహసాలు చూపిన ఈగిల్ టీం పిసి మనోహర్, టాస్క్ ఫోర్స్ కృష్ణ మరియు నాయక్ లను సిపి అభినందిం



చారు.మురళి కొంతమందితో వివాదాలు కలిగి ఉన్నాడు, వారి నుండి దాడి జరుగుతుందని భయపడి, అతను బీహార్ నుండి తుపాకీని కొన్నాడుఉదయం, మా వ్యక్తులు తనిఖీలు చేస్తున్నప్పుడు, అతను కాల్చడానికి ప్రయత్నించాడు మా వ్యక్తులు చాకచక్యంగా వ్యవహరించి అతన్ని అరెస్టు చేశారు.s

# కనుమరుగవుతున్న మడ అడవులు

**యథేచ్ఛగా మడ భూములు కబ్జా... చోద్యం చూస్తున్న అధికారులు.**

**మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి**



తీర ప్రాంతంలో మడ అడవులు ప్రాముఖ్యత ఎంతగానో ఉంది. మడ అడవులు తీర ప్రాంతంలో పెట్టని కోట వలె సముద్రం అలలు, తుఫాన్ నుండి తీర ప్రాంతం ను రక్షిస్తాయి. సముద్ర తీర ప్రాంతంలో పెరుగుతున్న మడ అడవులు సముద్రపు అలలను నియంత్రిస్తాయి. సముద్ర తీర ప్రాంతంలో పెరుగుతున్న జీవన వైవిధ్యాన్ని రక్షిస్తాయి. అనేక సముద్ర ప్రాణులకు ఆవాసాలుగా ఉంటున్నాయి. అలాంటి మడ అడవులకు నేడు రక్షణ కరువైంది. సముద్ర తీరం ప్రాంతంలో ఎంతగానో ఉపయోగపడుతున్న సహజ సిద్ధమైన మడ అడవుల ను కబ్జాదారులు యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు.

మచిలీపట్నం మండలంలో ప్రభుత్వ మడ భూములను కబ్జా చేస్తున్నారు. పెదపట్నం, కానూరు గ్రామంలో ప్రభుత్వ మడ అడవులను నరికి చెరువులుగా మారుస్తున్నారు. రక్షిత మడ అడవులను తొలగిస్తూ యదేచ్ఛగా ఆక్రమణకు పాల్పడుతున్నారు. కబ్జాదారుల వల్ల మడ భూములు కనుమరుగైపోతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాదారులు మడ భూములను ఆక్రమణలకు పాల్పడుతున్నారని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.

బందరు మండలంలో 10, 280 హెక్టార్లు మడ అడవులు ఉన్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటిని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతూ చెరువులుగా మారుస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మడభూములు 50 శాతం కు పైగా ఆ గ్రామాలకు సంబంధించిన నాయకులు ఆక్రములకు పాల్పడ్డారని అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు మడ అడవులను నరికి చెరువులుగా మార్చి లక్షలు సంపాదిస్తున్నారు. ఇంకొంతమంది నాయకులు మడ అడవులను నరికి చెరువులుగా చేసి వాటిని అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మడ అడవులు ప్రస్తుతం సగానికి పైగా ఆక్రమునకు గురైంది అనటంలో సందేహమే లేదు.

మచిలీపట్నం మండలంలో మడ అడవులు హాట్ స్పాట్ కేంద్రం గా కొనసాగుతున్నాయి. దాదాపు వందల ప్రాణుల జీవన వైవిధ్యం కలిగిన సంరక్షణ కేంద్రంగా మచిలీపట్నం తీర ప్రాంత మడ అడవులు ఉన్నాయి. మడ అడవులు సంరక్షణ బాధ్యతను జిల్లా అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు చూసుకోవాలి . మడ అడవులను సంరక్షించడానికి ప్రతిరోజు జిల్లా అటవీశాఖ సిబ్బంది గస్తీ నిర్వహించి ఆక్రమణలకు పాల్పడకుండా చూడాల్సి ఉంది. అయితే జిల్లా అటవీ శాఖ లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తూ ఉండటంతో గస్తీని నిర్వహించడం లేదు. ఉన్న సిబ్బంది కార్యాలయం కు పరిమితం అవుతున్నారు. ఇది అక్రమదారుల పాలిట వరంగా మారింది. దీనిని ఆసరాగా తీసుకొని ఇటీవల కొంతమంది కబ్జాదారులు పెదపట్నం, కానూరు ప్రాంతాలలో మడలను నరికి అక్రమ చెరువులు తవ్వకాలకు పాల్పడుతున్నారు. కబ్జాదారులు మడ అడవుల తొలగింపు పై రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. మడ అడవులను నరుకుతున్న సమాచారం రెవిన్యూ సిబ్బంది దృష్టికి వచ్చినా వాటిపై చర్యలు లేవు. మడ అడవులను తొలగిస్తున్న వారిపై గాని, నరకడానికి ఉపయోగించిన జెసిబి పై కానీ ఎటువంటి కేసులు నమోదు చేయటంలేదు. మడ అడవులను తొలగిస్తున్న జెసిబిను పట్టుకొని, వదిలేయటం స్థానికంగా తీవ్ర దుమారం రేగుతోంది. ప్రస్తుతం మడ చెట్లు ఉన్న ప్రాంతాన్ని పగలు, రాత్రి తేడా లేకుండా జెసిబి ను ఉపయోగిస్తూ చెరువులను తవ్వేస్తున్నారు. మచిలీపట్నం నార్త్ మండలం లో పెద్దపట్నం, కానూరు, తాళ్లపాలెం, జొన్నల వారి మోడీ,కరగ్రహారం, గిలకలదిండి, బందరు కోట ప్రాంతాలలో ఇప్పటికే కొంతమేర మడ అడవులు కబ్జా అయినట్లు, అస్సలు ప్రభుత్వ లెక్కల లో ఉండాల్సిన మడ అడవులు కంటే సగానికి పైగా ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంత మేర ప్రభుత్వ మడ అడవులు ఆక్రమణ జరిగిందో పూర్తిస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించాలి. ప్రస్తుతం ఉన్న మడ అడవులను అధికారికంగా ప్రకటించాలి. మడ అడవులను ఆక్రమించుకుని వాటిని చేపలు,రొయ్యలు చెరువులుగా మార్చి కొందరు పెద్దలు అమ్ముకోవడం, లీజుకు ఇస్తున్న వైనం అధికారం లో ఉన్న వారికి తెలియదా? అనే ప్రశ్న అనేక మందిలో కలుగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మడ అడవులను సంరక్షించాలి. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న మడ అడవులను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అక్రమంగా మడ అడవులను నరికి ,చెరువులుగా మారుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## 30 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో చేసిన పొరపాటు... అమరావతిలో చేయను

**సైబరాబాద్‌లో భూములపై పెట్టుబడులు పెట్టాలని నాటి సిఎం చంద్రబాబు సూచించారు**

**సీఎం సలహా పాటించక మంచి పెట్టుబడి అవకాశం కోల్పోయాను... అమరావతి విషయంలో ఆ తప్పు చేయను**

**ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ సందర్భంగా డీఎల్ఎఫ్ ఛైర్మన్ రాజీవ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**ఢిల్లీ,** : 30 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహా పాటించక హైదరాబాద్‌లో ఓ కీలక పెట్టుబడి అవకాశాన్ని, గొప్ప ఆదాయాన్ని కోల్పోయామని ప్రముఖ రియల్ ఎస్టేట్, హౌసింగ్ సంస్థ డీఎల్ఎఫ్ ఛైర్మన్ రాజీవ్ సింగ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూములపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా చంద్రబాబు సూచించినా... భవిష్యత్‌ను సరిగ్గా అంచనా వేయలేక పెట్టుబడులు పెట్టలేదని రాజీవ్ సింగ్ అన్నారు. ఢిల్లీలోని రైసినా డైలాగ్ వేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీఎల్ఎఫ్ ఛైర్మన్ రాజీవ్ సింగ్ కొద్దిసేపు భేటీ అయ్యారు. వారి భేటీలో నాటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సీఎం చంద్రబాబు దార్శనికత, సైబరాబాద్ నిర్మాణంతో రాయదుర్గం ప్రాంతం హైదరాబాద్‌లో ప్రముఖ ఐటీ కేంద్రంగా ఎదిగిందని అన్నారు. నాడు భూములపై పెట్టుబడి పెట్టకుండా అవకాశం కోల్పోయానని... ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మితం అవుతున్న రాజధాని అమరావతిలో ఆ తప్పు పునరావృతం కానివ్వనని అన్నారు. అమరావతిలో పెట్టుబడులకు రాజీవ్ సింగ్ ఆసక్తి వ్యక్తం చేశారు. త్వరలో అమరావతిని సందర్శించి పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తానని ముఖ్యమంత్రికి తెలిపారు. అమరావతితో పాటు విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని డీఎల్ఎఫ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ రెండు నగరాలను అభివృద్ధి చేయటమే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను, పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

## కాటమరాయుడి సేవలో దేవళం శీనా బ్రదర్స్

**శీన అన్నదమ్ములను అభినందించిన జిల్లా ఎస్పీ**

**ప్రజాభూమి ప్రతినిధి,కదిరి**



కదిరి పట్టణం శివాలయం ప్రాంతానికి చెందిన దేవళం శీన ఇతని అన్న నరసింహులు ఇద్దరు ప్రతి సంవత్సరం కదిరి పట్టణంలో జరిగే కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ముందుంటారు. కదిరి తిరునాళ్ళు వస్తున్నాయని తెలియగానే వీళ్ళ దృష్టి ఎంత ప్రధానంగా తేరుపైనే ఉంటుంది. శ్రీవారి బ్రహ్మ రథోత్సవం(తేరు)రోజు ఖాద్రీ నరసింహస్వామి ఆలయ తిరువీధులలో తేరు పైనుంచి భక్తులకు దర్శనమిస్తారు. అందువల్ల తేరు రథచక్రాలు సరిగా ఉన్నాయా లేదా అని ప్రతి సంవత్సరం వాటిని చూసి మరమ్మత్తులు చేయడం జరుగుతుంది . అందులో భాగంగానే గత నాలుగు రోజుల నుంచి శ్రీనివాసులు నరసింహులు అని ఇద్దరు అన్నదమ్ములు మరి కొంతమంది సహాయంతో తేరు రథచక్రాలను మరమ్మతులు చేస్తున్నారు అంతేకాకుండా బ్రహ్మ రథోత్సవం తేరు జరిగే రోజు ప్రారంభం నుండి ఆఖరి వరకు రథచక్రాలకు తెడ్లు వేస్తూ నరసింహస్వామి సేవలో కొనసాగుతూ ఉంటారు అందువల్ల తాజాగా శనివారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆలయ ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో రథచక్రాలను పరిశీలించారు ఆ సమయంలో ఎస్పీ రథచక్రాలకు సంబంధించిన మరమ్మత్తు వివరాలను అడిగినప్పుడు అధికారులు అక్కడే ఉన్న శ్రీనివాసులు నరసింహులు అన్నదమ్ములు ఇద్దరినీ ఎస్పీకి పరిచయం చేశారు ప్రధానంగా శ్రీనివాసులు గురించి చెప్పడంతో ఎస్పీ అతనిని అభినందించారు రథోత్సవం విజయవంతం కావడానికి మీరు కృషి చేయాలని భుజం తట్టి అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మంచిదని వారిని అభినందించారు.

## నేటి తరం హైటెక్...

## రాబోయే తరం ఏఐ--క్వాంటం

**భవిష్యత్తును ముందే చదివిన దూరదృష్టి నాయకత్వం చంద్రబాబు**

**నాడు ఐటీ విప్లవానికి శ్రీకారం...**

**నేడు క్వాంటం వ్యాలీతో భవిష్యత్తు సాంకేతిక యుగానికి దిశానిర్దేశం**

**--- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**

:నేటి తరం హైటెక్ ప్రపంచంలో ఎదుగుతుండగా, రాబోయే తరం పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ ఆధారిత ప్రపంచంలో జీవించబోతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఆ భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి రాష్ట్రాన్ని సిద్ధం చేస్తున్న దూరదృష్టి నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారేనని పేర్కొన్నారు.ప్రపంచ చరిత్ర పుటలను తిరగేస్తే ఒక నగ్న సత్యం స్పష్టమవుతుందని పల్లా అన్నారు. కాలంతో పాటు అప్‌డేట్ కానివారు చరిత్రలో కలిసిపోతారని, మార్పును ముందుగానే పసిగట్టినవారే ప్రపంచాన్ని శాసిస్తారని పేర్కొన్నారు. మానవ పరిణామ క్రమంలో వ్యవసాయ విప్లవం నుంచి పారిశ్రామిక విప్లవం వరకు, అక్కడి నుంచి సమాచార సాంకేతిక యుగం వరకు ప్రతి కీలక దశలోనూ మార్పును ముందే గుర్తించి అందిపుచ్చుకున్న దేశాలే ప్రపంచ యవనికపై ఆధిపత్యాన్ని సాధించాయని తెలిపారు.

**క్వాంటం విప్లవం దిశగా ప్రపంచం:**ఇప్పుడిప్పుడే ప్రపంచం మరో చారిత్రక మలుపు వద్ద నిలిచిందని, ఆ సరికొత్త విప్లవం పేరు క్వాంటం కంప్యూటింగ్ అని పల్లా పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సాంకేతికతలో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ, చైనాలోని హైనన్ ప్రావిన్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో, అమరావతిని కేంద్రంగా చేసుకొని క్వాంటం వ్యాలీ నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు మాత్రమే కాదని, రాబోయే శతాబ్దపు సాంకేతిక పోటీలో భారత్‌ను అగ్రగామిగా నిలిపే సాహసోపేతమైన ముందడుగని అభివర్ణించారు.

**నాడు హైటెక్ సిటీ... నేడు క్వాంటం వ్యాలీ :**

నాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణంతో ఐటీ విప్లవానికి పునాది వేసిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని పల్లా గుర్తుచేశారు. నేడు అదే దూరదృష్టితో క్వాంటం వ్యాలీ ద్వారా భవిష్యత్తు ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. క్వాంటం వ్యాలీ రాష్ట్ర ఆధునిక సాంకేతిక ప్రగతికి ఒక డిజిటల్ సంతకం అని పేర్కొన్నారు.

**జాతీయ నాయకత్వం -- గ్లోబల్ దిశలో**

**అడుగు:**అమరావతికి క్వాంటం వ్యాలీ రావడం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసంకల్పం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశాబ్దాల అనుభవం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధత, మంత్రి నారా లోకేష్ ఆధునిక వ్యూహం కలిసి పనిచేశాయని పల్లా తెలిపారు. 2025 జనవరిలో దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఐబీఎం, గూగుల్ వంటి గ్లోబల్ టెక్ దిగ్గజాలతో మంత్రి నారా లోకేష్ జరిపిన ముందస్తు చర్చలే ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది వేశాయని చెప్పారు.అమరావతిని కేవలం ఐటీ హబ్‌గా కాకుండా భవిష్యత్తు సాంకేతిక కేంద్రంగా ప్రపంచానికి పరిచయం చేయడంలో లోకేష్ పాత్ర కీలకమని, చంద్రబాబు తన రాజకీయ చాతుర్యం, అనుభవంతో దీనికి జాతీయ స్థాయి ప్రాధాన్యతను తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎంవో నిరంతర పర్యవేక్షణలో వివిధ శాఖలను సమన్వయం చేస్తూ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని, ఐబీఎం వంటి సంస్థలతో ఒప్పందాలను ఖరారు చేయడంలో సీఎంవో కీలక పాత్ర పోషించిందన్నారు.

**అమరావతి చరిత్రలో కొత్త అధ్యాయం :**దాని ఫలితంగానే ఫిబ్రవరి 7న అమరావతి చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని పల్లా పేర్కొన్నారు. తుళ్లూరు మండలం ఉద్ధండరాయునిపాలెంలో అమరావతి క్వాంటం వ్యాలీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కలిసి శంకుస్థాపన చేయడం ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచ క్వాంటం పటంలో నిలిపే చరిత్రాత్మక ముందడుగు పడిందన్నారు.ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి అంతర్జాతీయ దిగ్గజాల భాగస్వామ్యంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రం భారతదేశంలోనే మొట్టమొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్కు వేదిక కానుందని తెలిపారు. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్‌లో కార్యరూపంలోకి తీసుకురావాలన్న లక్ష్యం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.

**యువతకు అంతర్జాతీయ అవకాశాలు** :ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కేవలం మౌలిక సదుపాయాలకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి హైఎండ్ ఉపాధి అవకాశాలను తెరుస్తుందని పల్లా అన్నారు. సంప్రదాయ ఉద్యోగాల పరిధిని దాటి సరికొత్త అవకాశాలు సృష్టించడంతో మేధో వలసలు తగ్గి ప్రతిభ అంతా రాష్ట్రానికే సొంతమయ్యే బ్రెయిన్ గెయిన్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 54 వేల మంది విద్యార్థులు క్వాంటం శిక్షణలో పాల్గొనడం ఈ రంగంపై యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

**ప్రపంచ కంపెనీల విశ్వాసం:**క్వాంటం కంప్యూటింగ్ దిశగా రాష్ట్రం అడుగులు వేయడం ప్రారంభమైన కొద్దికాలంలోనే గన్నవరంలోని మేధా టవర్స్ అంతర్జాతీయ టెక్ సంస్థలకు కేంద్రంగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతపై ఉన్న విశ్వాసంతో క్యూక్లారివోయెన్స్, క్యూబీట్స్, సైబ్రానెక్స్, క్వాంటం ఏఐ గ్లోబల్, క్యూబిటెక్, క్వాన్ ఫ్యూయెన్స్ వంటి దాదాపు 30 అగ్రశ్రేణి సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని చెప్పారు. చంద్రబాబు ఒక కొత్త సాంకేతిక దిశలో అడుగు వేస్తే ప్రపంచం మొత్తం అటువైపే నడుస్తుందనే నమ్మకానికి ఈ సంస్థల రాకే నిదర్శనమన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విప్లవం క్వాంటం కంప్యూటింగ్ గణన ప్రక్రియలోనే ఒక అసాధారణ విప్లవమని పల్లా వివరించారు. సాధారణ కంప్యూటర్లు బిట్స్ ఆధారంగా పనిచేస్తే, క్వాంటం కంప్యూటర్లు క్విబిట్స్ ద్వారా ఒకే సమయంలో 0 మరియు 1 రెండింటినీ ఉపయోగించి అద్భుత వేగాన్ని ప్రదర్శిస్తాయని తెలిపారు. సాధారణ కంప్యూటర్లకు శతాబ్దాల సమయం పట్టే సంక్లిష్ట సమస్యలను క్వాంటం కంప్యూటర్లు కేవలం నిమిషాల్లోనే పరిష్కరించగలవని చెప్పారు. కొత్త మందుల తయారీ నుంచి ఇంటర్నెట్ భద్రత వరకు అనేక రంగాల్లో ఈ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని పేర్కొన్నారు.అందుకే అమరావతిలో నిర్మించే క్వాంటం వ్యాలీ రాష్ట్రాన్ని గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చనుందని పల్లా అన్నారు. నాడు ఐటీతో రాష్ట్ర తలరాత మారినట్లే, రేపు ఈ క్వాంటం వ్యాలీ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచానికే ఒక దిక్సూచిగా

## దేశీ గోవుల పాల ఉత్పత్తులతో మెరుగైన ఆదాయం



**- 2 పాలు, నెయ్యిపై అవగాహన పెంపొందించుకోవాలి**

**- స్వయం సహాయక సంఘాల మహిళలతో కలెక్టర్ లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ**

దేశీయ గోవుల నుంచి ఉత్పత్తి అయ్యే ఇూ2 పాలు, నెయ్యి ద్వారా పాడి రైతులు మంచి ఆదాయాన్ని పొందవచ్చని .. పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలు వీటిపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.జిల్లా పశుసంవర్ధక శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శనివారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏ2 పాలు, నెయ్యిపై వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశీ జాతి ఆవుల నుంచి వచ్చే ఇూ2 పాలు, వాటితో తయారు చేసే నెయ్యి, పెరుగు వంటి పాల ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. వీటి వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రైతులకు అధిక ధర లభించే అవకాశం ఉందని వివరించారు. దేశీ జాతి ఆవుల పెంపకంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని, పశువుల పోషణ, సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా వత్సవాయి మండలం, కంభంపాడులో సాహివాల్, గిర్, పుంగనూరు, ఒంగోలు తదితర దేశీ జాతులకు చెందిన ఆవులను పోషిస్తూ విజయవంతంగా ప్రీమియర్ క్వాలిటీ ఇూ2 నెయ్యి తయారుచేస్తూ మార్కెటింగ్ చేస్తున్న చేకూరి రమేష్‌బాబు తన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు చేయూతగా కాకాని ఆశయ సాధన సమితి

**- సంస్థ సేవలు ప్రశంసనీయం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ**



ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్--ప్రైవేట్--పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండలం, కుంటముక్కల డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించేందుకు కాకాని ఆశయ సాధన సమితి సిద్ధం చేసిన పరుపులను కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా శనివారం విద్యార్థులకు అందజేశారు. సేవా భావంతో కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డా. కాకాని తరుణ్ ముందుకు వచ్చి హాస్టల్ విద్యార్థులకు అవసరమైన పరుపులను అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇలాంటి సంస్థలు భాగస్వాములు కావడం గర్వకారణమన్నారు. జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని, మార్గదర్శులు.. బంగారు కుటుంబాలను అన్ని విధాలా ఎదిగేలా చేసేందుకు చేయూతనిస్తున్నారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనలో సమాజంలోని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డా. కాకాని తరుణ్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారు బాలికా విద్యపై ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల సాధనలో ప్రతిఒక్కరం సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

## మోహిని అలంకరణలో ఖాద్రీశుడు

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**ప్రజాభూమి ప్రతినిధి,కదిరి**



ఖాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగ శనివారం రాత్రి ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు వివిధ రంగురంగుల పూలతో కళ్ళు మిరమిట్లు కొలిపె విధంగా కళ్యాణమట్టపంలో అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో మోహిని ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. ఉత్సవానికి బెంగళూరుకు చెందిన కే ఎన్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. నరసింహస్వామి పట్టణంలోని ఆస్థాన కట్టడి ఉన్న ఇల్లా వద్దకు వెళ్లి ఆదివారం సాయంత్రం ఆలయంలోకి తిరిగి వస్తారు. ఈ ఉత్సవంలో ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆర్డీవో వివిఎస్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

## ఖాద్రీశుడి బ్రహ్మరథోత్సవానికి పటిష్టమైన భద్రత...

**లిభక్తులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఎస్పీ సూచన**

**లిరథోత్సవ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**

**ప్రజాభూమి ప్రతినిధి,కదిరి**



కదిరి తిరునాళ్లు అంటే మొట్టమొదట గుర్తుకు వచ్చేది కదిరి తేరు.. కదిరి ప్రాంతం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కదిరి తేరుకు లక్షలాది సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీ. ఈనెల 10వ తారీఖున అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ శనివారం స్వయంగా పరిశీలించారు. మొదట నరసింహస్వామి దర్శించుకున్న ఎస్పీ కాద్రి కార్యాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహచార్యులు ఉప ప్రధానార్చకులు కుమార రాజా ఆచార్యులు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామితో బ్రహ్మరథోత్సవ ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాలు, రథం తిరిగే మార్గం, ప్రధాన కూడళ్లను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సందర్శించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. డిఎస్పి శివ నారాయణ స్వామి , ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులతో కలిసి రథోత్సవానికి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ఆంధ్రతో పాటు, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని డిఎస్పి ని ఆదేశించారు.రథోత్సవం జరిగే మార్గమంతా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన సందోహాన్ని నియంత్రించడంతో పాటు, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రథం తిరిగే ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తాగునీటితో పాటు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.అదేవిధంగా దేవాలయ ప్రాంతంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు సురక్షితంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు.